RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 26 మే 2026 మంగళవారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:301

## రాష్ట్ర వ్యాప్తంగా 8,000 మహిళా భవనాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 25 2026** కలెక్టరేట్ సోమవారం తెలంగాణ సచివాలయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 8,000 మహిళ భవనాల నిర్మాణానికి వర్చువల్ విధానంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. ముఖ్యమంత్రి బటన్ నొక్కి భవనాల నిర్మాణ పనులను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దనసరి అనసూయ సీతక్క, దుద్దుల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, పంచాయతీరాజ్ ఌ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిశోర్, ఎండోమెంట్స్ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, మహిళా, శిశు అభివృద్ధి ఌ సామాజిక సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈఓ దివ్య, మహిళా ఌ శిశు అభివృద్ధి శాఖ డైరెక్టర్ శృతి ఓజా తదితరులు పాల్గొన్నారు.

అలాగే జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు వర్చువల్‌గా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.దేశంలోనే తొలిసారిగా ఒకేసారి 8 వేల మహిళా సంఘ భవనాలకు శంకుస్థాపన చేయడం సంచలనాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు.ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఇప్పటి వరకు ఇందుకోసం రూ.10 వేల కోట్లకు పైగా ఆర్టీసీకి చెల్లించామని తెలిపారు.

మహిళల ఉచిత ప్రయాణాన్ని అడ్డుకోవడానికి కొందరు ప్రయత్నించినా ప్రభుత్వం వెనక్కి తగ్గలేదన్నారు. మహిళా అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధి అనే సంకల్పంతో ఉచిత బస్సు ప్రయాణాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు.

మహిళలను బస్సుల యజమానులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 1,000 బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా చర్యలు చేపట్టామని వెల్లడించారు. జూన్ 5న పరేడ్ గ్రౌండ్స్‌లో 553 కొత్త బస్సులను ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.మహిళా సంఘాల ద్వారా 1,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళా స్వయం సహాయక సంఘాలకే అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మారుమూల గ్రామాల్లోని మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ప్రస్తుతం రూ.5 లక్షలుగా ఉన్న బ్యాంక్ లింకేజీ రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రూ.60 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు మహిళా సంఘాలకు అందించామని, సున్నా వడ్డీ రుణాల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.1,390 కోట్లు చెల్లించిందన్నారు. మహిళలు తీసుకున్న ప్రతి రూపాయిని నిజాయితీగా తిరిగి చెల్లిస్తున్నారని కొనియాడారు.

మహిళా సంఘాలు రైస్ మిల్లులు, గోదాములు, లాజిస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం అవసరమైతే 100 ఎకరాల వరకు భూములను కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైస్ మిల్లులు, గోదాముల కోసం ప్రభుత్వ భూములను అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో మహిళా సంఘాలే ధాన్యం కొనుగోలు చేసి బియ్యాన్ని ప్రభుత్వానికి అందించే విధానాన్ని తీసుకొస్తామని పేర్కొన్నారు. ఇందుకోసం సున్నా వడ్డీతో బ్యాంక్ లింకేజీ రుణాలు మంజూరు చేస్తామని వెల్లడించారు.

మహిళా శక్తి సూపర్ బజార్లను కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేయాలని, వాటిలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వాటాదారుగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. నాణ్యమైన వస్తువులు మహిళా శక్తి సూపర్ బజార్లలో లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో సూపర్ బజార్ల కోసం ప్రభుత్వ భూములను తక్కువ ధరకు లీజుకు ఇస్తామని తెలిపారు. డీమార్ట్, బిగ్ బజార్‌ల కంటే మెరుగైన సూపర్ బజార్లుగా మహిళా శక్తి సూపర్ బజార్లు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు సారెగా ఇందిరమ్మ చీరలను అందిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన చీరల నాణ్యతపై విమర్శలు వచ్చినప్పటికీ, ప్రస్తుతం అందిస్తున్న ఇందిరమ్మ చీరలు ఎంతో నాణ్యంగా ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో కూడా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తామని, చిలుకపచ్చ రంగులో కొత్త డిజైన్లతో చీరలను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.

కొంతమంది మహిళలను చిన్నచూపు చూస్తున్నప్పటికీ, మహిళల శక్తిని ఎవరూ అంచనా వేయలేరని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామని తెలిపారు.

అనంతరం మహిళా సంఘాలకు అందించనున్న ఇందిరమ్మ చీరల డిజైన్లను ముఖ్యమంత్రి విడుదల చేశారు.

ఈ వర్చువల్ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్, ఆత్మ కమిటీ చైర్మెన్ రవీందర్ రెడ్డి, డి.ఆర్.డి.ఏ పి.డి చంద్రశేఖర్, డి డబ్ల్యు ఓ ప్రేమలత, డి.పి.ఆర్.ఓ రఫిక్, పంచాయతీ రాజ్ ఈ.ఈ అజయ్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు ఇందిరమ్మ పేరు పలికే అర్హత లేదు- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### ఇందిరమ్మ ఇండ్లపై కేటీఆర్ కు మంత్రి పొంగులేటి సవాల్

సొంత చెల్లి, బావ ఫోన్‌లు కూడా ట్యాప్ చేసిన కేటీఆర్ గారికి ఇందిరమ్మ పేరు పలికే అర్హత కూడా లేదు

అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర సంవత్సరాల్లోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇండ్లు నిర్మిస్తున్నాం. ఇందిరమ్మ పాలన అంటే ఏంటో గ్రామాల్లోకి వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుంది కేటీఆర్ గారు.

ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుంది? జూన్ 1న మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి గారు శ్రీకారం చుట్టనున్నారు.

హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నామని మే 23న జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించాం. రాజకీయ సన్యాసం తీసుకుంటా అంటున్న డ్రామారావు గారు... అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని ఓడగొట్టి, లోక్‌సభ ఎన్నికల్లో మీకు సున్నా సీట్లు ఇచ్చి, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాల్లో కూడా మిమ్మల్ని ఓడగొట్టిన ప్రజలంతా.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఎ=గా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదు!



రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదు. డబుల్ బెడ్ రూం ఇండ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఓట్లు అడగకూడదు. సవాల్‌కు సిద్ధమేనా కేటీఆర్ గారు?

## వచ్చే నెలలో చలో సరూర్ నగర్ కార్యక్రమం చేపడతాం

## తలసాని శ్రీనివాస యాదవ్


వార్తా 2 లో

## రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మద్దతు ధరలు ప్రకటించడమే తప్ప కేంద్రం రాష్ట్రంలో పంటను కొనుగోలు చేయడం లేదని, కనీసం 30 శాతం కూడా సేకరించడం లేదని వివరించారు.

ముఖ్యమంత్రి తో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సమావేశమైంది. రాష్ట్రంలో సుదీర్ఘ కాలం పెండింగ్ ఉన్న కార్మికుల కనీస వేతనాల పెంపు నిర్ణయంపై ఈ సందర్భంగా ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపింది.



ఈ సందర్భంగా వివిధ అంశాలపై ముఖ్యమంత్రి స్పందిస్తూ, రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తున్నామన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కారణంగా హామాలీలు తరలివెళ్లడంతో ఇక్కడ కొంత కొరత ఏర్పడిందని, అలాగే, ఎండల కారణంగా మధ్యాహ్నం సమయంలో పని జరగడం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్ష చేస్తున్నానని తెలిపారు.

సన్నవడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్నామని, మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.

మూసీ నిర్వాసితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, స్థానికంగానే నివాసాలు మంజూరు చేస్తామన్నారు. ఈ విషయంలో పార్టీలు రాజకీయం చేయడం తగదన్నారు. మూసీ పునరుజ్జీవం చేసి అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

మూసీ కాలుష్యం వల్ల నల్గొండ జిల్లా ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిందని, అక్కడ ఎదురవుతున్న పరిస్థితులను వివరించారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు వల్ల యువతకు ఉపాధి లభించడమే కాకుండా నగర ప్రజల జీవన విధానం మెరుగవుతుందని చెప్పారు.

ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తున్నామని, చేపడుతున్న కార్యక్రమాలను వారికి వివరించారు. నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ముందుకు వెళు తున్నామని, అందులో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన బ్రేక్‌ఫాస్ట్, భోజనం అందిస్తున్నాం తెలిపారు.

తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెబుతూ, ఆరుట్ల పాఠశాలను ఒకసారి సందర్శించాలని సీపీఎం నాయకులను కోరారు.

ఈ సమావేశంలో సీపీఎం నాయకులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , పి. సుదర్శన్ , జ్యోతి , నున్నా నాగేశ్వరరావు , మల్లు లక్ష్మి సామినేని స్వరాజ్యం , ఎం. గోపాలరావు తో పాటు రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజాబలం

26 మే 2026 మంగళవారం

## తెలుగు రాష్ట్రాల్లో సర్ సెగలు

దేశవ్యాప్తంగా పలు వివాదాలతో సంచలనం రేపుతున్న ఓటర్ల జాబితా ప్రక్షాళన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) సెగ ఇక తెలుగు రాష్ట్రాలకు తాకనుంది. వేసవి కాలం ముగిసి తొలకరి రుతుపవనాలు ప్రవేశించే జూన్ నెలలో తెలంగాణలో 'సర్' వేడి మొదలుకానుంది. ఇప్పటికే దేశంలో రెండు దశల్లో ముగిసిన ఓటర్ల జాబితా ప్రక్షాళన తుది మూడో దశలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా మొత్తం 16 రాష్ట్రాల్లో, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో చేపట్టనున్నారు. మొదటి రెండు దశల్లో పశ్చిమబెంగాల్, అసోం, బీహార్, తమిళనాడు, కేరళ, రాష్ట్రాల్లో అక్కడి అసెంబ్లీ ఎన్నికల ముందు 'సర్' ప్రక్రియ నిర్వహించడంతో ఎన్నికల్లో కీలకాంశంగా మారింది. ఇప్పుడు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు చాలా కాలం ఉన్నా రాష్ట్రంలో 'సర్' రాజకీయ వేడి పుట్టించింది. స్వయం ప్రతిపత్తి సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎలాంటి విమర్శలు ఎదుర్కోకుండా నిష్పక్షపాతంగా తెలంగాణలో 'సర్'ను విజయవంతంగా పూర్తిచేయాలని రాష్ట్ర ఓటర్లు కోరుకుంటున్నారు. కాలానుగుణంగా దేశంలో ఓటర్ల జాబితాను ప్రక్షాళించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. దేశంలో ఇంతకుముందు 195152, 1960, 1980, 1993, 1995, 2002 2004 సంవత్సరాల్లో దేశంలో 'సర్' ప్రక్రియ నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాను సవరించారు. 2025 26లో భాగంగా తొలుత బీహార్‌లో, అనంతరం 12 రాష్ట్రాల్లో 'సర్' నిర్వహించి, ఇప్పుడు చివరగా 16 రాష్ట్రాల్లో, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 'సర్' చేపట్టేందుకు సిద్ధమైంది. ఓటర్ల జాబితాలో డూప్లికేట్, చనిపోయిన వారు, చిరునామా మారిన వారు, రెండు చోట్ల ఓట్లు ఉన్నావారు, అర్హత లేని వారి పేర్లను తొలగించి ప్రక్షాళన చేయడమే 'సర్' లక్ష్యమని ఎన్నికల సంఘం పదేపదే చెబుతున్నా దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమియేతర పార్టీలు మాత్రం 'సర్' ప్రక్రియను 'ఎంపిక చేసిన ప్రక్షాళన'గా విమర్శిస్తున్నాయి. దీనిపై పలు రాజకీయ పార్టీలు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నాయి. 'సర్' ప్రక్రియ ఏ ఒక్క పార్టీకి అనుకూలంగా నిర్వహించడం లేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత భారత ఎన్నికల సంఘంపైన ఉంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని ఎన్నికల సంఘం చెబుతున్నా తెలంగాణలో రాజకీయ పార్టీలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం అధికారులను కలిసి తమ సందేహాలు, సూచనలు తెలియజేస్తున్నారు. పార్టీలు తమ నేతలను, కార్యకర్తలను 'సర్'పై జాగృతం చేశాయి. మొదటి రెండు దశ 'సర్' ప్రక్రియలో దాదాపు 7.2 కోట్ల ఓట్లు తొలగించబడ్డాయి. అదే సమయంలో సుమారు 2 కోట్ల మంది ఓటర్లను చేర్చారు. రాష్ట్రాలవారీగా పరిశీలిస్తే బీహార్‌లో 65 లక్షలు (8.3%), ఉత్తరప్రదేశ్‌లో 2.5 కోట్లు (13%), తమిళనాడులో 97.3 లక్షలు (14%), పశ్చిమబెంగాల్‌లో 90 లక్షలు (11%), గుజరాత్‌లో 70 లక్షలు (14.5%), మధ్యప్రదేశ్‌లో 34.25 లక్షలు (6%), రాజస్తాన్‌లో 31 లక్షలు (5.7 ఎ), చత్తీస్‌గఢ్ లో 25 లక్షలు (11%) ఓట్లు 'సర్'లో తొలగించారు. మరోవైపు గోవా, లక్షద్వీప్, అండమాన్ నికోబార్‌లో పూర్తి గణాంకాలు వెల్లడి కాలేదు. సర్' ప్రక్రియ చేపట్టిన రాష్ట్రాల్లో ప్రధానంగా బీహార్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, గుజరాత్, అసోంలో వివాదాలు రేగాయి. బీహార్‌లో మొదట కోటి వరకు ఓట్లు తొలగిస్తారనే ప్రచారం జరిగినా రాజకీయ దుమారం, న్యాయస్థానాల జోక్యంతో చివరికి 65 లక్షల ఓట్లు రద్దు అయ్యాయి. ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్‌లో 'సర్' దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఉన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు పారదర్శకత కోసం న్యాయమూర్తులను పరిశీలకులుగా నియమించి ప్రజాస్వామ్యంపై భరోసా కలిగించింది. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చింది. పశ్చిమబెంగాల్‌లో బిఎల్‌ఒలపై ఒత్తిడి పెరిగి దురదృష్టవశాత్తు కొంత మంది మరణించిన ఘటనలు కూడా జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల ముగిసిన తర్వాత కూడా ఇంకా పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల తొలగింపు కేసులు న్యాయస్థానాల్లో ఉన్నాయి. తమిళనాడులో నాడు అధికారంలో ఉన్న డిఎంకె 97 లక్షల ఓట్ల తొలగింపుపై ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టింది. అసోంలో అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల అంశంతో 'సర్' సున్నితంగా మార్చింది. పలు రాష్ట్రాల్లో 'సర్' వివాదాస్పదమైన నేపథ్యం లో తెలంగాణలో కూడా ఎలా జరుగుతుందో అదే ఆందోళన కలగడం సహజమే. తెలంగాణలో 'సర్' నిర్వహణలో భాగంగా 2026 జూన్ 25 నుంచి జూలై 24 వరకు బిఎల్‌ఒలు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను ధ్రువీకరించనున్నారు. జులై 31న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసి, ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. తుది జాబితా అక్టోబర్ 1 లేదా అక్టోబర్ 10న విడుదల చేసే అవకాశముంది. రాష్ట్రంలో ఇప్పటికే ర్యాండవ్? మ్యాపింగ్ చేపట్టారు. 2002 ఓటర్ల జాబితాతో సరిపోలుస్తూ మ్యాపింగ్ నిర్వహిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం 3.32 కోట్ల మంది ఓటర్లుండగా ఇప్పటివరకు జరిగిన మ్యాపింగ్ ఆధారంగా 50 లక్షలకుపైగా ఓటర్లు తగ్గవచ్చనే అంచనాలున్నాయి. ఎన్నికల సంఘం రూపొందించిన 'డెమోగ్రఫీ సిమిలర్ ఎంట్రీస్' సాఫ్ట్‌వేర్‌తో బోగస్, డూప్లికేట్, రెండు చోట్ల ఉండే ఓట్లు తొలగించే వీలుంది. ప్రధానంగా గ్రేటర్ శివార్లలో, కొత్త కాలనీల్లో భారీగా ఓట్లు తొలగించడం, జోడించడం జరిగే అవకాశాలున్నాయి. బిఎల్‌ఒలు, ఎన్యూమరేటర్లు రెండు మూడు సార్లు వచ్చి మరీ తనిఖీలు చేసిన తర్వాతనే తుది జాబితాను రూపొందిస్తారు. ఓటరు రిసిప్ట్ కాపీని డిజిటల్ రికార్డులో భద్రపరుస్తారు. ఓటర్లు 11 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తమ రుజువుగా చూపించవచ్చని ఎన్నికల సంఘం ప్రకటించింది ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్‌లో 'సర్'లో కేంద్రబిందువుగా మారే అవకాశాలున్నాయి. నగరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో ఎపి నుంచి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడిన వారితోపాటు ఇతర దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు భారీగా ఉన్నారు. వీరిలో కొందరికి రెండు రాష్ట్రాల్లోనూ ఓట్లుండే అవకాశాలున్నాయి. మ్యాపింగ్‌లో ఓటర్లు కనిపించకపోవడంతో ఇక్కడ 'సర్' ప్రక్రియలో ఓట్లు తొలగింపు వివాదం కావచ్చు. నగరంలో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు నకిలీ పత్రాలతో ఓటర్లుగా ఉన్నారనే ఆరోపణలున్న నేపథ్యంలో సదరు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు నెలకొనే అవకాశాలుంటాయి. సున్నిత ప్రాంతాల్లో అధికారులు పూర్తి జాగ్రత్తలు తీసుకొని 'సర్'ను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే నగరంలో మ్యాపింగ్ చేపట్టడంలో కొన్ని రాజకీయ పార్టీలు జోక్యం చేసుకోవడంతో అనర్హులు విధులు నిర్వహిస్తున్నరనే ప్రచారం జరుగతున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోతే తెలంగాణలో కూడా 'సర్' వివాదాస్పదమయ్యే అవకాశాలున్నాయి.ఓటర్ల జాబితా ప్రక్షాళనలో ఎన్నికల సంఘంతోపాటు రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. పోలింగ్ బూత్ స్థాయిలో అధికారిక బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్‌ఒ), రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్ (బిఎల్‌ఎ) పాత్ర క్రియాశీలకమైంది. తెలంగాణలో ఒక్కో బిఎల్‌ఒ పరిధిలో సగటున 930 మంది ఓటర్లున్నారు.

## నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం



న్యూ డిల్లి మే 25 : దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. గతంలో జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారానికి సంబంధించిన పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ, సీబీఐలకు నోటీసులు జారీ చేసింది.

జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ అలోక్ ఆరాధే నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. గతంలో కూడా ఇదే అంశం సుప్రీంకోర్టు దృష్టికి వచ్చిందని, అప్పట్లో కోర్టు సూచనల మేరకు మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారని గుర్తుచేసింది. ఆ కమిటీ ఇచ్చిన సిఫారసులు అమలయ్యాయా లేదా అన్న విషయంపై ఎన్టీఏ పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. గురువారం లోపు ఆ నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది.

విచారణ సందర్భంగా ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "ఇది బాధాకరం. గత ఘటనల నుంచి వారు ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదు. ఈ అంశం ఇప్పటికే కోర్టు ముందుకు వచ్చింది. అప్పట్లో ఒక కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీ పలు సూచనలు చేసింది. ఇప్పుడు ఆ సూచనల అమలుపై స్పష్టత కావాలి" అని కోర్టు పేర్కొంది. ఈ వ్యవహారంపై ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా), యునైటెడ్ డాక్టర్స్ ఫ్రంట్ (యూడీఎఫ్) సహా పలు సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి.

నీట్ పరీక్ష నిర్వహణలో వరుసగా జరుగుతున్న లోపాలు, ప్రశ్నపత్రాల లీకేజీలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయని పిటిషనర్లు వాదించారు. ఈ నేపథ్యంలో ఎన్టీఏను పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలని లేదా దాని స్థానంలో స్వతంత్ర, పారదర్శక సంస్థను ఏర్పాటు చేయాలని కోర్టును కోరారు. ఈ ఏడాది మే 3న నిర్వహించిన నీట్-యూజీ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయ్యిందన్న ఆరోపణలు వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ పరీక్షను ఎన్టీఏ నిర్వహించింది. అయితే లీక్ ఆరోపణలు తీవ్రరూపం దాల్చడంతో మే 12న పరీక్షను రద్దు చేశారు. ప్రస్తుతం ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది.

పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాదులు కోర్టులో కీలక వాదనలు వినిపించారు. ఇప్పటికే 22 లక్షలకుపైగా విద్యార్థులు ఈ వ్యవస్థపై నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. వరుసగా జరుగుతున్న లీక్ ఘటనలు విద్యార్థుల ప్రాథమిక హక్కులపై నేరుగా దాడి చేసినట్లేనని వాదించారు. పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు తక్షణ చర్యలు అవసరమని తెలిపారు. ఇంకా, మళ్లీ నిర్వహించే పరీక్షలను ఒక హైపవర్ కమిటీ పర్యవేక్షణలో నిర్వహించాలని పిటిషనర్లు కోరారు. ఆ కమిటీలో మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని ఛైర్మన్‌గా నియమించాలని, సైబర్ సెక్యూరిటీ నిపుణుడు, ఫోరెన్సిక్ శాస్త్రవేత్తలను సభ్యులుగా చేర్చాలని విజ్ఞప్తి చేశారు. దీంతో భవిష్యత్తులో ఇలాంటి లీకేజీలు జరగకుండా అడ్డుకోవచ్చని అభిప్రాయపడ్డారు.

అదేవిధంగా, గతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి మాజీ ఇస్రో ఛైర్మన్ కె. రాధాకృష్ణన్ నేతృత్వం వహించిన విషయాన్ని కోర్టు గుర్తుచేసింది. ఆ కమిటీ సూచనల అమలుపై కూడా వివరాలు ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. "కోర్టు ఇచ్చిన ఆదేశాల అమలు పరిస్థితిని తెలియజేస్తూ మానిటరింగ్ కమిటీ ఛైర్మన్‌గా కె. రాధాకృష్ణన్ నివేదిక సమర్పించాలి" అని పేర్కొంది. నీట్ పరీక్ష నిర్వహణలో పారదర్శకత, భద్రత అంశాలు మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు వచ్చాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు వైద్య విద్య ప్రవేశాల కోసం ఈ పరీక్ష రాస్తుంటారు. ఇలాంటి కీలక పరీక్షల్లో వరుసగా లీక్ ఆరోపణలు రావడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన పెంచుతోంది.

## వికారాబాద్ జిల్లా పరిగి మండల కేంద్రం.

### ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం, "రైతు గోస - బీజేపీ భరోసా" యాత్రలో ఎన్. రాంచందర్ రావు ఫైర్.

హైద్రాబాద్ (పరిగి) మే 25 :తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర ఆలస్యం, కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు భారతీయ జనతా పార్టీ చేపట్టిన "రైతు గోస - బీజేపీ భరోసా" యాత్ర నేడు పరిగిలో కొనసాగింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం పరిగి వ్యవసాయ కొనుగోలు కేంద్రాన్ని (కులకచర్ల కేంద్రం) స్వయంగా సందర్శించింది. అక్కడ ఉన్న రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను, ఆవేదనను అడిగి తెలుసుకుంది.

ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించిన అనంతరం ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ఎక్కడెక్కడ రైతులు ఇబ్బందులు పడుతున్నారో, ఎక్కడైతే కొనుగోళ్లు సజావుగా జరగడం లేదో ఆయా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నాం. రెండు నెలల క్రితమే మా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (జూ) ని, వ్యవసాయ శాఖ మంత్రిని కలిశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, మౌలిక వసతులు కల్పించి, కొనుగోళ్లు సకాలంలో జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది.

రాష్ట్రంలోని దాదాపు ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. రైతులు గత 10-15 రోజులుగా లారీలు ఎప్పుడు వస్తాయో, తమ ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారోనని కళ్లల్లో ఒత్తులు వేసుకుని వేచిచూస్తున్నారు. కేంద్రాల్లో టార్పాలిన్లు, గోనెసంచులు లేక, లారీలు రాక, తూకాలు సకాలంలో కాక రైతాంగం తీవ్ర అల్లాడిపోతోంది. మొదట బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి జిల్లాలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితులను తెలుసుకుని రైతులకు భరోసా కల్పించడం జరిగింది. అదే ఉద్దేశంతో ఇవాళ 'రైతు గోస - బీజేపీ భరోసా' యాత్రలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర సీనియర్ నాయకుల బృందమంతా సందర్శించాం.



అయితే బీజేపీ బృందం పర్యటిస్తుందనే సమాచారంతో నిన్న రాత్రికి రాత్రే ప్రభుత్వ యంత్రాంగం ఇక్కడి రైతులను బెదిరించి, సంచులను నింపి, ఎట్లా పడితే అట్లా మిల్లర్ల వద్దకు తరలించింది. ఇంకా పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరపకుండానే, అధికారులు ధాన్యం కొనుగోలు చేసేశామంటూ అబద్ధాలు చెప్పడం దారుణం. ఈ రోజు తెల్లవారుజామున 4 గంటలకే ట్రాక్టర్లలో గోనె సంచులు తీసుకొచ్చి రైతుల ధాన్యాన్ని నింపి మిల్లర్లకు తరలించామని రైతులే స్వయంగా మాకు చెబుతున్నారు. కేవలం బీజేపీ నాయకుల బృందం వస్తోందనే భయంతోనే.. ప్రభుత్వ యంత్రాంగం కళ్లుగప్పేలా కొనుగోలు ప్రక్రియ జరుగుతున్నట్లుగా ఇక్కడ డ్రామాలు ఆడుతోంది.

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరవాలి. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా, తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం ధాన్యానికి మౌలిక వసతులు కల్పించి, వేగంగా కొనుగోళ్లు జరపాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

## వచ్చే నెలలో చలో సరూర్ నగర్ కార్యక్రమం చేపడతాం
## తలసాని శ్రీనివాస యాదవ్

కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ పేరిట ఎన్నో హామీలు ఇచ్చింది

రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ కేలండర్ కోసం రెండున్నరేళ్లుగా యువత ఎదురు చూస్తోంది

ఫీజు రీయింబర్స్ మెంట్, విదేశీ విద్య కింద ఆర్థికసాయం ఇంకా పెంచుతామని అన్నారు

ఫీజు రీయింబర్స్ మెంట్ అంశంలో విద్యార్థులు రోడ్ల మీదకు వస్తే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవు

సరూర్ నగర్ డిక్లరేషన్ ను ప్రభుత్వానికి గుర్తు చేయడంతో పాటు ఒత్తిడి చేయడానికి కార్యాచరణ తీసుకుంటాం

ఈ నెల 30 వ తేదీన తెలంగాణ భవన్ లో కేటీఆ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువజన నేతలతో సమావేశం నిర్వహిస్తాం

యువ డిక్లరేషన్ ప్రకటించిన సరూర్ నగర్ స్టేడియంలోనే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తాం

వచ్చే నెలలో చలో సరూర్ నగర్ కార్యక్రమం చేపడతాం

ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చేస్తాం

రాష్ట్ర ప్రభుత్వంపై అన్ని రకాలుగా ఒత్తిడి పెంచుతాం

విద్యార్థుల చదువు విషయంలో ప్రభుత్వానికి చిన్నచూపు ఉంది

విద్యా కమిషన్ చైర్మన్ రాజీనామా చేసే పరిస్థితి వచ్చింది

తాగడానికి నీళ్లు ఇచ్చే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదు

త్వరలోనే తాగునీటి విషయంలో బీఆర్ఎస్ తరఫున కార్యాచరణ తీసుకుంటాం

***<u>మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి -</u>***

రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తోంది

విద్యార్థుల తరఫున పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైంది

అందరి గుర్తులు చెరిపోయాలన్న ఆలోచనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి

ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకుండా వైఎస్సార్, కేసీఆర్ పేర్లు చెరిపేయాలని అనుకుంటున్నారు

ఫీజు రీయింబర్స్ మెంట్ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది

విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేయకుండా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి

విద్యార్థుల తరఫున బీఆర్ఎస్ పోరాటం చేసి ప్రభుత్వం మెడలు వంచుతుంది

యూత్ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల అమలు కోసం యువత ఎదురు చూస్తున్నారు... వారిని ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు?

ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వానికి ఎందుకు మనసు రావడం లేదు

పైపైన కాకుండా విద్యాశాఖ మంత్రి లోతుగా సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది

యూనివర్సిటీలకు ప్రకటనలు చేస్తున్నారు తప్ప... నిధులు ఇవ్వడం లేదు

ప్రియాంక గాంధీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ ను సీఎం ఒక్కసారి చూడాలి

రాష్ట్ర ప్రభుత్వం ఏ విషయంపై అయినా స్పందిస్తుందా?

రైతులు భూమి చుట్టూ తిరిగినట్లే... ప్రభుత్వం కూడా భూమి చుట్టూ తిరుగుతుంది కానీ, ఉద్దేశం మాత్రం వేరు

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభం అయ్యాక... చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలలు మూసివేస్తారా?

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఫైల్ కేసీఆర్ ప్రభుత్వంలో నేనే ఫైల్ మూవ్ చేశాను, ఆ తరువాత ఎన్నికలు వచ్చాయి

కేసీఆర్ ప్రభుత్వంలో ప్రారంభించిన స్కూల్స్ బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ ఎందుకు అమలు చేయడం లేదు?

***<u>బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి -</u>***

ప్రియాంక గాంధీ చేత యూత్ డిక్లరేషన్ ద్వారా ఎన్నో హామీలు హామీలు ఇచ్చారు

రాహుల్ గాంధీ కూడా ఎన్నో హామీలు ఇచ్చారు

హామీల అమలు కోసం యువత ఎదురుచూస్తున్నారు

విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీల అమలు కోసం జూన్ 30వ తేదీన సభ నిర్వహిస్తాం

ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తాం

# ఘనంగా ముగిసిన బాల సంస్కార్ - 2026 వేసవి శిభిరం







హన్మకొండ మే 25: బాల సంస్కార్ -2026 వేసవి శిభిరం ముగింపు వేడుక జయప్రదం శ్రీ రామకృష్ణ సేవ సమితి హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహించబిన బాలసంస్కార్ - 2026 నేడు ముగింపు వేడుకతో జయప్రదమైంది. నేటి మాతృ పితృ పాదపూజ మహోత్సవంలో చిన్నారులు నేర్చుకున్న యోగ-ధ్యానం, సాంస్కృతిక ప్రదర్శనలు, సంస్కృత భాష అధ్యయనం,శ్లోక గీతి తదితర అంశాలను సూక్ష్మంగా ప్రదర్శించడం జరిగింది. సమితి అధ్యక్షులు కటంగురు సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభు చైతన్య సంస్కృత అధ్యాపకులు పేట శ్రీనివాస్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనతో నేటి వేడుక ప్రారంభమైంది.

నాయిని విశాల్ ట్రస్ట్ ధర్మకర్త దేవన విష్ణువర్ధన్ రెడ్డి ప్రత్యేక అతిథిగా విచ్చేసి వివేకానంద నాబోటి యువతకు స్ఫూర్తి ప్రదాత యని, వారిని ఆదర్శంగా తీసుకున్న బాల-బాలికలు జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారని, చిన్నారుల విన్యాసాలు, ప్రదర్శించిన అంశాలు మనసుకు ఆకట్టుకునేలా ఉన్నాయని అన్నారు.

పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర గూర్చి ప్రముఖ మానసిక నిపుణులు శివప్రసాద్ గారు ప్రధాన వక్తగా హాజరై పిల్లల పోషకులకు మార్గదర్శనం చేశారు. సమితి ఆశయాలను కార్యక్రమాలను వాటి నిర్వహణ ఆవశ్యకత గురించి అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి వివరించారు. ప్రభు చైతన్య మాట్లాడుతూ పిల్లల్లో సంస్కారాలు నింపాలంటే తల్లి ఒక భక్తురాలిగా తండ్రి ఒక యోగిలా గురువు ఒక జ్ఞానిలా ఉన్నప్పుడే పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దగలరని అన్నారు. నేడు సాహితీ-సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విజేతలకు, ప్రదర్శనలు చేసిన చిన్నారులకు జ్ఞాపికలను, మూర్తిత్రయ భావజాల సాహిత్యాన్నిబహుకరించారు. సేవా సమితి క్రియాశీల సభ్యులు చిదర అంజనీ దేవి, పడిదల అనిత, పూలమ్మ, లక్ష్మిదేవి, లక్ష్మి రావు, కె.వి.రావు, సూర్య, కార్యకర్తలు అనిల్, రఘు, నరేష్ శ్రీకాంత్, గణేష్, పిల్లల తల్లి-తండు)లు, తదితర పరిసర కాలనీల వాసులు సుమారు 250 మంది ఈ కార్యక్రమాలు పాల్గొన్నారు. చివరగా ప్రసాద పంపిణీ జరిగింది.

# జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్టోర్నమెంట్-- సీజన్2విజేతలకుబహుమతుల ప్రదానం

## ఎన్‌జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టుకు రూ.1 లక్ష బహుమతి అందజేసిన నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి మే 25 :సంగారెడ్డి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో వారం రోజులుగా కొనసాగిన "జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్--సీజన్ 2" ఘనంగా ముగిసింది. స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల జగ్గారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎన్‌జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టు విజేతగా నిలిచి రూ.1 లక్ష నగదు బహుమతిని కైవసం చేసుకోగా, రన్నరప్‌గా నిలిచిన నిరంజన్--11 పటాన్‌చెరు జట్టుకు రూ.50 వేల నగదు







బహుమతి అందజేశారు.

అదేవిధంగా టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విభాగాల్లో ప్రత్యేక నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. కౌన్సిలర్ ఫైజ్ బావజీర్ పర్యవేక్షణలో, నిర్వాహకులు సర్ఫరాజ్, అజర్, ఫహీం, యబా, ఇమ్రాన్ సమన్వయంతో పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

"క్రీడలు యువతకు క్రమశిక్షణ నేర్పిస్తాయి"లి

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఆటల్లో గెలుపు--ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని పేర్కొన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రమశిక్షణ, సమయపాలన వంటి విలువలు క్రీడల ద్వారా అలవడతాయని ఆమె అన్నారు.

ఇండోర్ స్టేడియానికి రూ.10 కోట్లులి

సంగారెడ్డిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి జగ్గారెడ్డి సహకారంతో రూ.10 కోట్ల నిధులు మంజూరైనట్లు నిర్మల జగ్గారెడ్డి వెల్లడించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ హఫీజ్ షేక్ షఫీ, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లోయలో పడిన కారు.. 8 మంది మృతి

రాయ్ గఢ్: మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. రాయ్&ఢ జిల్లాలో కారు లోయలో పడిపోయింది. ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. పోలాద్పూర్ - మహాబలేశ్వర్ రోడ్డులోని అంబెనాలి ఘాట్ వద్ద ఘటన జరిగింది. దాపోలి నుంచి సతారాకు ప్రయాణిస్తుండగా కారు లోయలో పడింది.మృతులను సతారాకు చెందినవారుగా పోలీసులు గుర్తించారు



రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లు, వైస్ చైర్మన్లుగా నియమితులైన ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారికి అభినందనలు తెలిపారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**యువజన ఽ క్రీడల శాఖ 99 రోజుల కార్యాచరణకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన**

**యువత శక్తికి దిశా నిర్దేశం చేసిన "యువజన ఽ క్రీడల వారోత్సవాలు"**

**క్రీడలు -- నైపుణ్యం -- నాయకత్వం -- ఉపాధి... ఆరు రోజుల మహోత్సవం విజయవంతం**

హైద్రాబాద్ మే 25 : తెలంగాణ ప్రభుత్వం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహించిన 99 రోజుల కార్యాచరణలో యువజన ఽ క్రీడల శాఖ చేపట్టిన "యువజన ఽ క్రీడల వారోత్సవాలు" రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన పొందాయి.

మే 18 నుండి 23 వరకు నిర్వహించిన ఈ ఆరు రోజుల కార్యక్రమాలు యువతలో శారీరక దారుఢ్యం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడమే కాకుండా క్రీడా





సంస్కృతిని మరింత బలోపేతం చేశాయి.

రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో యువజన సేవలు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు నిర్వహించగా యువజన సంఘాలు, క్రీడాకారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మరియు సాధారణ ప్రజలు భారీగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

మే 18

"ఫిట్ ఽ యాక్టివ్ తెలంగాణ"తో ఉత్సాహభరిత ఆరంభం

వారోత్సవాల తొలి రోజు "ఫిట్ ఽ యాక్టివ్ తెలంగాణ" పేరిట రాష్ట్రవ్యాప్తంగా మారథాన్‌లు, వాక్‌థాన్‌లు, యోగా, ధ్యానం, ఏరోబిక్స్, జుంబా కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి.

హైదరాబాద్ ఎల్.బి. స్టేడియంలో జరిగిన 5 కిలోమీటర్ల మారథాన్‌కు యువత పెద్ద సంఖ్యలో హాజరైంది. జిల్లా కేంద్రాల్లో మారథాన్‌లు, మండల కేంద్రాల్లో వెల్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించగా కలెక్టర్లు, ఎస్పీలు, ప్రజాప్రతినిధులు స్వయంగా పాల్గొని యువతను ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

మే 19

కెరీర్ ఽ నైపుణ్యాభివృద్ధి దినోత్సవం

యువతకు ఉపాధి దిశగా మార్గనిర్దేశం చేయాలనే లక్ష్యంతో నైపుణ్యాభివృద్ధి కోర్సులు, స్పోర్ట్స్ యూనివర్సిటీ అవకాశాలు, స్కిల్ యూనివర్సిటీ ప్రోగ్రాములు, అగ్నివీర్ నియామకాలపై రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ప్రత్యేక వర్చువల్ సెషన్‌లు నిర్వహించారు.

విద్యార్థులు, యువత భారీగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డాక్టర్ సోనీ బాలాదేవి పాల్గొని "ఫిజికల్ లిటరసీ" ప్రాధాన్యంపై చేసిన సందేశం యువతలో చైతన్యాన్ని నింపింది.

లిమే 20

లియువజన నాయకత్వ సమ్మేళనంలిలో యువత ఆలోచనలకు వేదిక

యువతలో నాయకత్వం, సృజనాత్మకత, సామాజిక అవగాహన పెంపొందించేందుకు "యూత్ లీడర్‌షిప్ సమ్మిట్" మరియు "యువజన పార్లమెంట్ సమావేశాలు" నిర్వహించారు.

విద్యాసంస్థలు, యువజన సంఘాల భాగస్వామ్యంతో జరిగిన ఈ కార్యక్రమాల్లో యువత సామాజిక అంశాలపై చర్చలు జరిపింది.

సోషల్ మీడియా ప్రభావం, క్రీడల ద్వారా నైపుణ్యాల పెంపుదల, కుటుంబం -- కెరీర్ సమతుల్యత, యువతకు అందుబాటులో ఉన్న క్రీడా అవకాశాలపై విద్యార్థులు, యువకులు చర్చాగోష్టులు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మే 21

"ప్లే ఽ పార్టిసిపేట్ -- స్పోర్ట్స్ డే"

రాష్ట్రవ్యాప్తంగా వివిధ స్టేడియాలు, క్రీడా మైదానాల్లో క్రీడా మరియు వినోద కార్యక్రమాలు నిర్వహించి యువతలో సామూహిక భాగస్వామ్యాన్ని పెంపొందించారు.

జిల్లా యువజన మరియు క్రీడాధికారుల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పోటీల్లో యువత, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డాక్టర్ సోనీ బాలాదేవి స్వయంగా క్రీడల్లో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించడం విశేషంగా నిలిచింది.

మే 22

"సర్వ్ ఽ సపోర్ట్"తో స్వచ్ఛ తెలంగాణకు యువత అంకితం

యువతలో సామాజిక బాధ్యత పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు.

క్రీడా మైదానాలు, పార్కులు, చెరువులు, ఓపెన్ ప్రదేశాల్లో యువజన స్వచ్ఛంద సేవకులు, క్రీడాకారులు, ఎన్‌జీవోలు, ప్రజాప్రతినిధులు కలిసి శ్రమదానం చేశారు.

ఎల్.బి. స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఎండీ డాక్టర్ సోనీ బాలాదేవి పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

మే 23

"ఉద్యోగ సాధన"తో వేలాది యువతకు అవకాశాలు

వారోత్సవాల చివరి రోజు యువతకు ఉపాధి అవకాశాలపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించారు.

మే 1 నుండి 12 వరకు వివిధ జిల్లాల్లో నిర్వహించిన జాబ్ మేళాల్లో దాదాపు 40 వేల మంది యువకులు నమోదు చేసుకోగా, 22 వేల మందికి పైగా ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

ఇందులో 11,200 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ కాగా, దాదాపు 5,700 మందికి వివిధ సంస్థల నుండి నియామక పత్రాలు అందజేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అదేవిధంగా వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఘనంగా సత్కరించారు.

రాష్ట్రవ్యాప్తంగా విజయవంతమైన నిర్వహణ

33 జిల్లాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాలు జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల సమన్వయం, యువజన సంఘాలు, క్రీడా సంఘాలు, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యంతో విజయవంతమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి అధికారులు, సిబ్బందిని అభినందించారు.

యువతే తెలంగాణ భవిష్యత్తు అనే నినాదానికి అర్థవంతమైన రూపం ఇచ్చిన ఈ వారోత్సవాలు యువ శక్తిని సమాజాభివృద్ధి దిశగా మల్లించిన స్ఫూర్తిదాయక కార్యక్రమాలుగా నిలిచాయి.

# డివిజన్లు పెరిగిన తర్వాతే జీవీఎంసీ ఎన్నికలు

విశాఖపట్టణం, మే 25, మహా విశాఖ నగర పాలక సంస్థ జీవీఎంసీ పాలక వర్గం మార్చి 17తో పదవీ విరమణ చేసింది. దాంతో అంతా మాజీలు అయ్యారు. కొత్తగా ఎన్నికలు నిర్వహిసే మరోసారి కార్పోరేటర్ అనిపించుకోవాలని అంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. పదవి పోయి అపుడే రెండు నెలలు పై దాటింది. ఇలా మాజీ కార్పోరేటర్లు ఉంటే ఆశావహులు కూడా అనేక మంది రేసులోకి వస్తున్నారు. అందరి ఆలోచనలు ఎన్నికల మీదనే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం సెప్టెంబర్ లో ఎన్నికలు నిర్వహిస్తుంది అన్న వార్తలతో అంతా వేచి చూస్తున్న నేపథ్యం ఉంది. అయితే జీవీఎంసీ ఎన్నికలు వాయిదా పడతాయని తాజాగా వస్తున్న వార్తలు అయితే ఆశావహులలో ఆందోళన కలిగిస్తున్నాయి.ఎందుకు జీవీఎంసీ ఎన్నికలు వాయిదా పడతాయి అంటే వార్డుల సంఖ్యను పెంచాలన్న డిమాండ్ వల్లనే అని అంటున్నారు. జీవీఎంసీకి 98 వార్డులు ప్రస్తుతం ఉన్నాయి. అయితే ప్రతీ పదిహేను వేల మందికి ఒక డివిజన్ అన్న విధానం మేరకు కార్పోరేషన్ వర్డులు విభజించాలని ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో జీవీఎంసీ అధికారులు కసరత్తు చేసి 120 దాకా వార్డులను పెంచారు. ఆ ముసాయిదాను ప్రభుత్వానికి పంపించారు కూడా. అయితే అలా కాదు వార్డులను ఏకంగా 150 దాకా పెంచాలని స్థానిక ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడి వస్తోంది అని తెలుస్తోంది.అయితే మరో ముప్పై వార్డులు పెంచాలీ అంటే జీవీఎంసీకి పక్కన ఉన్న అరవై దాకా ఉన్న పంచాయతీలను జీవీఎంసీలో విలీనం చేసుకోవాల్సి ఉంటుంది. అలా చేయడం వల్ల వార్డుల సంఖ్య బాగా పెరుగుతుంది. పెందుర్తి, ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేయాలని డిమాండ్ అయితే ఉంది. వాటికి ఆయన పంచాయతీలలో కూడా సుముఖత ఉంది అని అంటున్నారు. పెద్ద కసరత్తు గానే : అయితే జీవీఎంసీలో ఈ వార్డుల విభజన అన్నది పెద్ద కసరత్తు గానే చూస్తున్నారు. ఇదంతా అయ్యేసరికి కనీసంగా ఆరు నుంచి ఎనిమిది నెలల సమయం పడుతుందని అంటున్నారు. దాంతో సెప్టెంబర్ నెలలో ఎన్నికలు జీవీఎంసీకి ఉండే చాన్స్ లేదని అంటున్నారు. ఇక వార్డుల సంఖ్య పెరిగితే కూటమిలోని మూడు పార్టీల ఆశావహులకు పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. అదే సమయంలో పరిశ్రమలు అభివృద్ధి అంతా రూరల్ సెక్టార్ వైపుగానే ఉంది. అందువల్ల అక్కడ పంచాయతీలను జీవీఎంసీలో చేర్చితే అర్బన్ లుక్ వస్తుందని అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని, అనుమతులకు కూడా సులువుగా ఉంటుందని భావిస్తున్నారు.ఇదిలా ఉంటే విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కూడా జీవీఎంసీ వార్డులను 150 దాకా పెంచాలని కోరుతున్నారు. ఈ మేరకు ఆయన మున్సిపల్ మంత్రి నారాయణను కలిసి వినతి చేశారు. కూటమి ప్రభుత్వానికి ఇప్పటికే ఎమ్మెల్యేలు కూడా దీని మీద కోరారని అంటున్నారు. ప్రభుత్వ పెద్దలు కూడా జీవీఎంసీ విస్తరణకు అంగీకరించారని చెబుతున్నారు. దాంతో జీవీఎంసీ వార్డులు బాగా పెరుగుతాయని చెబుతున్నారు. అదే కనుక జరిగితే మాత్రం ఎన్నికలు వాయిదా పడడం ఖాయంగా కనిపిస్తోంది. దాంతో రాష్ట్రంలో మిగిలిన కార్పోరేషన్లు మున్సిపాలిటీలతో పాటుగా జీవీఎంసీ ఎన్నికలు ఉండవన్న చర్చ సాగుతోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# రాజ్యసభ రేసు

# టీడీపీ నుంచి బరిలో ఐదుగురు

కర్నూలు, మే 25,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల చర్చ వేడెక్కుతోంది. మరో నెల రోజుల్లో రాష్ట్రానికి చెందిన నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానుండటంతో అధికార కూటమిలో ఆసక్తికరమైన రాజకీయ సమీకరణాలు కనిపిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ , జనసేన, భారతీయ జనతా పార్టీ మధ్య స్థానాల పంపకం ఎలా ఉండబోతుందనే అంశంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. అదే సమయంలో ఈ స్థానాల కోసం పలువురు నేతలు, వ్యాపారవేత్తలు, పార్టీకి సన్నిహితులు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం వినిపిస్తున్న సమాచారం ప్రకారం నాలుగు స్థానాల్లో రెండు టీడీపీకి, ఒక్కో స్థానం జనసేన, బీజేపీకి కేటాయించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీలో బీజేపీకి పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలు లేకపోయినా, కేంద్రంలోని ఎన్డీఏ లో కీలక భాగస్వామి కావడంతో ఒక రాజ్యసభ సీటు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే గతంలో విజయసాయి రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని బీజేపీకి కేటాయించిన నేపథ్యంలో ఈసారి మూడు స్థానాలు టీడీపీకి, ఒకటి జనసేనకు ఇవ్వొచ్చనే ప్రచారం కూడా సాగుతోంది.బీజేపీ అధిష్ఠానం రాజ్యసభలో తమ బలం పెంచుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టిన పరిస్థితిలో ఒక్క సీటు కూడా ఇవ్వకుండా ఉండటాన్ని ఆ పార్టీ అంగీకరిస్తుందా అన్నది సందేహంగా మారింది. ఒకవేళ బీజేపీకి స్థానం దక్కితే రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పేరు ముందంజలో ఉందని అంటున్నారు. లేదంటే ఇతర రాష్ట్రాల నాయకత్వం సూచించిన అభ్యర్థికి అవకాశం వెళ్లే అవకాశమూ ఉందని ప్రచారం జరుగుతోంది.జనసేన విషయానికి వస్తే, ఆ పార్టీకి కేటాయించే అవకాశం ఉన్న ఒకే ఒక్క స్థానానికి గట్టి పోటీ నెలకొంది. వ్యాపారవేత్త లింగమనేని రమేశ్ పేరు బలంగా వినిపిస్తోంది. ఆయనకు అవకాశం లభిస్తే కొన్ని సామాజిక వర్గాల సమీకరణాలపై ప్రభావం పడొచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అదే సమయంలో టీడీపీలో ఆశలు పెట్టుకున్న కొందరు నేతలకు నిరాశ ఎదురయ్యే అవకాశం ఉందనే చర్చ కూడా సాగుతోంది.టీడీపీలో కూడా రాజ్యసభ టికెట్ కోసం పెద్ద ఎత్తున లాబీయింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. లోకేశ్ కు సన్నిహితుడిగా పేరున్న కిలారు రాజేశ్ భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ మాజీ ఎంపీ గల్లా జయదేవ్, మాజీ రాజ్యసభ సభ్యుడు కంభంపాటి రామ్మోహన్ రావు పేర్లు వినిపిస్తున్నాయి. అయితే వీరిలో చాలామంది ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో అందరికీ అవకాశం దక్కే పరిస్థితి కనిపించడం లేదు.ఇక ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఆలోచన కూడా టీడీపీ అధిష్ఠానంలో ఉందని చెబుతున్నారు. వర్ల రామయ్య, అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ పేర్లు కూడా చర్చలో ఉన్నాయి. ప్రాంతీయ సమతూకం దృష్ట్యా రాయలసీమ నాయకత్వానికి కూడా అవకాశం ఇవ్వొచ్చనే ప్రచారం జరుగుతోంది. దీంతో రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే రాజ్యసభ ఎన్నికలు అధికార కూటమిలో రాజకీయ ఉత్కంఠను మరింత పెంచుతున్నాయి.

# బయోస్పియర్ రిజర్వ్ వెనుక

# 16 సంవత్సరాల కష్టం

తిరుపతి, మే 25, మానవ మనుగడ సాఫీగా సాగాలన్నా, పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండాలన్నా జీవవైవిధ్యం ఎంతో అవసరం. మనకు కావాల్సిన స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం అన్నీ ప్రకృతి నుంచే లభిస్తాయి. కానీ, పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పుల వల్ల ఎన్నో అరుదైన జీవజాతులు నేడు అంతరించిపోయే ప్రమాదంలో పడ్డాయి. ఈ నేపథ్యంలో 'ప్రకృతిని రక్షించుకోవడం అంటే.. మనల్ని మనం కాపాడుకోవడమే' అనే ఉద్దేశంతో శేషాచలం అడవుల ప్రాధాన్యతపై ప్రత్యేక కథనం."ఇండియన్ స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం.. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పరిధిలోని శేషాచలం అటవీ ప్రాంతం ఏకంగా 89.40 శాతం పచ్చదనంతో అలరారుతోంది. అడవుల అద్భుత నిర్వహణలో ఈ ప్రాంతం దేశంలోనే అత్యుత్తమ స్థానంలో నిలిచినట్లు ఐఎస్ఎఫ్ఆర్ స్పష్టం చేసింది.జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలి. అడవులు, వన్యప్రాణుల రక్షణలో అటవీశాఖకు సహకరించినప్పుడే మానవ మనుగడకు భరోసా కలుగుతుంది. జీవవైవిధ్య క్షీణతను అడ్డుకోవడం అనేది ఒక్కరితో సాధ్యమయ్యే పని కాదు, అది సమస్త మానవాళి ఉమ్మడి కర్తవ్యం. పర్యావరణ పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో మనం చేసే ప్రతి చిన్న ప్రయత్నమూ అమూల్యమైనదే.శేషాచలం అడవులు దక్షిణ భారతదేశంలోనే అత్యంత ముఖ్యమైన జీవవైవిధ్య హాట్ స్పాట్ గా గుర్తింపు పొందాయి. ఈ అడవుల ప్రత్యేకతలు క్రింది విధంగా ఉన్నాయి. తూర్పు కనుమలలో భాగమైన ఈ ప్రాంతాన్ని 2010లో యునెస్కో 'బయోస్పియర్ రిజర్వ్'గా ప్రకటించింది. ఇది ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల్లో కలిపి దాదాపు 4,756 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. ఇందులో శ్రీవేంకటేశ్వర జాతీయ అభయారణ్యం కూడా ఉంది. ప్రపంచంలో మరెక్కడా లభించని, అంతరించిపోతున్న అరుదైన ఎర్రచందనం వృక్షాలకు ఈ అడవులు నిలయంగా ఉన్నాయి. అలాగే ఇక్కడ దాదాపు 1,500 జాతుల వనమూలికలు (ఔషధ మొక్కలు) ఉన్నాయి. అంతరించిపోతున్న అరుదైన వన్యప్రాణులైన దేవాంగ పిల్లి (స్లెండర్ లోరిస్), బంగారు బల్లి, ఎలుక జింక (మౌస్ డీర్), బెట్టు ఉడుత వంటి జీవులకు ఈ అడవులు ఆవాసంగా మారాయి. వీటితో పాటు 178 నుండి 215 విభిన్న రకాల పక్షి జాతులు ఇక్కడ జీవిస్తున్నాయి.

## టీటీడీ పై ఆరోపణలు మంచిది కాదు

## టీటీడీ బోర్డ్ సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి

తిరుపతి 2019 నుండి 2024 వరకు టీటీడీ లో చేయని తప్పులు లేవు. భగవంతుని పై నమ్మకం తో చెల్లించిన ముడుపులు మింగేశారు. తప్పులు మీద తప్పులు చేశారని టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. రాష్ట్రం లోనూ హిందూ దేవాలయాల పై దాడులు చేశారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. అలాంటి పరిపాలన గతంలో ఉండేది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎన్నో రకాల స్వేచ్ఛగా అందరికీ జీవించే హక్కు కల్పించింది. నిన్న తిరుపతి కొందరు స్వామిజీ లు కరుణాకర్ రెడ్డి చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తే వాళ్లపై ఎదురు దాడులు చేస్తారు. కరుణాకర్ రెడ్డి మీకు ఇది కరెక్ట్ కాదు. ప్రభుత్వ పాలనపైన టీటీడీ లాంటి ధార్మిక సంస్థ పై లేని పోని ఆరోపణలు చేయడం మంచిది కాదని అన్నారు.

# జూన్ నుంచి అందుబాటులోకి

# భోగాపురం ఎయిర్ పోర్టు

శ్రీకాకుళం, మే 25, ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి, జూన్ నెలాఖరు నాటికి విమానాశ్రయాన్ని సిద్ధం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జూన్‌లో ఎయిర్‌పోర్టు పనులు ముగియనుండటంతో, జులై నుంచి ఇక్కడి నుంచి అధికారికంగా విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయిఎయిర్‌పోర్టు ప్రారంభానికి ముందే అంతర్జాతీయ విమానయాన సంస్థలు భోగాపురం నుంచి సర్వీసులు నడిపేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ఇందులో భాగంగా సింగపూర్ ఎయిర్‌లైన్స్ అనుబంధ చౌక ధరల విమానయాన సంస్థ కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది జులై 8వ తేదీ నుంచే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తమ విమాన సర్వీసులను నడుపుతామని సదరు సంస్థ అధికారికంగా వెల్లడించింది. దీనితో ఎయిర్‌పోర్టు ప్రారంభమైన తొలి రోజుల్లోనే ఉత్తరాంధ్రకు సింగపూర్‌తో అంతర్జాతీయ కనెక్టివిటీ లభించనుంది.భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రావడం వల్ల విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు అంతర్జాతీయ ప్రయాణాలు మరింత సులభతరం కానున్నాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా రంగాలు మరింత వృద్ధి చెందడానికి, పర్యాటక రంగం విస్తరించడానికి ఈ ఎయిర్‌పోర్టు కీలక మైలురాయిగా మారనుంది. గడువులోగా పనులన్నీ పూర్తి చేసి జులైలో విమానాలను పరుగులు పెట్టించడానికి కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలను ముమ్మరం చేసింది. ఉత్తరాంధ్రలోని ఫార్మా, ఆక్వా, ఐటీ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయడానికి వీలుగా ఇక్కడ ఒక భారీ అంతర్జాతీయ కార్గో టెర్మినల్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు.కాగా ఈ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సంస్థ నిర్మిస్తోంది. ఎయిర్‌పోర్ట్ మొదటి దశ పూర్తి కాగానే, ఇక్కడి నుంచి ఏడాదికి సుమారు 60 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించేలా వసతులు కల్పిస్తున్నారు. ఇక్కడ నిర్మిస్తున్న రన్‌వే పొడవు సుమారు 3.8 కిలోమీటర్లు. దీనివల్ల ప్రపంచంలోనే అతిపెద్ద ప్రయాణీకుల విమానమైన ఎయిర్‌బస్ ఏ380 లాంటి జంబో జెట్ విమానాలు కూడా ఇక్కడ సులభంగా ల్యాండ్ అవ్వగలవు.

జూలై నుంచి సింగపూర్ కు

ఉత్తరాంధ్ర ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే నిర్మాణ పనులు చివరి దశకు చేరుకోగా, మరికొన్ని వారాల్లోనే ఈ ఎయిర్‌పోర్ట్ ప్రజలకు అందుబాటులోకి రానుందనే వార్త ప్రాంత ప్రజల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. జూలై తొలి వారంలోనే విమానాశ్రయాన్ని అధికారికంగా ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని సమాచారం.ఈ ప్రాజెక్ట్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జూలై 5న ప్రారంభించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత జూలై 8 నుంచి పూర్తి స్థాయిలో విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే పలు విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలను భోగాపురం నుంచి ప్రారంభించేందుకు అంతర్గతంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయని చెబుతున్నారు.ఈ విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం ప్రత్యేకతగా మారింది. జూలై 4న అల్లూరి జయంతి ఉండటంతో, మరుసటి రోజే విమానాశ్రయం ప్రారంభం జరగడం ఉత్తరాంధ్ర ప్రజలకు భావోద్వేగపూరితమైన అంశంగా మారుతోంది. ఒకవైపు అల్లూరికి ఘన నివాళి, మరోవైపు ప్రాంత అభివృద్ధికి భారీ అడుగు అనే భావన ప్రజల్లో కనిపిస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం తర్వాత విశాఖపట్నం విమానాశ్రయం భవిష్యత్తుపై కూడా చర్చ సాగుతోంది. ప్రస్తుతం ఉన్న విశాఖ ఎయిర్‌పోర్ట్ నేవీ ఆధీనంలోని ప్రాంతంలో ఉండటంతో విస్తరణకు పరిమితులు ఉన్నాయి. ఈ కారణంగానే కొత్త అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం అవసరం చాలా కాలంగా ఉందని అధికారులు చెబుతున్నారు. భోగాపురం ప్రారంభమైతే ప్రధానంగా అంతర్జాతీయ, దేశీయ విమానాల రాకపోకలు అక్కడికే మారే అవకాశం ఉందని భావిస్తున్నారు.ఇప్పటికే కొన్ని ఎయిర్‌లైన్స్ తమ ప్రయాణికులకు కొత్త విమానాశ్రయానికి సంబంధించిన సమాచారం అందిస్తున్నట్లు తెలుస్తోంది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ సహా మరికొన్ని సంస్థలు జూలై నుంచి భోగాపురం నుంచే సేవలు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నాయని సమాచారం. దీంతో ప్రయాణికులు కూడా కొత్త ఎయిర్‌పోర్ట్‌కు అలవాటు పడే పరిస్థితి ఏర్పడుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్ చుట్టూ మరో రాజకీయ చర్చ కూడా మొదలైంది. ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ ఎయిర్‌పోర్ట్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెబుతున్నారు. గత రెండేళ్లుగా ఆయన ఈ ప్రాజెక్ట్ పురోగతిని దగ్గరుండి పర్యవేక్షించారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. అయితే త్వరలో కేంద్ర కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉందన్న వార్తలతో అప్పటికీ ఆయన అదే శాఖలో కొనసాగుతారా లేదా అనే చర్చ మొదలైంది. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మలుపుగా మారుతుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు, పర్యాటకం, ఉద్యోగ అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతానికి అంతర్జాతీయ గుర్తింపు కూడా వస్తుందని భావిస్తున్నారు.

# అడ్మినిస్ట్రేషన్ లో లోకేష్ మార్క్

గుంటూరు, మే 25, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మంత్రి నారా లోకేశ్ తీసుకుంటున్న నిర్ణయాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. ముఖ్యంగా ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి రాజకీయంగా ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ముందుగానే జాగ్రత్త పడుతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ప్రభుత్వంపై విమర్శలు వచ్చే అంశాల్లో కేవలం రాజకీయ సమాధానాలకే పరిమితం కాకుండా, అసలు సమస్య ఎక్కడ ఉందో గుర్తించి వెంటనే పరిష్కారం చూపించే విధానాన్ని లోకేశ్ అనుసరిస్తున్నారని అధికారులు, విశ్లేషకులు చెబుతున్నారు.ఇటీవల రాష్ట్ర స్థాయి దివ్యాంగుల సంఘం ప్రతినిధులు మాజీ సీఎం జగన్‌ను కలిసి యూనివర్సిటీ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్‌లో తమకు రావాల్సిన రిజర్వేషన్లు ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. దీనిపై జగన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ దివ్యాంగులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఘటన రాజకీయంగా చర్చకు దారి తీసింది. అయితే సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో అధికార పార్టీ ప్రతిపక్షంపై విమర్శలు చేయడం లేదా రాజకీయంగా ఎదురుదాడి చేయడం సహజం. కానీ ఈ అంశంలో లోకేశ్ వ్యవహరించిన తీరు భిన్నంగా ఉందని చెబుతున్నారు.విద్యాశాఖ అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించిన లోకేశ్, సమస్య ఎందుకు వచ్చింది? ఎక్కడ లోపం జరిగింది? దానికి బాధ్యులు ఎవరు? అనే అంశాలపై ఆరా తీశారని సమాచారం. ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తున్న సమయంలో దివ్యాంగులు ప్రతిపక్ష నేతను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని అధికారులను ప్రశ్నించారనే చర్చ సాగుతోంది. కేవలం రాజకీయ పరమైన నష్టం కాకుండా, ప్రజలకు న్యాయం ఆలస్యం కావడంపైనా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారని అంటున్నారు.దివ్యాంగులకు ఎలాంటి అన్యాయం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు సమాచారం. సమస్యను రాజకీయంగా పెద్దది కాకముందే పరిష్కరించాలనే దిశగా లోకేశ్ వేగంగా స్పందించారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దీనిని కొత్త తరహా పాలనా శైలిగా కూడా కొందరు అభివర్ణిస్తున్నారు.ఇప్పటికే విద్యా రంగంలో పలు మార్పులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న లోకేశ్, చిన్న చిన్న అంశాలపైనా ప్రత్యేక దృష్టి పెడుతున్నారని చెబుతున్నారు. గతంలో పాఠ్యపుస్తకాలలో లింగ సమానత్వానికి విరుద్ధంగా ఉన్న కొన్ని చిత్రాలను గుర్తించి వెంటనే మార్పులు చేయించిన ఘటనను కూడా ఇప్పుడు గుర్తు చేస్తున్నారు. అదే విధంగా దివ్యాంగుల సమస్య విషయంలో కూడా ఆలస్యం చేయకుండా స్పందించడం ద్వారా ప్రభుత్వంపై విమర్శలకు అవకాశం ఇవ్వకూడదనే వ్యూహంతో ముందుకెళ్తున్నారని అంటున్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రతిపక్షం విమర్శలు చేస్తూనే ఉంది. అలాంటి పరిస్థితుల్లో ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా పరిపాలనా కోణంలో చూసి పరిష్కారం చూపడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంచాలనే ప్రయత్నం లోకేశ్ చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## అటెన్షన్ డైవర్షన్ ముఠా అరెస్టు

నల్లగొండ అటెన్షన్ డైవర్షన్ అంతర్ రాష్ట్ర దొంగలను నల్లగొండ వన్టౌన్ పోలీసులు పట్టుకున్ననారు. నిందితులకు రైతన్నలే టార్గెట్. బ్యాంకుల వద్ద రైతుల కష్టార్జిత డబ్బులపై కన్నేసిన అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్ అయింది. బ్యాంకు నుంచి నగదు తీసుకున్న రైతులను ఫాలో అవుతూ, డబ్బులు పడిపోయాయి..బైక్కు ఆయిల్ కారుతోంది..బట్టలపై మురికి పడింది.. అంటూ మాటల్లో పెట్టి దృష్టి మళ్లించి ముఠా నగదు దోచేస్తుంది. నల్గొండ, నకిరేకల్ ప్రాంతాల్లో రైతులను టార్గెట్ చేసిన దొంగలు 24 గంటల్లోనే వన్ టౌన్ పోలీసుల వలలో చిక్కారు. నిందితులనుంచి రూ.2.20 లక్షల నగదు, బైక్, సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నల్లగొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి మట్లాడుతూ బ్యాంకుల నుంచి భారీ నగదు తీసుకొస్తే ఒంటరిగా వెళ్లొద్దు. అపరిచితులు మాట్లాడితే అప్రమత్తంగా ఉండండి. × బైక్ దగ్గర, నగదు దగ్గర అపరిచితులను నమ్మొద్దు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వండి. ఒక్క క్షణం నిర్లక్ష్యం? జీవితాంతం నష్టం అవుతుంది. రైతన్నలు, ప్రజలు అవగాహనతో నడుచుకోవాలని సూచించారు.

# రాజ్యసభ రేసు

## బీజేపీ నుంచి ఎవరు...

## జనసేన నుంచి ఎవరు...

విజయవాడ, మే 25, ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 18న జరగబోయే నాలుగు రాజ్యసభ స్థానాల ఎన్నికల వేడి క్లైమాక్స్ దశకు చేరుకుంది. అసెంబ్లీలో ఉన్న సంఖ్యా బలాన్ని బట్టి ఈ నాలుగు స్థానాలు అధికార ఎన్డీఏ కూటమి  కైవసం చేసుకోవడం ఖాయం కాగా, బీజేపీకి దక్కే కోటా సీటుపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇప్పటివరకు ఈ రేసులో ఏపీ బీజేపీ స్థానిక నేతల పేర్లు బలంగా వినిపించినప్పటికీ, తాజా సమీకరణాల ప్రకారం తమిళనాడు మాజీ బీజేపీ అధ్యక్షుడు కె. అన్నామలై పేరు రేసులోకి రావడం సంచలనంగా మారింది.ఢిల్లీ బీజేపీ అధిష్టానం ఈ ఏకైక స్థానం కోసం అన్నామలై, మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, మరియు ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ల పేర్లను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దక్షిణ భారతదేశంలో బీజేపీని బలోపేతం చేసే వ్యూహంలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి కె. అన్నామలైను ఆంధ్రప్రదేశ్ కోటా నుండి రాజ్యసభకు పంపేందుకు ఢిల్లీ పెద్దలు మొగ్గు చూపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో బలమైన టాక్ నడుస్తోంది.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వ్యూహాలు మరియు అక్కడ ప్రాంతీయ పార్టీలైన డీఎంకే, ఏఐఏడీఎంకేలతో పోటీని తట్టుకునేందుకు అన్నామలైకు పార్లమెంట్ వేదికగా ఒక జాతీయ గుర్తింపు ఇవ్వాలని బీజేపీ భావిస్తోంది.ఎన్నికల్లో ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ కూడా అన్నామలై తరఫున ప్రచారం చేయడంతో, కూటమి భాగస్వామి అయిన తెలుగుదేశం పార్టీ కూడా ఇందుకు అభ్యంతరం చెప్పకపోవచ్చనే విశ్లేషణలు వినపడుతున్నాయి. మరోవైపు ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రిగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు కూడా గట్టి పోటీ ఇస్తోంది. రాయలసీమ ప్రాంతంలో పట్టున్న సీనియర్ నాయకుడైన కిరణ్ కుమార్ రెడ్డిని రాజ్యసభకు పంపితే అటు ప్రాంతీయ బలాన్ని పెంచడంతో పాటు, పార్లమెంట్‌లో ఒక సీనియర్ వాయిస్‌ను ఉంచవచ్చని అధిష్టానం భావిస్తోంది.వీరిద్దరితో పాటు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూ, క్లిష్ట సమయాల్లో కూడా ఏపీలో బీజేపీ కేడర్‌ను నడిపించిన లోకల్ సీనియర్ లీడర్ పీవీఎన్ మాధవ్ పేరు కూడా పరిశీలనలో ఉంది. జూన్ 1న అధికారికంగా నోటిఫికేషన్ విడుదల కానుండటంతో, ఈ ముగ్గురిలో అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందనేది మరికొద్ది రోజుల్లోనే తేలనుంది. కూటమితో సఖ్యతగా ఉండే నేతకే అవకాశం ఇవ్వాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం.

### జనసేన కోటాలో

ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 18న జరగబోయే రాజ్యసభ ఎన్నికలలో జనసేన పార్టీకి దక్కే ఒకే ఒక్క స్థానంపై పవన్ కళ్యాణ్ పక్కా వ్యూహంతో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఇతర పార్టీలు కార్పొరేట్ శక్తులకు పెద్దల సభ సీట్లు ఇచ్చినట్లు కాకుండా, ఈసారి కేవలం జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న నేతకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తోంది. ఈ రేసులో మొదటి నుండి పవన్ కళ్యాణ్‌కుఅన్ని విధాలా అండగా నిలిచిన ప్రముఖ పారిశ్రామికవేత్త, జనసేన నేత లింగమనేని రమేష్ పేరు దాదాపు ఖరారైనట్లు పార్టీ వర్గాల్లో బలమైన టాక్ నడుస్తోంది.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నుదన్నుగా నిలిచిన రమేష్‌ను పెద్దల సభకు పంపడం ద్వారా పవన్ కళ్యాణ్ ఒక బలమైన సందేశాన్ని ఇవ్వాలని చూస్తున్నారు. లింగమనేని రమేష్‌తో పాటు పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన కాపు సామాజిక వర్గానికి చెందిన మరికొందరు సీనియర్ లీడర్ల పేర్లను కూడా పవన్ కళ్యాణ్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఉమ్మడి గోదావరి జిల్లాకు చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పేరు కూడా పరిశీలనలో ఉంది.అసెంబ్లీ ఎన్నికల్లో సీటు త్యాగం చేసిన నాయకులకు లేదా పార్టీ వాయిస్‌ను ఢిల్లీ స్థాయిలో హిందీ, ఇంగ్లీష్ భాషల్లో పవర్‌ఫుల్‌గా వినిపించగల జనసేన ముఖ్య నేతలకు ఈ ఛాన్స్ ఇస్తే బాగుంటుందని అంతర్గత చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు లోక్‌సభ మరియు రాజ్యసభ రెండింటిలోనూ జనసేనకు అధికారిక ప్రాతినిధ్యం లేదు.ఈ ఎన్నికతో తొలిసారిగా రాజ్యసభలో జనసేన జెండా ఎగరబోతుండటంతో, పవన్ కళ్యాణ్ ఎంపిక చేసే అభ్యర్థిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కేవలం జనసేన పార్టీ ఐడెంటిటీని, రాష్ట్ర హక్కులను ఢిల్లీలో గట్టిగా వినిపించే పక్కా జనసేన వాదికే ఈ సీటు దక్కుతుందని పార్టీ శ్రేణులు నమ్ముతున్నాయి. జూన్ 1న నోటిఫికేషన్ విడుదల కానుండటంతో, ఈ వారంలోనే పవన్ కళ్యాణ్ జనసేన అభ్యర్థి పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# ఎన్ఆర్ ఐ తమ్ముళ్ల మధ్య విబేధాలు

నెల్లూరు, మే 25, తెలుగుదేశం ఎన్ఆర్ఐ విభాగంలో వర్గ విభేదాలు తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయని అంటున్నారు. గల్ఫ్ దేశాల్లో టీడీపీ నేతలు రెండు వర్గాలుగా విడిపోయి పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెబుతున్నారు. విదేశాల్లోనూ ఈ తరహా రాజకీయంతో పార్టీకి తలనొప్పిగా మారుతున్నారని పలువురు ఎన్ఆర్ఐ టీడీపీ నేతలపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలంగా గల్ఫ్ టీడీపీ విభాగంలో కొనసాగుతున్న ఆధిపత్య పోరుతో పార్టీ నేతలు పరస్పరం ముఖాలు కూడా చూసుకోని బద్ధ విరోధుల్లా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. ఈ పరిస్థితులతో గల్ఫ్ టీడీపీలో గందరగోళం చోటుచేసుకుందని చెబుతున్నారు.ఇక ఎన్ఆర్ఐ నేతల వ్యవహారశైలితో గల్ఫ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెళుతున్న రాష్ట్ర నేతలు కూడా ఇబ్బంది పడుతున్నట్లు చెబుతున్నారు. అయితే ఒక నేత మాత్రం వర్గాలను పెంచేలా వ్యవహరిస్తున్నారని జరుగుతున్న ప్రచారం మరింత హీట్ పుట్టిస్తోందని అంటున్నారు. తరచూ గల్ఫ్ కు వస్తున్న ఆ నేత అగ్నికి ఆజ్యం పోసేలా ప్రవర్తిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇక గల్ఫ్ టీడీపీలో విభేదాలు ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం ఎన్ఆర్ఐ టీడీపీలో కలవరం పుట్టిస్తోందని అంటున్నారు. ఎన్ఆర్ఐ నేతలుగా చెప్పుకునే వారు కూడా పార్టీ కార్యక్రమాలకు అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారని, స్థానికంగా ఉన్న కార్యకర్తలను కూడా కలవడం లేదని అంటున్నారు. విదేశాల నుంచి వచ్చే పార్టీ నేతలను కలిసేందుకు కూడా గల్ఫ్ లో ఉన్న ఒక పెద్ద ఇష్టపడటం లేదని అంటున్నారు. ఆయన అలా ఎందుకు ప్రవర్తిస్తున్నారనేది ఎవరికీ అంతుచిక్కడం లేదన్న చర్చ ఆసక్తి రేపుతోంది. రాజకీయంగా కీలకమైన గల్ఫ్ ప్రాంతాన్ని పార్టీ నాయకత్వం నిర్లక్ష్యం చేయడంపై కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారని అంటున్నారు. మరోవైపు పార్టీ హైకమాండ్ గల్ఫ్ టీడీపీని పట్టించుకోవడం లేదని, ఎక్కువగా అమెరికా, బ్రిటన్ లో ఉండే పార్టీ నేతలకే అవకాశాలు ఇస్తున్నారని, ఆయా శాఖలకే ప్రాధాన్యం ఇస్తున్నారని పశ్చిమాసియాలో ఉన్న కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, గల్ఫ్ టీడీపీ విభేదాలు ఉన్నాయనే విషయం తాజాగా మరోమారు బయటపడింది. పార్టీ మహానాడుకు ముందు జిల్లాల్లో మినీ మహనాడు నిర్వహించినట్లే, విదేశాల్లో సమావేశాలు జరుగుతున్నాయి. ఇక శు క్రవారం ఖతార్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కొలుసు పార్థసారథి హాజరయ్యారు. అయితే మరోవర్గం కూడా ఖతార్ లో సమావేశం ఏర్పాటు చేసి దీనికి పెనమలూరు ఎమ్మెల్యే బొడే ప్రసాద్ ను ముఖ్య అతిథిగా తీసుకువచ్చింది. దీంతో ఒకే రోజు, ఒకే దేశంలో రెండు వేర్వేరు సమావేశాలు జరగడం కార్యకర్తల్లో గందరగోళానికి దారితీసిందని అంటున్నారు. ఈ పోటాపోటీ కార్యక్రమాలను అడ్డుకునేందుకు రెండు పక్షాలు చివరి వరకు ప్రయత్నించాయని కూడా చెబుతున్నారు. ఈ పరిణామాలు గల్ఫ్ లో ఉంటున్న టీడీపీ కార్యకర్తలను ఆవేదనకు గురిచేస్తున్నాయి. పశ్చిమాసియాలో సుమారు 5 లక్షల మంది తెలుగువారు పనిచేస్తున్నారని చెబుతున్నారు. ఇందులో గోదావరి జిల్లాల వాసులతోపాటు రాయలసీమ ప్రాంతానికి చెందిన వారు ఎక్కువగా ఉన్నారని అంటున్నారు. పార్టీలో పరిణామాలను ప్రత్యర్థులు అనుకూలంగా మలచుకునే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. గల్ఫ్ లోనే ఉంటున్న మలయాళీలు పార్టీలను బలోపేతం చేసుకుంటుంటే, టీడీపీలో మాత్రం భిన్నమైన పరిస్థితులు ఉన్నాయని కార్యకర్తలు వాపోతున్నారు. ప్రధానంగా గ్రూపు రాజకీయాలు, కులాల ఆధిపత్యం వల్ల పార్టీకి నష్టం చేస్తోందన్న వాదన వినిపిస్తోంది. ఈ పరిస్థితిని సరిదిద్దేందుకు హైకమాండ్ తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### ఉండవల్లి కొండ ప్రాంతంలో అదుపులోకి మంటలు...

### స్థానికులు ఆందోళన చెందవద్దన్న అధికారులు

విజయవాడ ఉండవల్లి కొండల్లో అగ్గి రాజుకున్న ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు  జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ, అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులతో ఫోనులో మాట్లాడారు.  మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. సాయంత్రం అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, ఫైర్ ఇంజిన్లు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసే చర్యలు ప్రారంభించారు.

కాలనీలు, జనవాసాల వైపు మంటలు విస్తరించకుండా అగ్నిమాపక శాఖ సిబ్బంది చూసారు. చర్చి దగ్గర్లోకి మంటలు వచ్చిన వెంటనే ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పివేసారు.  కొండ దిగువ నివాస ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. ప్రమాదం లేదని సిబ్బంది అలెర్టుగా ఉన్నారని సిఎంకు  గుంటూరు జిల్లా కలెక్టర్ వివరించారు. ఉండవల్లి సమీపంలోని కుమ్మరిగుంట చెరువు వద్ద రెండు ఫైర్ ఇంజన్లను అందుబాటులో అధికారులు వుంచారు. ఫైర్ సేఫ్టీ వాహనాలు చేరుకోగలిగిన ప్రాంతం వరకు వెళ్లి పైపుల సహాయంతో మంటలు అదుపు చేసారు. ఇళ్లకు సమీపంలో మంటలు లేవని అగ్నిమాపక సిబ్బంది అలెర్టుగా ఉన్నారని తెలిపారు. ? మంటలు పూర్తిగా ఆరిపోయేవరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశించారు. అవసరమైతే ఇతర ప్రాంతాల నుంచి అగ్నిమాపక వాహనాలను తెప్పించాలని ఆదేశించారు.

# అంబులెన్స్ ఇవ్వలేదు..

## భుజాలపై మృతదేహం తరలింపు



భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. ఆసుపత్రి సిబ్బంది అంబులెన్స్ ఇవ్వకపోవడంతో కుటుంబసభ్యులు మృతదేహాన్ని భుజాలపై మోసుకెళ్లారు. భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్ ప్రాంతంలో నివసిస్తూన్న కండె వెంకన్న (42) వడదెబ్బతో ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి, చికిత్స పొందుతూ మరణించాడు. ప్రభుత్వ ఆసుపత్రి నిబంధనల ప్రకారం మరణించిన వారిని ప్రభుత్వ అంబులెన్స్లో ఇంటికి పంపించాల్సి ఉన్నా, వెంకన్నను తరలించేందుకు అంబులెన్స్ ఆసుపత్రి సిబ్బంది ఇవ్వలేదు. దీంతో ప్రైవేట్ వాహనం మాట్లాడుకునే స్తోమత లేక, మృతదేహాన్ని భుజాలపై మోస్తూ ఇంటికి తీసుకెళ్లారు వెంకన్న కుటుంబ సభ్యులు.

# కేంద్రమంత్రులకు ర్యాంకింగ్స్..

న్యూఢిల్లీ,  మే 25, (న్యూస్ పల్స్) కేంద్ర మంత్రివర్గ విస్తరణ త్వరలో ఉంటుందన్న ప్రచారం జరుగుతోంది. ఈసారి విస్తరణలో తెలంగాణకు మరో మంత్రి పదవి రావొచ్చన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ తరుణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తన పాలనా శైలిలో మరో కీలక మలుపు తీసుకుంది. కేంద్ర మంత్రులు, వారి శాఖల పనితీరును వివిధ పారామీటర్ల ఆధారంగా మొదటిసారి ర్యాంకులు ఇచ్చారు. వీటిని క్యాబినెట్ సమావేశంలో ప్రదర్శించడం ఒక సానుకూల అభివృద్ధి. ఈ చర్య ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత జవాబుదారీగా, ఫలితాల దిశగా నడిపించే దిశలో ముఖ్యమైన అడుగు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మొదటి నుంచి తన కేబినెట్‌లో మంత్రులకు, నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు పనితీరులో ర్యాంకులు ఇస్తున్నారు. మోదీ ఇప్పుడు చంద్రబాబును అనుసరిస్తున్నారు.తాజాగా మోదీ ప్రకటించిన ర్యాంకుల్లో కన్స్యూమర్ అఫైర్స్, బొగ్గు, విద్యుత్, వైద్య శాఖలు వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు చూపాయి. ఫిర్యాదుల పరిష్కారం, సంక్షోభ నిర్వహణ, ఫైల్ పారవేయడం, పరిపాలనా సమర్థత వంటి కీలక అంశాల్లో ఈ శాఖలు ముందుండటం గమనార్హం. ముఖ్యంగా వినియోగదారుల సమస్యల పరిష్కారం, పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో తీసుకున్న చర్యలు కన్స్యూమర్ అఫైర్స్ శాఖను ప్రత్యేకంగా హైలైట్ చేశాయి. ఈ ర్యాంకింగ్స్ ప్రజలకు మేలు చేసే నిర్ణయాలను త్వరగా అమలు చేయడం, సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం వంటి లక్ష్యాలతో రూపొందించబడింది. ఇది పాలకుల్లో పోటీ మనస్తత్వాన్ని ప్రోత్సహిస్తుంది. నిర్లక్ష్యానికి తావు లేకుండా చేస్తుంది.ప్రభుత్వాలు తరచూ పథకాలు ప్రకటిస్తాయి, కానీ వాటి అమలు, ఫలితాలు చాలా సార్లు వెనుకబడి ఉంటాయి. ఇలాంటి సమయంలో శాఖల పనితీరును కొలిచే స్పష్టమైన మెకానిజం ఉండటం ప్రజా సేవా ధోరణిని బలపరుస్తుంది. ఇది మంత్రులు మాత్రమే కాక, సచివాలయాలు, అధికారుల వరకు కూడా జవాబుదారీతనాన్ని పెంచుతాయి. ఈ విధానం ద్వారా ప్రభుత్వం తన నిర్వహణను కార్పొరేట్ స్టైల్‌లో వ్యవస్థీకరించడం స్పష్టంగా కనిపిస్తోంది. ఫలితాల ఆధారంగా ప్రశంసలు, సూచనలు, అవసరమైతే సవరణలు చేయడం ద్వారా పాలనా సామర్థ్యం మెరుగుపడే అవకాశం ఎక్కువ.అయితే, ఈ ర్యాంకింగ్ వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా ఉండాలి. కొన్ని శాఖలు సహజంగా సవాళ్లు ఎక్కువ ఎదుర్కొంటాయి కాబట్టి, పారామీటర్లు సమగ్రంగా, వాస్తవికంగా ఉండాలి. అలాగే, ఈ వ్యవస్థ నిరంతరం కొనసాగి, కేవలం ఒక్క సమావేశానికి పరిమితం కాకుండా ఉండాలి. మొత్తం మీద, ఈ చర్య ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత చురుకుగా, ఫలితభిరుచిగా మార్చడానికి ఉపయోగపడుతుందని ఆశించవచ్చు. ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం కావడం, పథకాలు సకాలంలో అమలు కావడం ద్వారా మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.ఈ కొత్త ప్రయత్నం విజయవంతమైతే, భారత పాలనా చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది. మంత్రులు మాత్రమే కాదు, మొత్తం ప్రభుత్వ వ్యవస్థ ఫలితాల మీద దృష్టి సారించే సంస్కృతి ఏర్పడటం దేశం కోసం శుభ సూచన.

# బొగ్గు నుంచి గ్యాస్...

ముంబై, మే 25, (న్యూస్ పల్స్) భారతదేశం ఇంధన దిగుమతులపై ఎంతగా ఆధారపడి ఉందో ఇటీవలి ఘటనలు మరోసారి ఉద్ఘాటించాయి. ఎల్ఎన్‌జీలో 42 శాతం ఖతార్ నుంచి భారత్ దిగుమతి చేసుకుంటోంది. అయితే తాజాగా పశ్చిమాసియా యుద్ధం కారణంగా అమెరికా, ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడిచేశాయి. ఇరాన్ గల్ఫ్ దేశమైన ఖతార్‌పై దాడిచేసింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తడంతో భారత్‌కు ఎల్ఎన్‌జీ సరఫరా 30 శాతం పడిపోయింది. ప్రపంచవ్యాప్తంగా 17 శాతం గ్యాస్ సరఫరా తగ్గడం కేవలం భారత్ సమస్య మాత్రమే కాదు, అంతర్జాతీయ ఇంధన మార్కెట్ స్థిరత్వానికి కూడా హెచ్చరిక.కేంద్ర ప్రభుత్వం ఎల్ఎన్‌జీ కొరత తీర్చడానికి కీలక నిర్ణయం తీసుకుంది. 37,500 కోట్ల రూపాయలతో కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుకు చేపట్టిన నిర్ణయం సమయోచితం మాత్రమే కాదు, దూరదృష్టి కలిగిన వ్యూహాత్మక చర్య. బొగ్గు నుంచి గ్యాస్ ఉత్పత్తి చేసే ఈ సాంకేతికత ద్వారా దేశం దీర్ఘకాలికంగా విదేశీ ఆధారాలను తగ్గించుకోవడం సాధ్యమవుతుంది.ఖతార్, దుబాయ్ వంటి దేశాలపై ఎల్ఎన్‌జీ కోసం అత్యధికంగా ఆధారపడటం భారత్ శక్తి భద్రతకు పెద్ద ముప్పు. భౌగోళిక రాజకీయ సంక్షోభాలు ఎప్పుడు ఏ రూపంలో మన సరఫరా గొలుసును దెబ్బతీస్తాయో చెప్పలేం. గతంలో రష్యా?ఉక్రెయిన్ యుద్ధం కూడా ఇంధన ధరలను పెంచి భారత్‌ను ఇబ్బంది పెట్టింది. ఇలాంటి సందర్భాల్లో స్థానిక ఉత్పాదకతను పెంచకపోతే, ఆర్థిక వ్యవస్థ మీద ఒత్తిడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో మోదీ సర్కారు చేపట్టిన కోల్ గ్యాసిఫికేషన్ కార్యక్రమం భారత్ చరిత్రలో మొదటి సారి ఇంత పెద్ద స్థాయిలో చేపట్టిన ప్రయత్నం. దేశంలో సమృద్ధిగా ఉన్న బొగ్గు వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని, సింథటిక్ గ్యాస్ ఉత్పత్తి చేయడం ద్వారా దిగుమతులు తగ్గించి, విదేశీ మారక నిల్వలను కాపాడవచ్చు.ఈ ప్రాజెక్టు విజయవంతమైతే ఖతార్‌పై మాత్రమే కాక, మొత్తం ఇంధన దిగుమతులపై ఆధారం తగ్గుతుంది. ఉపాధి అవకాశాలు పెరగడం, బొగ్గు ఉత్పత్తి ప్రాంతాల అభివృద్ధి, శక్తి భద్రత వంటి బహుముఖ ప్రయోజనాలు ఉన్నాయి. అంతేకాకుండా, ఇది ప్రపంచానికి ఒక మార్గదర్శకంగా నిలవవచ్చు. ఖతార్ వంటి దేశాలపై ఆధారపడిన అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడా ఇలాంటి మార్గాలు అన్వేషించేలా చేస్తుంది. అయితే, ఈ ప్రయత్నం సవాళ్లు లేకుండా కాదు. పర్యావరణ భద్రత, కార్బన్ ఉద్గారాల నియంత్రణ, ఆధునిక టెక్నాలజీ అవసరం ఉంది. కార్బన్ క్యాప్చర్ అండ్ స్టోరేజ్ (సీసీఎస్) వంటి సాంకేతికతలను తప్పనిసరిగా అనుసరించాలి. ప్రారంభ దశలో ఖర్చులు ఎక్కువైనా, దీర్ఘకాలిక లాభాలు భారీగా ఉంటాయి.ఇంధన రంగంలో స్వాతంత్ర్యం సాధించడం ఏ దేశానికైనా జాతీయ భద్రతకు సమానం. ఖతార్ సంక్షోభం భారత్‌కు ఒక కఠిన హెచ్చరికగా మారి, స్వయం సమృద్ధి వైపు వేగంగా అడుగులు వేయడానికి కారణమైంది. మోదీ సర్కారు చేపట్టిన కోల్ గ్యాసిఫికేషన్ కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేస్తే, ఇది కేవలం ఒక ప్రాజెక్టు కాకుండా, భారత్ ఇంధన విధానంలోనే ఒక చారిత్రక మలుపుగా నిలుస్తుంది. ఈ దిశలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ రక్షణ, సమర్థవంతమైన అమలుతో ఈ ప్రయత్నం పూర్తి విజయం సాధించాలని ఆశిద్దాం.

### నాగర్ కర్నూల్ జిల్లాలో ఆందోళనకు దిగిన మొక్కజొన్నరైతులు

### రోడ్డుపై బైఠాయించి ఆందోళన

నాగర్ కర్నూలు మొక్కజొన్న రైతులు అందోళన బాట పట్టారు. తాడూరు మండలంలో ఇంద్రకల్ రోడ్డు మొక్కజొన్న సేకరణ గోదాముల వద్ద పది రోజులుగా మొక్కజొన్న ట్రాక్టర్లతో రైతుల నిరీక్షణ ధర్నా కు దారి తీసింది. రోడ్డుకు ఇరువైపులా భారీగా కిలోమీటర్ల మేర  మొక్కజొన్న ట్రాక్టర్లు, లారీలు నిలిచిపోయాయి. ఒక గోదాం నిండిందని మరొక గోదాంకు పంపించారని, ఆ గోదాంలో కూడా నిండుతుందని.. మా పరిస్థితి ఏంటని అన్నదాతలు  ప్రశ్నిస్తున్నారు.  రైతుల అందోళనతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. తిండి తిప్పలు లేకుండా పడిగాపులు కాస్తున్నామంటున్నారు  రైతులు. కొనుగోళ్లు వెంటనే పూర్తిచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# కాక్రోచ్ జనతా పార్టీ హిస్టరీ తెలుసా

న్యూఢిల్లీ, మే 24, (న్యూస్ పల్స్) దశ రాజకీయాలను మారుస్తాం.. అవినీతి లేని పరిపాలన అందిస్తాం.. యువత నుంచి మొదలు పెడితే వృద్ధుల వరకు మెరుగైన పరిపాలన అందిస్తాం.. ఇలా సంచలన హామీలతో ఆన్లైన్లో ఏర్పాటు అయింది కాక్రోచ్ జనతా పార్టీ. ఈ పార్టీ ఇప్పటికే ఇన్స్టాగ్రామ్ లో చాలామంది ఫాలోవర్స్ ను పొందింది.. సంచలన ప్రకటనలతో ఇంకా ఇంకా సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడిగా అభిజిత్ కొనసాగుతున్నారు. ఈయన అమెరికాలో చదువుతున్నారు. కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడిగా ఈయన సంచలన విషయాలను ఎప్పటికప్పుడు వెల్లడిస్తున్నారు. దేశ రాజకీయాలను మారుస్తామని, ప్రజలు తమకు సహకరించాలని కోరుతున్నారు. ఎక్కడో అమెరికాలో ఉంటూ.. ఇటువంటి ప్రకటనలు చేస్తున్న అభిజిత్ మీద కొంతమంది విమర్శలు చేస్తుండగా.. మరికొందరు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అభిజిత్ ఇప్పుడు దేశ రాజకీయాలలో ఒక సంచలన వ్యక్తిగా మారిపోయారు. జనరేషన్ జెడ్ ఉద్యమాన్ని తీసుకురావాలని కోరుతున్న ఈయన.. గతంలో ఆమ్ ఆద్మీ పార్టీకి పని చేశారు. ఇప్పుడు ఈయన బోస్టన్ లో చదువుకుంటున్నారు. అక్కడి నుంచే కాక్రోజ్ జనతా పార్టీ వ్యవహారాలను నడుపుతున్నారు. సోషల్ మీడియాలో సంచలన సృష్టిస్తున్న అభిజిత్ కు ఇప్పుడు ఒక్కసారిగా దిమ్మ తిరిగిపోయింది. ఆయన ఇన్స్టాగ్రామ్ అకౌంట్ హ్యాక్ అయినట్టు తెలుస్తోంది. దాన్ని రికవరీ చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. దానికి సంబంధించిన స్క్రీన్ షాట్లను కూడా ఆయన ఎక్స్ లో పోస్ట్ చేశారు. అయితే ఇప్పుడు పార్టీకి సంబంధించిన సోషల్ మీడియా ఫ్లాట్ఫామ్ మీద ఆయనకు యాక్సిస్ లేకుండా పోయింది. ఒకవేళ ఎవరైనా పోస్టులు చేస్తే.. వాటిని అధికారిక ప్రకటనలుగా భావించవద్దని అభిజిత్ వెల్లడించారు. మనదేశంలో సోషల్ మీడియాలో రకరకాల వ్యక్తులు పుట్టుకొస్తుంటారు. కొంతమంది సెలబ్రిటీలు అవుతుంటారు. వారిని చాలామంది ఫాలో అవుతుంటారు. అలా అయినంత మాత్రాన వారేమీ దేశ పరిపాలకులు కాలేరు. మహా అయితే సెలబ్రిటీల హోదా అనుభవిస్తారు. డబ్బు కూడా సంపాదిస్తారు. అంతవరకే వారి స్థాయి ఆగిపోతుంది. అంతకుమించి ఊహించుకుంటే మాత్రం మొదటికే మోసం వస్తుంది. ఇప్పుడు అభిజిత్ విషయంలో కూడా అదే జరుగుతుందని విశ్లేషకులు అంటున్నారు. సోషల్ మీడియాలో ఒక పార్టీ ఏర్పడినంత మాత్రాన అది దేశాన్ని పరిపాలిస్తుందని ఎలా అనుకుంటున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అనవసరంగా హడావిడి తప్ప ఉపయోగం లేదని వారు స్పష్టం చేస్తున్నారు.

# వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హతమార్చిన భార్య

## ప్రియుడితో కలిసి హత్య చేసి, జేసీబీ సహాయంతో మృతదేహం పూడ్చివేత



సంగారెడ్డి వివాహేతర సంబంధానికి అడ్డుగా వున్నాడని భర్తను భార్యే హతమార్చింది. పైగా ప్రియుడితో కలిసి మృతదేహాన్ని జేసీబీ సహాయంతో పూడ్చివేసింది. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం గంగాపూర్ గ్రామంలో నివసిస్తూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కల్పన నర్సుగా పని చేస్తోంది. కొన్ని నెలలుగా ఎల్గోయి గైని పండరి అలియాస్ చింటూ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుని, అడ్డుగా ఉన్నాడని ఈ నెల 16వ తేదీన భర్త ముత్యంరెడ్డిని హతమార్చింది. చనిపోయిన తన సోదరుడికి సమాధి కట్టిస్తామని చెప్పి జేసీబీ సహాయంతో గ్రామ శివారులోని తన పొలంలో గుంత తవ్వించి, భర్త మృతదేహాన్ని పూడ్చిపెట్టింది. తరువాత ఈ నెల 18వ తేదీన భర్త కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది నిందితురాలు. విచారణ క్రమంలో అనుమానం వచ్చి నిలదీయగా, తన ప్రియుడితో కలిసి తానే ముత్యం రెడ్డిని హతమార్చినట్లు అంగీకరించింది. దీంతో 9 రోజుల తరువాత పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి, నిందితులిద్దరిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

# పోటెత్తుతున్న వాటర్ ట్యాంకర్లు..

హైదరాబాద్, మే 25, హైదరాబాద్ నగరంలో ఎండల తీవ్రత పెరగడం, భూగర్భ జలాలు అడుగంటడంతో తాగునీటి కొరత తీవ్రమవుతోంది. దీంతో జలమండలి వాటర్ ట్యాంకర్లకు డిమాండ్ భారీగా పెరిగింది. మే నెల మొదటి 20 రోజుల్లోనే నగరంలో సుమారు 2.60 లక్షల ట్యాంకర్ల నీటిని సరఫరా చేసినట్లు జలమండలి అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం వారం రోజులుగా రోజుకు సగటున 12 వేలకు పైగా ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు.

సాధారణంగా ప్రతి ఏడూ ఏప్రిల్ నెలలో ట్యాంకర్లకు ఎక్కువ డిమాండ్ ఉండి, మే నెల వచ్చేసరికి కాస్త తగ్గుముఖం పట్టేది. గత రెండేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ, ఈ సంవత్సరం మాత్రం భిన్నంగా మారింది. ఏప్రిల్ కంటే మే నెలలోనే ట్యాంకర్ల కోసం బుకింగ్‌లు పోటెత్తుతున్నాయి.

గత సంవత్సరం మే నెల మొత్తం మీద కేవలం 1.69 లక్షల ట్యాంకర్ల డిమాండ్ మాత్రమే ఉండగా, ఈసారి మే 20వ తేదీ నాటికే ఆ సంఖ్య 2.60 లక్షలకు చేరింది. రాబోయే రోజుల్లో వర్షాలు పడేవరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. భవిష్యత్తులో నీటి సరఫరాలో మరిన్ని ఇబ్బందులు వస్తాయేమోననే ఆందోళనతో నగరవాసులు పెట్రోల్ కొరత ఏర్పడినప్పుడు నిల్వ చేసుకునే విధంగా, ముందస్తుగా ట్యాంకర్లను బుక్ చేసుకుంటున్నారు. అవసరం లేకపోయినా ముందే ట్యాంకర్లను తెప్పించుకుని నిల్వ చేసుకుంటుండటంతో సరఫరా వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. దీనివల్ల నిజంగా నీటి అవసరం అత్యవసరంగా ఉన్నవారికి సకాలంలో ట్యాంకర్లు అందక ఇబ్బందులు పడుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఒత్తిడిని అధిగమించడానికి, ట్యాంకర్ బుక్ చేసిన 24 గంటల్లోనే సరఫరా చేసేలా జలమండలి ప్రత్యేక చర్యలు చేపట్టింది. హైదరాబాద్ నగరంలో గడిచిన మూడేళ్ల కాలంలో మే నెల మొదటి 20 రోజుల్లో సరఫరా చేసిన వాటర్ ట్యాంకర్ల గణాంకాలను పరిశీలిస్తే డిమాండ్ ఏ స్థాయిలో పెరిగిందో స్పష్టమవుతోంది. 2024 మే 20వ తేదీ నాటికి నగరంలో 1,18,191 ట్యాంకర్ల నీటిని సరఫరా చేయగా, 2025 నాటికి ఆ సంఖ్య 1,69,347 ట్యాంకర్లకు పెరిగింది. ఇక ఈ సంవత్సరం (2026) మే నెలలో ఎండల తీవ్రత తీవ్రరూపం దాల్చడంతో, మే 20 నాటికే రికార్డు స్థాయిలో ఏకంగా 2,59,809 ట్యాంకర్ల నీటిని జలమండలి సరఫరా చేయాల్సి వచ్చింది.

గత రెండేళ్లతో పోలిస్తే ఈ ఏడాది నీటి కొరత, ట్యాంకర్ల బుకింగ్‌లు ఆల్‌టైమ్ హై రికార్డును నమోదు చేశాయి.

# డ్యామేజ్ కంట్రోల్ లో జగన్

విజయవాడ, మే 24, ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామం ఒకటి చోటుచేసుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గొడ్డలి పార్టీగా టిడిపి చెప్తోంది. ఒక పద్ధతి ప్రకారం ప్రజల్లోకి తీసుకెళ్తోంది. అయితే ఇది పొలిటికల్ గా డ్యామేజ్ చేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన చెందుతోంది.. అందుకే జగన్మోహన్ రెడ్డి మొన్న ప్రెస్మీట్లో ఎవరిది గొడ్డలి పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. గొడ్డలి పార్టీతో పాటుగాగన్ కల్చర్ అనేది తెలుగుదేశం పార్టీ పేటెంట్ అంటూ మాట్లాడారు.

ఎవరి హయాంలో బాబాయ్ హత్య జరిగిందో చెప్పాలని సవాల్ చేశారు. అంతకుముందు మాజీమంత్రి విడదల రజిని సైతం ఎవరిది గొడ్డలి పార్టీ అంటూ ప్రశ్నించారు. తమను అనవసరంగా అలా అనవద్దని కూడా హెచ్చరించారు. అయితే ఒక పద్ధతి ప్రకారం టిడిపి నాయకత్వం గొడ్డలిని హైలెట్ చేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని పిలిచే కంటే గొడ్డలి పార్టీగా ఎలివేట్ అయ్యేలా చేసింది. అయితే ఆ డ్యామేజ్ కంట్రోల్ లో భాగంగా జగన్మోహన్ రెడ్డి సైతం రంగంలోకి దిగారు. వివరణ ఇచ్చే ప్రయత్నంలో భాగంగా టిడిపి పై ఎదురుదాడికి దిగారువైయస్ వివేకానంద రెడ్డి హత్య అనేది వచ్చే ఎన్నికల్లో కూడా సజీవంగా నిలుస్తుంది అనేది బహిరంగ రహస్యం. 2019 మార్చి 15న దారుణ హత్యకు గురయ్యారు వివేకానంద రెడ్డి. తొలుత గుండెపోటుగా చిత్రీకరించారు వాళ్లే. కాదు కాదు గొడ్డలితో నరికి చంపారు అన్నది వాళ్లే.

జగన్మోహన్ రెడ్డి నోటి నుంచి గొడ్డలి అనే మాట పదే పదే వచ్చింది. అయితే ఆ తర్వాత కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం.. సొంత కుటుంబ సభ్యులే హత్య చేశారని ఆరోపణలు రావడం.. నిందితులను జగన్మోహన్ రెడ్డి వెనుకేసుకొస్తున్నారని సొంత కుటుంబ సభ్యులు ఆరోపించడం వంటివి ఈ కేసులో హైలైట్ అయ్యాయి. సిబిఐ విచారణను సైతం అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించలేదు కదా.. దర్యాప్తు పై సైతం ప్రభావం చూపిందని ఆరోపణలు వచ్చాయి. వివేకానంద రెడ్డి హత్య అంశం మొన్నటి ఎన్నికల్లో విపరీతమైన ప్రభావం చూపింది. అందుకే ఈ అంశాన్ని సజీవంగా ఉంచి జగన్మోహన్ రెడ్డిని ఇరుకున పెట్టాలని టిడిపి భావిస్తుంది. గొడ్డలి పార్టీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చూపే ప్రయత్నం చేస్తోంది టిడిపి. అయితే తమది గొడ్డలి పార్టీ ఎలా అని జగన్మోహన్ రెడ్డి ప్రశ్నించడం విశేషం. వివేకానంద రెడ్డి హత్య జరిగింది టిడిపి సమయంలోనని.. ఆయనను హత్య చేసిన ప్రధాన నిందితుడు ఇప్పుడు టిడిపితో కలిసి పని చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు జగన్ మోహన్ రెడ్డి. అయితే చనిపోయింది స్వయానా తన బాబాయ్. కచ్చితంగా నిందితులను శిక్షించాల్సింది ఆయనే. కానీ ఐదు సంవత్సరాలు అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి మాత్రం వివేకా హత్య కేసులో సీరియస్ గా దృష్టి పెట్టినట్టు లేదన్న విమర్శలు వచ్చాయి. పైగా నిందితులను కాపాడారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే గొడ్డలి పార్టీ అనే ముద్ర బలంగా వెళ్తోంది ఆ పార్టీపై.

# మహేష్ గౌడ్ కు పొగపెడుతున్నారా...

హైదరాబాద్, మే 25, ఏం జరిగిందో తెలియదు. ఏం జరుగుతుందో కూడా తెలియదు. కాకపోతే మాడు వాసన వస్తోంది. దీనికి బాధ్యులు ఎవరు అనే ప్రశ్న ఎదురైనప్పుడు.. ఎవరు కూడా తమకేం తెలియదు అన్నట్టుగా మొహాలు పెడుతున్నారు.. కానీ ఇలా పార్టీ ప్రజల్లో పరువు పోగొట్టుకుంటుంటే.. ఆ తదుపరి ఏం జరుగుతుందనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్నది ఇదే.ఆ మీడియా ఛానల్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన అనుకూలమైన వార్తలు.. ప్రభుత్వానికి సంబంధించిన అడుకూలమైన కథనాలను అది ప్రసారం చేస్తూ ఉంటుంది. అటువంటి చానల్లో ఉన్నట్టుండి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు వ్యతిరేకంగా కథనాలు ప్రసారమవుతున్నాయి. ఇది ఒక రకంగా ఆశ్చర్యాన్ని కలిగించింది. అసలు మహేష్ కుమార్ గౌడ్ కు పొమ్మనలేక పగబెడుతున్నారా అని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.. ప్రతిష్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత మహేష్ కుమార్ గౌడ్ క్యాడర్ కు దగ్గరగా ఉండటం లేదు.. ప్రభుత్వ పథకాలను ఆయన ప్రచారం చేయడం లేదు. విదేశాలలో ఎక్కువ సమయం ఉంటున్నారు. పార్టీకి సంబంధించిన సామాజిక మాధ్యమాల విభాగాలను కూడా అంతగా శక్తివంతం చేయలేదు. దీంతో భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా రెచ్చిపోతుంది. కొన్ని సందర్భాలలో ప్రభుత్వాన్ని తీవ్రమైన ఇరకాటంలో పెడుతోంది. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇలా ఉంటే.. మహేష్ కుమార్ గౌడ్ పెద్దగా పట్టించుకోవడంలేదని ఆ చానల్లో వరుసగా కథనాలు ప్రసారం అయ్యాయి.ఆ చానల్ యాజమాన్యంలో కొంతమంది వ్యక్తులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత దగ్గర మిత్రులని తెలుస్తోంది. ఇటీవల మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆ ఛానల్ యాజమాన్యానికి సంబంధించిన దగ్గర వ్యక్తికి ఇవ్వలేదని.. అందువల్లే మహేష్ కుమార్ గౌడ్ మీద ఈ స్థాయిలో నెగిటివ్ వార్తలు ప్రసారం చేస్తున్నారనే వాదనలు లేకపోలేదు. అయితే మహేష్ కుమార్ గౌడ్ ఆ చానల్ తనపై ప్రసారం చేసిన వ్యతిరేక కథనాల పట్ల స్పందించారు. మీడియా మీద గౌరవం ఉంది కాబట్టి తాను ఏమీ అనలేకపోతున్నారని.. కాలమే అన్నిటికి సమాధానం చెబుతుందని ఆయన ప్రకటించారు.ఆ చానల్ ప్రసారం చేసిన కథనాన్ని కాస్త పక్కన పెడితే మహేష్ కుమార్ గౌడ్ టీపిసిసి ప్రెసిడెంట్ అవ్వడానికి ముఖ్య కారకుల్లో రేవంత్ రెడ్డి కూడా. పైగా ఇటీవల ఆయన 2034 వరకు కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని ప్రకటించారు. ఈ నేపథ్యంలో మహేష్ కుమార్ గౌడ్ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీ ముఖ్యమంత్రి అవతారని అన్నారు. రేవంత్ రెడ్డి ఆ ప్రకటన చేసిన తర్వాత.. మహేష్ కుమార్ గౌడ్ బీసీ ముఖ్యమంత్రి అవుతారని ప్రకటించడం సీఎం రేవంత్ రెడ్డికి నచ్చలేదని తెలుస్తోంది. పైగా కాంగ్రెస్ పార్టీలో మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఒక వర్గంగా.. రేవంత్ రెడ్డి మరొక వర్గం గా ఉన్నారని ప్రచారం జరుగుతుంది. అయితే మహేష్ కుమార్ గౌడ్ మీద ఇలాంటి కథనం ప్రసారం కావడం పట్ల కాంగ్రెస్లో ఉన్న అంతర్గత పోరు మరొకసారి బయటపడింది.

కాంగ్రెస్ పార్టీ దక్షిణ భారత దేశంలో మూడు రాష్ట్రాలలో అధికారంలో ఉంది.. తమిళనాడులో అధికార భాగస్వామి పార్టీగా ఉంది.. అయితే కర్ణాటకలో అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణనే కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకంగా ఉంది. ఎందుకంటే ఇక్కడ నాయకులు అధిష్టానానికి ఇప్పుడు బలమైన మద్దతు ఇస్తున్నారు. అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అంతర్గత పోరుతో అసలుకే మోసం తెచ్చుకునే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# కొత్త పీసీసీ ఛీఫ్ గా పద్మావతి..?

నల్గొండ, మే 25, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై చూపిస్తున్న శ్రద్ధ, సంస్థాగత బలోపేతంపై చూపించలేదనే విమర్శలు ఉన్నాయి. టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించి దాదాపు ఏడాదిన్నర గడిచింది. అయినా ఇప్పటివరకు పూర్తి స్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటించలేదు.

కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, అన్నింటికీ మించి కీలకమైన వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం వాయిదా పడుతూ వస్తోంది. అయితే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రతిష్ఠంభనకు తెరదించేందుకు అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసిందిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో గాంధీభవన్ వేదికగా ఈ నియామకాలపై తుది నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ కమిటీ కసరత్తులో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ప్రధానమైన పేరు.. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్. వాస్తవానికి ఆమె కేబినెట్ హోదాతో కూడిన కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఆశించినట్లు గాంధీభవన్ వర్గాల్లో టాక్ నడిచింది. అయితే, ఇప్పటికే ఆమె భర్త ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో కీలకమైన నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రిగా కొనసాగుతున్నారు. ఒకే ఇంటికి రెండు కేబినెట్ ర్యాంక్ పదవులు ఇస్తే పార్టీలోనే కాకుండా, ప్రజల్లోనూ ప్రతికూల చర్చకు దారితీస్తుందని అధిష్ఠానం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఆమెకు ప్రభుత్వ పదవి కాకుండా, పార్టీలో అత్యంత కీలకమైన వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని పెద్దలు వ్యూహం రచించారు. పద్మావతి రెడ్డికి ఈ పదవి ఇవ్వడం వెనుక అధిష్ఠానం అనేక సామాజిక, రాజకీయ లెక్కలను వేస్తోంది. పార్టీ కమిటీల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలనే రాహుల్ గాంధీ సంకల్పానికి ఇది అద్దం పడుతుంది. రెడ్డి సామాజికవర్గానికి చెందిన సీనియర్ మహిళా నాయకురాలిగా పద్మావతికి ఈ పదవి ఇవ్వడం ద్వారా ఆ కోటాను కూడా భర్తీ చేసినట్లవుతుంది. ఒకే ఒక నియామకంతో అటు మహిళా కోటా, ఇటు రెడ్డి సామాజిక సమీకరణం.. రెండింటినీ బ్యాలెన్స్ చేయవచ్చనేది కాంగ్రెస్ పెద్దల ఆలోచన. టీపీసీసీలో మొత్తం నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లకు అవకాశం ఉంది. పద్మావతి నియామకంతో ఒక స్థానం భర్తీ అయితే, మిగిలిన మూడు స్థానాల కోసం గాంధీభవన్‌లో తీవ్రమైన చర్చ నడుస్తోంది. సామాజిక న్యాయం అనే సూత్రం ఆధారంగా ఈ మిగిలిన మూడు స్థానాలను కేటాయించాలని ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ పట్టుబడుతున్నారు.

ఒక స్థానాన్ని మహిళ, రెడ్డి కోటాలో ఉత్తమ్ పద్మావతికి ఇస్తే.. రెండో స్థానాన్ని వెనుకబడిన తరగతులకు ఇచ్చే అవకాశం ఉంది. మూడో స్థాన్ని ఎస్సీ, నాలుగో స్థానాన్ని ఎస్టీలతో భర్తీ చేయవచ్చు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా, బలమైన సంస్థాగత నెట్‌వర్క్ ఉంటేనే క్షేత్రస్థాయిలో విజయం సాధ్యమని అధిష్ఠానం గుర్తించింది. ఈ కమిటీల భర్తీ ద్వారా అటు అసంతృప్త నాయకులను బుజ్జగించడం, ఇటు ఎన్నికల సమరానికి క్యాడర్‌ను సమాయత్తం చేయడం కాంగ్రెస్ ముందున్న ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

# పుష్కరాల పనులను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

రాజమండ్రి రాజమహేంద్రవరం పుష్కరాల ఘాట్ నుంచి గోదావరిలో పడవ మీదుగా పుష్కరాల పనులు, గోదావరి తీర ప్రాంతం కాలుష్యం తదితర అంశాలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిశీలించారు. "కాలుష్యరహిత గోదావరి" అనే లక్ష్యంతో గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకమైన రీతిలో నిర్వహించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోందని, దీనికి అనుగుణంగా ప్రత్యేక ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు. × నల్లా ఛానెల్ కాలుష్యం, ఛానల్ నుంచి గోదావరిలోకి నేరుగా కలుస్తున్న కాలుష్యకారక వ్యర్థాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న ఉపముఖ్యమంత్రి, గోదావరి పేపర్ మిల్ వ్యర్థ జలాలు ఎక్కడ శుద్ధి చేస్తున్నారని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ శ్రీకృష్ణయ్య ని ప్రశ్నించి వివరాలు అడిగారు. నల్లా ఛానల్ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ పరిస్థితిని స్వయంగా పరిశీలించిన పవన్ కళ్యాణ్, రోజువారి వ్యర్థాలను ఎలా వేరు చేస్తున్నారని వచ్చే మురికి నీటిని ఎలా శుద్ధి చేస్తున్నారని, శాస్త్రీయ పద్ధతిని అనుసరిస్తున్నారా అని ఆరా తీసారు.× నల్లా ఛానల్ ద్వారా రోజువారి ఎన్ని మిలియన్ లీటర్ల మురుగునీరు గోదావరిలోకి నేరుగా వస్తోంది, దీనిలో ఎంత భాగం నీరు శుద్ధి అవుతోంది అన్న విషయంపై ఆరా తీసారు. × రోజువారి సుమారు 55 ఎం.ఎల్.డి. ల మేర మురుగు నీరు రాజమహేంద్రవరంలో గృహాల నుంచి విడుదల అవుతోందనీ, దీనిలో కేవలం 15 శాతం మేర మాత్రమే సీవరేజ్ ప్లాంట్ల ద్వారా నీరు శుద్ధి అవుతోంది అని అధికారులు వివరించారు. కేంద్రం ద్వారా వచ్చే నిధులను పారదర్శకంగా వినియోగించుకోవాలని, మురుగు నీటిని పూర్తిస్థాయిలో శుద్ధి చేసిన తర్వాత గోదావరిలోకి వదిలేలా చూడాలని అయన సూచించారు. × గోదావరి పుష్కరాల పనులు జరుగుతున్న తీరును ఉప ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి వివరించారు

ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, , రాజమండ్రి నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 11 లక్షల మంది ఉద్యోగాలు

# .3.6 లక్షల కోట్లఐటీ ఎగుమతులు

హైదరాబాద్, మే 25, హైదరాబాద్ ఐటీ రంగానికి తిరుగులేదని మరోసారి నిరూపితమైంది! మన భాగ్యనగరం సరికొత్త రికార్డుల వైపు దూసుకుపోతోంది. కొత్త కంపెనీలు, గ్లోబల్ సెంటర్ల రాకతో ఈ ఏడాది చివరికల్లా ఇక్కడి ఐటీ ఉద్యోగుల సంఖ్య ఏకంగా 11 లక్షలకు చేరబోతోందని ఐటీ శాఖ అంచనా వేస్తోంది. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాల వేటలో ఉన్నవారికి, హైదరాబాద్ గ్రోత్‌ను చూస్తున్నవారికి ఇది నిజంగా సూపర్ గుడ్ న్యూస్.

ఈ ఐటీ జోరు మున్ముందు ఎలా ఉండబోతోందో ఇప్పుడు చూద్దాం ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం చూస్తే, గతేడాది డిసెంబర్ నాటికే హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగుల సంఖ్య దాదాపు 10.2 లక్షల వరకు ఉంది. ఇక అంటే ఇప్పటికే మన సిటీలో ఒక భారీ ఐటీ సైన్యం కొలువుదీరి ఉందన్నమాట. ఇప్పుడు ఆ నెంబర్ మరింత పెరిగి 11 లక్షల మార్కును తాకడానికి రెడీ అవుతోంది. ఉద్యోగాలు పెరగడానికి కారణం ఏంటి?: హైదరాబాద్‌కు క్యూ కడుతున్న కొత్త ఇంటర్నేషనల్ కంపెనీలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఈ భారీ వృద్ధికి ముఖ్య కారణం. ఇక్కడి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టాలెంట్ పూల్ ఆకట్టుకోవడంతో గ్లోబల్ కంపెనీలు తమ కార్యాలయాలను ఇక్కడే స్థాపించేందుకు ముందుకు వస్తున్నాయి. దీంతో స్థానిక ప్రతిభకు విస్తృతమైన అవకాశాలు లభిస్తున్నాయి. ఎగుమతుల్లోనూ రికార్డుల వేట: ఉద్యోగాలే కాదు, ఆదాయం పరంగా కూడా హైదరాబాద్ ఐటీ రేంజ్ మారిపోయింది.

ఇక ఆర్థిక సంవత్సరంలో మన రాష్ట్రం నుంచి జరిగిన ఐటీ ఎగుమతుల విలువ అక్షరాలా రూ.3.13 లక్షల కోట్లు. ఇక ఈసారి ఆ రికార్డును బ్రేక్ చేస్తూ.. ఐటీ ఎగుమతులు ఏకంగా రూ.3.6 లక్షల కోట్లకు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. మొత్తానికి చూస్తే, ఐటీ హబ్‌గా హైదరాబాద్ ఇప్పట్లో తగ్గేదేలే అంటోంది. ఇక 11 లక్షల మంది ఉద్యోగులు, రూ.3.6 లక్షల కోట్ల ఎగుమతుల లక్ష్యంతో సిటీ గ్లోబల్ మ్యాప్‌లో మరింత స్ట్రాంగ్‌గా నిలబడబోతోంది. ఇక ఈ గ్రోత్ ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుతమైన అవకాశాలు మన యువత సొంతం కావడం ఖాయం.

# డిస్ట్రిబ్యూటర్స్ , ఎగ్జిబిటర్స్

హైదరాబాద్, మే 25, రూ. 350 కోట్లు ఖర్చుపెట్టి 'పెద్ది' నిర్మించామని, డిస్ట్రిబ్యూటర్స్ లబ ఎగ్జిబిటర్స్ ఇష్యూలో తమ సినిమాను బలి చేయవద్దు అంటూ నిర్మాత వెంకట సతీష్ కిలారు చేసిన రిక్వెస్ట్ పని చేయలేదు. ఈ రోజుకూ 'పెద్ది' పంచాయితీ తెగలేదు. 'రెంటల్ సిస్టమ్ వద్దు... పర్సెంటేజ్ మాత్రమే ముద్దు' అంటూ మరోసారి తెలంగాణ ఎగ్జిబిటర్లు స్పష్టం చేశారు. దాంతో సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళితే...మెగా హీరోల సినిమాలను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని... అప్పుడు 'హరిహర వీరమల్లు' విడుదల సమయంలో, ఇప్పుడు 'పెద్ది' విడుదలకు ముందు తమ డిమాండ్స్ నెరవేర్చాలని ఎగ్జిబిటర్లు అల్టిమేటం ఇవ్వడం ఏమిటని తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలోనూ కొందరు వ్యాఖ్యానించారు. సింగిల్ స్క్రీన్ ఎగ్జిబిటర్లు పర్సెంటేజ్ కోరుతూ చేసిన డిమాండ్ మీద తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేతృత్వంలో ఎగ్జిబిటర్లు, నిర్మాతల మధ్య మీటింగ్ కూడా జరిగింది. ఆ తర్వాత 'పెద్ది' విడుదల విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదు అంటూ దిల్ రాజు మీడియాకు తెలిపారు. మర్నాడు 'పెద్ది' విడుదలకు ఇప్పటి వరకు అనుసరిస్తున్న పద్ధతిలో వెళతామని ఫిల్మ్ ఛాంబర్ నుంచి లెటర్ రాగా... ఆ తర్వాత తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా సునీల్ నారంగ్ రాజీనామా చేశారు. దాంతో లుకలుకలు బయటపడ్డాయి. ఇప్పుడు మరోసారి ఎగ్జిబిటర్లు తమ వైఖరి స్పష్టం చేశారు. ఏపీలో 'పెద్ది' సినిమాకు టికెట్ రేట్లు పెంచినా తాము పెంచబోయేది లేదని తెలంగాణ ఎగ్జిబిటర్లు కొంత మంది ప్రెస్ మీట్ నిర్వహించారు. టికెట్ రేట్లు పెంచి ప్రేక్షకుల మీద భారం వేయవద్దని కోరారు. అంతే కాదు... తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓ లేఖ రాస్తున్నట్టు తెలిపారు. "అప్పుడు 'హరిహర వీరమల్లు' సమయంలో ఈ మాట చెబితే ఇబ్బంది అన్నారని వెనక్కి తగ్గాం. ఇప్పుడు మూడు వారాల సమయం కోరుతున్నారు. ఇది కరెక్ట్ కాదు. మాకు 'పెద్ది' సినిమా నుంచి పర్సెంటేజ్ సిస్టమ్ కావాలి" అని ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ నుంచి విజయేందర్ చెప్పారు. పెద్ది సినిమా అయినా, ఏ సినిమా అయినా సరే తమది ఒకటే నిర్ణయం అని మరొకరు అన్నారు. ఇప్పుడు 'పెద్ది' సినిమా నిర్మాత ఏం చేస్తారో చూడాలి. ఓ విధంగా ఆయన్ను టెన్షన్ పెట్టే వ్యవహారమే ఇది.

# అన్నదాత సమస్యలు పట్టవా ఆర్డీవో

సిద్దిపేట అకాల వర్షాలు కురిస్తే ఎవరు బాధ్యత వహిస్తారుఎక్కడికక్కడ ఆందోళనలు జరుగుతున్నా ఎందుకు పట్టింపు లేదు.మీ ఉన్నతాధికారులు సైతం ఫోన్లు లిఫ్ట్ చేయట్లేదు,మీరైనా కేంద్రాల వద్దకు వెళ్లి రైతుల సమస్యలను వినండి43 కిలోలు తూకం వేసి రైతుల పొట్టగొడుతున్నారు.మిల్లర్లతోనే మాట్లాడుకోవాలని జిల్లా అధికారులు సూచించడం ఎంతవరకు న్యాయంతెల్లవారుజాము నుండి 18 గ్రామాల రైతులు నాకు ఫోన్ చేశారు.సింగిల్ విండో సొసైటీల చైర్మన్లు అనేక సమస్యలు నా దృష్టికి తెచ్చారు. రైతుల సమస్యలపై సిద్దిపేట ఆర్డీవో సదానందంతో మాట్లాడిన హరీష్ రావు .అధికారులతో సమన్వయం చేసుకొని రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సొసైటీల చైర్మన్ లకు సూచించిన హరీష్ రావు సూచించారు.43 కిలోల ధాన్యం తూకంతో రైతుల పొట్ట కొడుతున్నారని, రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్న అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ విషయంపై సోమవారం సిద్దిపేట ఆర్డీవో సదానందం కు హరీష్ రావు ఫోన్ చేశారు. ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసినప్పటికీ స్పందించడం లేదని, అందుకే రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఆర్డీవో కు సూచించారు. మిట్టపల్లి, నంగునూరు గ్రామాల్లో రైతులు రాస్తారోకో చేస్తున్నారని తెలిపారు. నంగునూరు, చిన్నకోడూరు, నారాయణరావుపేట, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్ మండలాలకు సంబంధించి దాదాపు 18 గ్రామాల రైతులు తనకు ఫోన్ చేసి బాధపడ్డారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. రైతులు ఎవరికి ఫోన్ చేసినా స్పందించడం లేదని, అకాల వర్షాలు కురిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజురోజుకు రైతుల బాధలు వర్ణనాతీతంగా మారడంతో సింగిల్ విండో సొసైటీల చైర్మన్లు తన వద్దకు వచ్చారని, సమస్యలు తీవ్రం కావడంతో వారు కూడా చేసేదేమీ లేక వారి బాధలు తనతో మొరపెట్టుకున్నారని ఆర్డీవోకు వివరించారు. 43 కిలోల తూకం వేస్తున్నారని డిఎస్ఓ దృష్టికి తీసుకెళ్తే రైతులని మిల్లర్లతో మాట్లాడుకోవాలని చెప్పడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఒక అధికారిగా బాధ్యత రాహిత్యంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఏ ఏ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయో ఆ గ్రామాల జాబితాను ఆర్డీవోకు తెలిపారు. మళ్లీ సమస్యలు ఉత్పన్నం కాకుండా పర్యవేక్షించాలని సూచించారు.

# పెట్రోల్, డీజిల్ ధరలతో ప్రజల నడ్డి విరుస్తూ

# రైతులకు భరోసా అంటూ,బీజేపీ మోసపూరిత

# యాత్రలు చేస్తోంది మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ, ప్రజల అసలు సమస్యల నుండి దృష్టి మళ్లించేందుకు రైతు ఘోస, బీజేపీ భరోసా, పేరుతో బస్సు యాత్రలు చేపట్టడం పూర్తిగా రాజకీయ డ్రామా. నిజంగా తెలంగాణ రైతులపై ప్రేమ ఉంటే ముందుగా పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.రోజురోజుకు పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావంతో రైతులపై సాగు వ్యయం భారీగా పెరిగింది. ట్రాక్టర్లు, మోటార్లు, రవాణా ఖర్చులు అన్నీ పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ రైతు సంక్షేమం గురించి మాట్లాడుతున్న బీజేపీ నేతలు ఈ అంశంపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదుతెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడంలో కూడా కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. కొనుగోలు చేసిన ధాన్యంలో బాయిల్డ్ రైస్ సాంక్షన్ చేయడంలో, లేవీ రైస్‌కు అనుమతులు ఇవ్వడంలో కేంద్రం సహకరించడం లేదుతెలంగాణ ప్రభుత్వం మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పదేపదే కోరినా కేంద్రం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోంది.కేంద్ర ప్రభుత్వం కేవలం 53.73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు మాత్రమే అనుమతి ఇచ్చింది. కానీ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ముందుకు సాగుతోంది. అదనంగా పండిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినా కేంద్రం అనుమతి ఇవ్వలేదురాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది.రాష్ట్రవ్యాప్తంగా 8,575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం కొనుగోలు కేంద్రాల్లో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేగంగా యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేస్తున్నాం. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచాం. ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో 8,749 కోట్ల కనీస మద్దతు ధర చెల్లించింది.

# గ్రేటర్ లో బీజేపీ

# సింగిల్ ప్లేయర్ గేమ్

హైదరాబాద్, మే 25, హైదరాబాద్ రాజకీయాల్లో మళ్లీ "గ్రేటర్" డ్రామా షురూ అయింది. ఎప్పట్నుంచో ఊరిస్తున్న జీహెచ్ఎంసీ ఎన్నికల నగారా మోగకముందే భాగ్యనగర వీధుల్లో పొలిటికల్ హీట్ మామూలుగా లేదు. పార్టీలన్నీ ఇప్పటికే క్యాలిక్యులేటర్లు.. కులాల మ్యాపులు, వాట్సాప్ వార్‌రూమ్‌లు దుమ్ముదులిపి బయటకు తీశాయి.

అయితే ఈసారి అసలు ట్విస్ట్ ఏంటంటే... "మిత్రపక్షం" అనే పదానికి బీజేపీ సరికొత్త డెఫినిషన్ చెప్పబోతోందట.. నిన్నటిదాకా పక్కనే ఉండి మురిసిపోయిన జనసేనకు గట్టిగానే 'హ్యాండ్' ఇచ్చేలా ఉందనే టాక్ గట్టిగా వినిపిస్తోంది. 2020 గ్రేటర్ ఎన్నికల్లో ఊహించని రీతిలో దూసుకొచ్చిన బీజేపీ, అప్పటినుంచి హైదరాబాద్‌పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. "పాతబస్తీ నుంచి పటాన్‌చెరు వరకు కాషాయ జెండా" ఎగరేయాలనే కలతో ముందుకెళ్తోంది. ఇదే ఊపులో మొన్నటి అసెంబ్లీ.. నిన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా భాగ్యనగరంలో తన ఓటు బ్యాంక్‌ను గట్టిగానే పెంచుకుంది. దీంతో ఈసారి జీహెచ్ఎంసీలో ఏపీలో కలిసిన కూటమి బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి రచ్చ లేపుతాయని.. సీట్ల పంపకాలు కూడా జరిగిపోతాయని పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ తెగ ఆశపడ్డారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఒకే ఫ్రేమ్‌లో కనిపించగానే సోషల్ మీడియాలో "హైదరాబాద్‌లో కూటమి ప్రభంజనం" అంటూ పోస్టర్లు కూడా రెడీ అయిపోయాయి. కానీ బీజేపీ మైండ్ గేమ్ వేరేలా ఉంది. "ఆంధ్రాలో ఫ్రెండ్షిప్ ఓకే బ్రదర్... కానీ హైదరాబాద్ కార్పొరేషన్ మాత్రం మాదే!" అన్నట్టుగా లోపల స్క్రిప్ట్ మార్చేసిందట. తాజా పొలిటికల్ గుసగుసల ప్రకారం బీజేపీ ఈసారి జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 'సింగిల్ ప్లేయర్' గేమ్ ఆడాలని డిసైడ్ అయిందట.. ఎందుకంటే 2020 గ్రేటర్ ఎన్నికల్లో అప్పటికే అభ్యర్థులను ప్రకటించి.. ప్రచారానికి సిద్ధమైన జనసేన... బీజేపీ పెద్దల మాట కోసం లాస్ట్ మినిట్‌లో వెనక్కి తగ్గింది. "పెద్దన్న కోసం త్యాగం" మోడ్‌లో అప్పట్లో సైలెంట్ అయింది. కట్ చేస్తే, ఇప్పుడు ఆంధ్రాలో కూటమి సూపర్ హిట్ అయి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం రేంజ్‌కు వెళ్లడంతో హైదరాబాద్‌లోనూ తమకు కనీసం ఓ పాతిక, ముప్పై సీట్లయినా ఇస్తారని జనసైనికులు లెక్కలు వేసుకున్నారు. కానీ ఇక్కడే కమలనాథులు తమ పక్కా కమర్షియల్ లెక్కలు బయటకు తీశారు.తెలంగాణలో మా ఓటు... మా సీటు... మా కార్పొరేటర్.. ఇక్కడ వేరే పార్టీలకు స్పేస్ ఇస్తే మా సొంత క్యాడర్ గుస్సా అవుతుంది. పైగా ఓట్లు చీలిపోతే లాభపడేది కాంగ్రెస్, బీఆర్ఎస్సే" అని బీజేపీ ఇంటర్నల్ మీటింగ్స్‌లో తేల్చేసిందట. అంటే జనసేన పరిస్థితి ఇప్పుడు "వచ్చిన వాడిని పంపించలేక.. పోయిన వాడిని ఆపలేక" అన్నట్టుగా తయారైంది. పవన్ కళ్యాణ్ రూట్ మ్యాప్ ఏంటి..? ఇప్పుడు అసలు సిసలైన ప్రశ్న ఏమిటంటే... పవన్ కళ్యాణ్ ఈసారి కూడా "సర్దుకుపోదాం రా.. పెద్ద ల్యాండ్ స్కేప్‌లో ఆలోచించాలి" అంటూ సైలెంట్ అయిపోతారా? లేక "తెలంగాణలో జనసేన ఉనికి చాటాలంటే ఫైట్ తప్పదు బాస్!" అంటూ ఒంటరిగానే బరిలోకి దిగుతారా? అనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ జనసేన నిజంగానే ఒంటరిగా పోటీ చేస్తే ఫలితం ఎలా ఉంటుందో ఊహించడం కష్టమే.

ఎందుకంటే ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య త్రిముఖ పోరు నడుస్తోంది. ఈ ముగ్గురు ఉద్దండుల మధ్య జనసేనకు మైక్ దొరుకుతుందా? లేక కేవలం సోషల్ మీడియా పోస్టర్లకే పరిమితం అవుతుందా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఏదేమైనా గ్రేటర్ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ హైదరాబాద్ రాజకీయాలు థ్రిల్లర్ సినిమాను మించిపోయేలా ఉన్నాయి. ఇక మిగిలింది ఒక్కటే... "కూటమి ఉందా? లేదా? జనసేనకు బీజేపీ సారీ చెప్పిందా?" అన్న సస్పెన్స్‌కు అధికారికంగా ఎండ్ కార్డ్ పడటం.. చూద్దాం.. భాగ్యనగర బాద్‌షా ఎవరో...

# ప్రైవేట్ భాగస్వామ్యంతో తెలంగాణ టూరిజం

వరంగల్, మే 25, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా పర్యాటక ప్రాజెక్టులను వేగవంతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఎంపిక చేసిన పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి కోసం ప్రభుత్వం త్వరలో ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్(ఈఓఐ) ఆహ్వానిస్తుందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఎంపిక చేసిన ఏజెన్సీలకు ప్రాజెక్ట్ డిజైన్లు, అంచనా ప్రాజెక్ట్ నివేదికల ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని ఆయన అన్నారు.తెలంగాణను ప్రపంచ స్థాయిలో పోటీపడే పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి, పర్యాటకాన్ని ఆర్థిక వృద్ధికి ప్రధాన చోదక శక్తిగా నిలపడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కృష్ణారావు గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ లో జరిగిన 'డెస్టినేషన్ తెలంగాణ - రోడ్ అహెడ్' పర్యాటక సదస్సులో ప్రసంగిస్తూ అన్నారు. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, పర్యాటక పారిశ్రామికవేత్తలు పెట్టుబడులతో ముందుకు రావాలని మంత్రి జూపల్లి ఆహ్వానించారు. వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలతో కూడిన ప్రతిపాదనలను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, ఆలస్యం లేకుండా ఆమోదాలు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తక్కువగా వినియోగిస్తున్న ప్రభుత్వ ఆస్తులను పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల కోసం దీర్ఘకాలిక లీజుకు ఇవ్వవచ్చన్నారు. తద్వారా పర్యాటక మౌలిక సదుపాయాల అమలు సులభతరం అవుతుందని చెప్పారు. వృత్తిపరమైన నిర్వహణ సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు.వినూత్న, సృజనాత్మక పర్యాటక భావనలను తెలంగాణకు తీసుకురావాలని ప్రైవేట్ భాగస్వాములను మంత్రి జూపల్లి ప్రోత్సహించారు. కొన్ని ప్రాంతాలలో తాగునీరు, మరుగుదొడ్లు, వసతి, రెస్టారెంట్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు కొరవడ్డాయని చెప్పారు.

మొబైల్ గ్లాస్ హౌస్‌లు, పర్యావరణ పర్యాటక సౌకర్యాలు, కాన్వాస్ టెంట్లు, ఇతర సందర్శకులకు అనుకూలమైన సౌకర్యాలతో సహా ఆధునిక పర్యాటక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వంతో భాగస్వామ్యం కావాలని, ప్రైవేట్ పెట్టుబడిదారులకు, ఆతిథ్య నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు.

# వన్ ఫ్యామిలీ వన్ సెంటర్ ప్రెన్యూర్

# కార్యక్రమానికి హాజనయిన సీఎం చంద్రబాబు

విజయవాడలో వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రెన్యుర్ ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026 కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. సమ్మిట్ నిర్వహిస్తున్న అంబేద్కర్ కళావేదికను ప్రారంభించారు. 38 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్గా శంకుస్థాపన చేసారు. మెటా, అమెజాన్, జోహో లాంటి సంస్థలతో ఒప్పందాలు కుదిరాయి. ఆంధ్రప్రదేశ్లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,500 మందికి పైగా ఎంఎస్ఎంఈ రంగానికి చెందిన పారిశ్రామికవేత్తలు, పీఎం విశ్వకర్మ లబ్ధిదారులు, విధానకర్తలు, ఆర్థిక సంస్థలు సాంకేతిక నిపుణులు హాజరు అవుతున్నారు. రాష్ట్రంలో ప్లగ్-అండ్-ప్లే పారిశ్రామిక మౌలిక వసతులను కల్పించే లక్ష్యంతో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు అవుతున్నాయి. ఇప్పటికే మొదటి, రెండు దశల్లో 100 పారిశ్రామిక పార్కులకు శంకుస్థాపనతో పాటు కొన్ని ప్రారంభం అయ్యాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో కుప్పం, మంగళగిరి, పిఠాపురంలో గ్రామీణ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా రూట్యాగ్ స్మార్ట్ విలేజ్ సెంటర్ ఎక్స్టెన్షన్ కేంద్రాలను సీఎం ప్రారంభించారు. రూ.200 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 45 పారిశ్రామిక క్లస్టర్లలో ఉమ్మడి సౌకర్యాల కేంద్రాల ఏర్పాటుకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

## ఆలయాల అభివృద్ధి కూటమితోనే సాధ్యం

## బిజేపి జిల్లా మాజీ అద్యక్షుడు. కర్నాటి.ఎల్లారెడ్డి

బ్రహ్మంగారి మఠం ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలేనదని భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి అన్నారు. సోమవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర సోమవారం మఠం,జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారి మఠం, శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆయా మఠాల అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించి దుశ్యాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఆలయాలలో భక్తులకు అన్ని రకాల సకల సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సమృద్ధిగా నిధులను విడుదల చేసి పనులను శరవేగంగా చేస్తున్నారన్నారు. మండల కేంద్రంలోని ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి, పర్యటకుల సౌకర్యార్థ కోసం చేయవలసిన అభివృద్ధి పనుల కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రసాదం పథకం కింద నిధులను విడుదలకు చివరి దశలో ఉందన్నారు. వచ్చే రెండు నెలల్లో నిధులను విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రసాదం పథకం కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులతో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం రూపు రేఖలు మారిపోతాయన్నారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో దేశం సుభిక్షంగా ఉండటంతోపాటు అభివృద్ధి చెందిన దేశంగా ముందుకు వెళుతుందన్నారు ఏ రాష్ట్రంలో చూసిన కాషాయ జెండా రెపరెపలాడుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందాలన్నారు. ఆయన వంట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి, కటారు వెంకటరమణ తదితరులు ఉన్నారు.

# సింగ్ గీతం' లాంటి కాన్సెప్ట్‌తో ఇప్పటివరకు భారతీయ సినీ పరిశ్రమలో సినిమా రాలేదు : హీరో అయాన్



లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ 'సింగ్ గీతం' తో ముందుకు వస్తున్నారు. దశాబ్దాల పాటు సాగిన తన కెరీర్‌లో, పలు భాషల్లో దాదాపు అరవై చిత్రాలతో ఇండియన్ సినిమాని రీడిఫైన్ చేసిన సంగీతం, 94 ఏళ్ల వయసులో డైరెక్టర్ చైర్ లోకి తిరిగి వస్తూ, సృజనాత్మకతకు హద్దులు లేవని మరోసారి నిరూపిస్తున్నారు. ఐకానిక్ మూకీ చిత్రం 'పుష్పక్' నుంచి విజనరీ సైన్స్ ఫిక్షన్ క్లాసిక్ 'ఆదిత్య 369' వరకు ఆయన క్రియేటివిటీకి పర్యాయపదంగా నిలిచారు. కమల్ హాసన్‌తో ఆయన చేసిన 'విచిత్ర సహోదరులు', 'మైఖేల్ మదన కామరాజన్' బెంచ్ మార్క్ సినిమాలుగా నిలిచాయి. ఇప్పుడు, భారతదేశపు మొట్టమొదటి మ్యూజికల్ ఫాంటసీగా రూపొందించబడిన 'సింగ్ గీతం'తో అలరించబోతున్నారు.

వైజయంతి మూవీస్, స్వప్న సినిమా వంటి ప్రతిష్టాత్మక బ్యానర్ల పై నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ ప్రాజెక్ట్, ఒక దిగ్గజ దార్శనికుడిని, లెజెండరీ నిర్మాణ సంస్థను ఒకచోట చేర్చింది. ఆయాన్, అహల్యా బమ్రూ, శాలిని కొండేపూడి ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన 'సింగ్ గీతం' టీజర్, 'హలో బాసు' టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. 'సింగ్ గీతం' జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ రోజు మేకర్స్ మీట్ అవర్ వైజాగ్ హీరో ఈవెంట్ నిర్వహించారు.

మీట్ అవర్ వైజాగ్ హీరో ఈవెంట్ లో హీరో అయాన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నా పేరు అయాన్. మాది వైజాగ్. అక్కయ్యపాలెంలో పెరిగాను. ఇక్కడి నుంచి హైదరాబాద్ వెళ్లి తెలుగు సినిమాలో హీరోగా నటించడం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. ఇది నా తొలి చిత్రం. వైజయంతి మూవీస్, స్వప్న సినిమా, లెజెండరీ సింగీతం శ్రీనివాసరావు గారి దర్శకత్వంలో పనిచేసే అవకాశం రావడం నిజంగా అదృష్టం. అన్ని వయసుల ప్రేక్షకులు ఎంజాయ్ చేసే అద్భుతమైన సినిమా ఇది. ఇలాంటి కాన్సెప్ట్‌తో ఇప్పటివరకు భారతీయ సినీ పరిశ్రమలో ఎవరూ సినిమా చేయలేదు. అలాంటి ప్రత్యేకమైన చిత్రానికి నేను హీరో అవుతానని ఎప్పుడూ ఊహించలేదు. ఇది నాకు నిజంగా ఒక డ్రీమ్ కమ్ ట్రూ మూమెంట్.

అహల్యా బమ్రూ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాలో నేను 'గౌరీ' పాత్రను పోషిస్తున్నాను. మాది పుదుచ్చేరి . వైజాగ్ చూస్తుంటే నాకు పాండిచ్చేరి గుర్తొస్తుంది. నాకు వైజాగ్ అంటే చాలా ఇష్టం. ఈ సినిమా కోసం తెలుగు కూడా నేర్చుకున్నాను. 'సింగ్ గీతం'లో నటించడం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. వైజయంతి మూవీస్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలో పని చేయడం ప్రతి నటుడి కల. ఈ సినిమాతో నా ఆ కల నెరవేరింది. జూన్ 11న విడుదల కానున్న ఈ చిత్రాన్ని అందరూ థియేటర్లలో చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

శాలిని కొండేపూడి మాట్లాడుతూ.. వైజాగ్ నాకు చాలా స్పెషల్. ఐ లవ్ వైజాగ్. ఈ సినిమాలో నేను 'రేణు' పాత్రలో కనిపించబోతున్నాను. ఇది చాలా కొత్తగా, ప్రత్యేకంగా ఉండే పాత్ర. ఇలాంటి విలన్ పాత్రను మీరు ఇప్పటివరకు ఏ సినిమాలోనూ చూసి ఉండరు. మా ఇంట్లో వాళ్లు నన్ను చూసి 'నీలాంబరి తర్వాత నువ్వే' అని సరదాగా అంటుంటారు (నవ్వుతూ). సింగీతం శ్రీనివాసరావు గారి సినిమాలో నటించే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. జూన్ 11న సినిమా విడుదల కానుంది. తప్పకుండా అందరూ థియేటర్లలో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను.

మీట్ అవర్ వైజాగ్ హీరో ఈవెంట్ లో హీరో అయాన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నా పేరు అయాన్. మాది వైజాగ్. అక్కయ్యపాలెంలో పెరిగాను. ఇక్కడి నుంచి హైదరాబాద్ వెళ్లి తెలుగు సినిమాలో హీరోగా నటించడం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. ఇది నా తొలి చిత్రం. వైజయంతి మూవీస్, స్వప్న సినిమా, లెజెండరీ సింగీతం శ్రీనివాసరావు గారి దర్శకత్వంలో పనిచేసే అవకాశం రావడం నిజంగా అదృష్టం. అన్ని వయసుల ప్రేక్షకులు ఎంజాయ్ చేసే అద్భుతమైన సినిమా ఇది. ఇలాంటి కాన్సెప్ట్‌తో ఇప్పటివరకు భారతీయ సినీ పరిశ్రమలో ఎవరూ సినిమా చేయలేదు. అలాంటి ప్రత్యేకమైన చిత్రానికి నేను హీరో అవుతానని ఎప్పుడూ ఊహించలేదు. ఇది నాకు నిజంగా ఒక డ్రీమ్ కమ్ ట్రూ మూమెంట్.

అహల్యా బమ్రూ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాలో నేను 'గౌరీ' పాత్రను పోషిస్తున్నాను. మాది పుదుచ్చేరి . వైజాగ్ చూస్తుంటే నాకు పాండిచ్చేరి గుర్తొస్తుంది. నాకు వైజాగ్ అంటే చాలా ఇష్టం. ఈ సినిమా కోసం తెలుగు కూడా నేర్చుకున్నాను. 'సింగ్ గీతం'లో నటించడం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. వైజయంతి మూవీస్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలో పని చేయడం ప్రతి నటుడి కల. ఈ సినిమాతో నా ఆ కల నెరవేరింది. జూన్ 11న విడుదల కానున్న ఈ చిత్రాన్ని అందరూ థియేటర్లలో చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

శాలిని కొండేపూడి మాట్లాడుతూ.. వైజాగ్ నాకు చాలా స్పెషల్. ఐ లవ్ వైజాగ్. ఈ సినిమాలో నేను 'రేణు' పాత్రలో కనిపించబోతున్నాను. ఇది చాలా కొత్తగా, ప్రత్యేకంగా ఉండే పాత్ర. ఇలాంటి విలన్ పాత్రను మీరు ఇప్పటివరకు ఏ సినిమాలోనూ చూసి ఉండరు. మా ఇంట్లో వాళ్లు నన్ను చూసి 'నీలాంబరి తర్వాత నువ్వే' అని సరదాగా అంటుంటారు (నవ్వుతూ). సింగీతం శ్రీనివాసరావు గారి సినిమాలో నటించే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. జూన్ 11న సినిమా విడుదల కానుంది. తప్పకుండా అందరూ థియేటర్లలో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను.

లైవ్ వీడియో కాల్‌లో రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ.. హాయ్ వైజాగ్. లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు గారి దర్శకత్వంలో పనిచేయడం నిజంగా ఒక అదృష్టం. అలాంటి అవకాశం చాలా అరుదుగా వస్తుంది. ఆయన కోసం అయినా ఈ సినిమా తప్పకుండా చూడాలి. 'సింగ్ గీతం' ఒక కంప్లీట్ మ్యూజికల్ ఫిల్మ్. ఈ సినిమా కోసం మేమంతా ఎంతో మనసుపెట్టి పనిచేశాం. ప్రేక్షకులు తప్పకుండా ఈ సినిమాను ఎంతో ఇష్టపడతారని నమ్ముతున్నాను. ఈ చిత్రాన్ని ప్రేక్షకులందరూ ఆదరించి పెద్ద విజయాన్ని అందించాలని కోరుకుంటున్నాను. థ్యాంక్యూ వైజాగ్... లవ్ యూ ఆల్.

తారాగణం: అయాన్, అహల్య బమ్రూ, షాలిని కొండేపూడి, తులసి ఖం, బెనర్జీ, శివనారాయణ, అగు స్టాన్లీ

# "మేము 'కాప్'లం" సిరీస్‌ను కేవలం 17 రోజుల్లోనే షూట్ పూర్తి చేశాం - సినిమాటోగ్రాఫర్ కిషోర్ బోయిడాపు



దర్శకుడు ఆలోచనను వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించే బ్రహ్మ సినిమాటోగ్రాఫర్. అంతే కాదు.. నిర్మాత పెట్టే బడ్జెట్ వేల్యూని కూడా పదింతలు చేసి చూపించే మాయాజాలీకుడు కూడా. సినిమాకు తండ్రి నిర్మాత.. తల్లి దర్శకుడైతే.. సినిమా స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు భుజం కాచే పెద్ద కొడుకు సినిమాటోగ్రాఫర్ అని అనటంలో సందేహం లేదు. ఇలాంటి కీలక శాఖలో తనదైన ప్రతిభను చూపిస్తున్నారు కిషోర్ బోయిడాపు. కెమెరా డిపార్ట్‌మెంట్‌లో చిన్న స్థాయి నుంచి తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఈయన.. తెలుగు సినిమాలతో పాటు బాలీవుడ్, హాలీవుడ్ సినిమాల్లోనూ వర్క్ చేసి తనేంటో ప్రూవ్ చేసుకున్నారు. తాజాగా ఈయన ..నాగబాబు ప్రధాన పాత్రలో ప్రదీప్ మద్దాలి తెరకెక్కించిన సిరీస్ "మేము కాప్'లం" సిరీస్‌తో మన ముందుకు వచ్చి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రస్తుతం ఈ సిరీస్ జీ5లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సిరీస్‌ను కేవలం 17 రోజుల్లోనే తెరకెక్కించటంలో కీలక పాత్రను పోషించిన కిషోర్ బోయిడాపు తన సినీ ప్రయాణం, ఎదురైన సవాళ్లు, సిరీస్‌కి సంబంధించిన ఎన్నో విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే...

×నేపథ్యం..×

నా పూర్తి పేరు దుర్గ కిషోర్ కుమార్. మా ఫ్యామిలీ అంతా ఇండస్ట్రీలోనే ఉండటంతో సహజంగానే నాకు ఇంట్రెస్ట్ ఏర్పడి ఉంది. మా నాన్న గారు మమ్మల్ని ఫోటో తీసి.. ఆ ఫోటోలతోనే కథ చెప్పేవారు. అక్కడే నాకు ఈ ఫీల్డ్‌లోకి రావాలన్న ఇంట్రెస్ట్ వచ్చింది. అలా నాకు కెమెరా మీద చిన్నప్పటి నుంచే ఆసక్తి ఏర్పడింది.

×సినీ ప్రయాణం..×

2002లో రవి ప్రసాద్ యూనిట్‌లో కెమెరా అసిస్టెంట్‌గా కెరీర్ స్టార్ట్ చేశా. ఓ నాలుగేళ్ల తరువాత ముంబైకి వెళ్లాను. అక్కడ మొదటి ప్రాజెక్ట్‌గా 'స్లమ్ డాగ్ మిలియనీర్'కి కెమెరా డిపార్ట్మెంట్‌లో పని చేశాను. ఆ తరువాత ఇంగ్లీష్ సినిమాలకి కూడా వర్క్ చేశాను. 'మిషన్ ఇంపాజిబుల్ 4' వంటి 15 హాలీవుడ్ చిత్రాలకు కూడా పని చేసిన అనుభవం ఉంది. 2012లో 'బాయ మీట్స్ గర్ల్' అనే సినిమాకి డీఓపీగా పని చేశా. అలా చేస్తున్న టైంలో 2015 లో అనిల్ మెహతా జర్నీ స్టార్ట్ అయ్యింది. ఆ జర్నీ 'ఏ దిల్ హై ముష్కిల్' సినిమా నుంచి ప్రారంభమై, 'జెర్సీ' సినిమా వరకు కొనసాగింది. ఈ ప్రయాణంలో మధ్యలో మరో పది సినిమాల్లో కూడా వర్క్ చేసే అవకాశం వచ్చింది. సార్‌తో కలిసి వన్ ఆఫ్ ది మెయిన్ అసిస్టెంట్‌గా పని చేయడం నా కెరీర్‌లో ఎంతో ఆనందాన్ని, మంచి అనుభవాన్ని ఇచ్చింది. ఆయన దగ్గర నేర్చుకున్న ప్రతి విషయం నా సినిమాటోగ్రఫీ జర్నీలో ఎంతో ఉపయోగపడింది. ఈ జర్నీలో నేర్చుకున్న ప్రతి విషయం నాకు చాలా విలువైనది. థ్యాంక్స్ టు అనీల్ మెహతా గారు. కోవిడ్ తర్వాత నాకు మై నేమ్ శృతి,105 మినిట్స్ వంటి సినిమాల్లో అవకాశం వచ్చినప్పుడు, నేను సార్‌తో మాట్లాడాను. అప్పుడాయన.."వెళ్లి నీ సొంతంగా వర్క్ స్టార్ట్ చేయి" అంటూ ఎంతో ప్రోత్సాహం ఇచ్చారు. అలా మళ్లీ నేను కెమెరామెన్‌గా నా ప్రయాణాన్ని కొత్తగా ప్రారంభించాను.

×సవాలుతో కూడుకున్నది..×

సింగిల్ షాట్‌లో సినిమా తీయడం అనేది సవాల్‌తో కూడుకున్న పని. హన్సిక గారితో చేసిన '105' సింగిల్ కారెక్టర్‌తో, సింగిల్ షాట్‌తోనే మూవీని చేశాం. ఇందులో ఉన్న శ్రమ ఆడియెన్స్‌కి అవసరం లేదు. ప్రేక్షకులకు సినిమా నచ్చిందా? లేదా? అన్నదే ముఖ్యం. కానీ సింగిల్ షాట్‌లో సినిమా తీయడం అనే దానికి వెనుకున్న కష్టం గురించి ఎవ్వరికీ తెలీదు. ఏ ఒక్క చోట మిస్టేక్ జరిగినా.. మళ్లీ మొత్తం మొదటి నుంచి చేయాల్సి వస్తుంది.

×ఫిల్మ్ నుంచి డిజిటల్..×

ఒకప్పుడు ఫిల్మ్‌తో షూట్ చేసేవారు. ఇప్పుడంతా డిజిటల్‌లోకి మారింది. ఇప్పుడు ఎన్ని టేకులు అయినా తీసుకుంటున్నాం. ఒకప్పుడు లెంగ్త్‌ని చూస్తూ చిత్రీకరించేవారు. ఇప్పుడు అలాంటి లిమిటేషన్స్ ఏమీ లేవు. లెన్స్ గురించి అందరూ ఇప్పుడు ఎక్కువగా రీసెర్చ్ చేస్తున్నారు. మన కథ, బడ్జెట్‌లకు తగ్గట్టుగా లెన్స్‌ను సెలెక్ట్ చేసుకుంటాం. ప్రతీ ఒక్క లెన్స్‌ని రీసెర్చ్ చేసి.. కరెక్ట్ లెన్స్‌ని సెలెక్ట్ చేసుకోవడమే పెద్ద టాస్క్. నేను ఎక్కువగా కుక్ లెన్స్‌ని వాడతాను. షణ్ముఖ్ హీరోగా రానున్న 'ప్రేమకు నమస్కారం' మూవీకి కుక్ 7 లెన్స్‌ని వాడాను.

×వారినే ఫాలో అవుతా..×

సినిమాటోగ్రఫీలో ఒక్కొక్కరిది ఒక్కో స్టైల్. రవి వర్మన్ గారు, అనీల్ మెహతా గారు, సుదీప్ చటర్జీ గారిని నేను ఎక్కువగా ఫాలో అవుతుంటాను. ఇదే చేయాలి అనే రూల్ అనేది ఉండదు. ఆ రోజు సీన్, ఆ రోజు పరిస్థితులను బట్టి మాట్ చేయాల్సి వస్తుంది. ఒత్తిడిలో కూడా కొన్ని సార్లు ఇంప్రూవ్ చేసే స్కోప్ ఉన్నా వదిలేయాల్సి వస్తుంది. మనకున్న టైమ్‌లో ఎంత బెస్ట్ ఇవ్వచ్చో అదే ముఖ్యం.

×హాలీవుడ్‌కి, మనకి తేడా అదే..×

హాలీవుడ్ సినిమాల్లో కలర్ టోన్ ఎక్కువగా నేచురల్, సాఫ్ట్, మరియు సినిమాటిక్‌గా ఉంటుంది. వాళ్లు రియలిస్టిక్ లైటింగ్, కంట్రోల్డ్ కలరింగ్ ఉపయోగిస్తారు. ఇండియన్ సినిమాల్లో మాత్రం వైబ్రంట్ కలర్స్, రిచ్ స్కిన్ టోన్స్, ఎమోషనల్ లైటింగ్ ఎక్కువగా కనిపిస్తాయి. ఎందుకంటే మన కల్చర్ ఫెస్టివల్స్, కాస్ట్యూమ్స్, వాతావరణం, ఎమోషన్స్ ఇలా అన్నింటినీ బేస్ చేసుకుని చూస్తే మన స్టోరీ టెల్లింగ్‌తో అవన్నీ కనెక్టింగ్‌గా ఉంటాయి. అందుకనే మన సినిమాల్లో కలర్స్‌కు చాలా ప్రాముఖ్యం ఉంటుంది. హాలీవుడ్ సినిమాలు ఏస్, రా, హెచ్‌డిఆర్ వంటి అడ్వాన్స్ కలర్ వర్క్ ఫ్లోలను ఉపయోగిస్తాయి. ఇప్పుడు మన సినిమా కూడా అదే పంథాలో ముందుకు వెళుతుంది. ముఖ్యంగా ఓటీటీ ప్రాజెక్ట్స్‌లో. సింపుల్‌గా చెప్పాలంటే హాలీవుడ్ కలర్స్‌ను రియలిస్టిక్‌గా చూపిస్తుంది. ఇండియన్ సినిమా కలర్‌ను ఎమోషనల్‌గా, కల్చరల్లీ రిచ్‌గా చూపిస్తుంది.

హాలీవుడ్‌లో వాడే కలర్ టోన్ వేరు. మన కథలు వేరు, మన కల్చర్ వేరు, మన చుట్టు పక్కల ఉండే వారి కలర్స్ వేరు.. మనకు ఆ టోన్‌లో తీస్తే.. ఇక్కడి వరకు అంతగా నచ్చకపోవచ్చు. ఆ డిప్రెస్డ్ ఫీల్‌లో సినిమా తీయడం ఎందుకు. వాళ్లు,మనం సేమ్ లెన్స్ వాడతాం. కాకపోతే డీఐకి వాళ్లు ఎక్కువ టైం తీసుకుంటారు. ఇక్కడ మనకు అంత టైం ఉండదు. నాలుగైదు, లేయర్స్ చేసే వరకు సమయం అయిపోతుంది. అక్కడ స్కై బ్రైట్‌గా ఉంటే.. వీఎఫ్ఎక్స్ చేసుకుంటారు.

× 17 రోజుల్లోనే షూట్..×

"మేము కాప్'లం" మొత్తం షూటింగ్‌ను కేవలం 17 రోజుల్లో పూర్తి చేశాం. మంచి ప్రీ-ప్రొడక్షన్ ప్లానింగ్ వల్ల, అలాగే ప్రతి డిపార్ట్‌మెంట్ ఎంతో కష్టపడి పనిచేసినందువల్లే అది సాధ్యమైంది. ప్లానింగ్ నుంచి ఎగ్జిక్యూషన్ వరకు అందరూ తమ బెస్ట్ ఇచ్చి సజావుగా పూర్తయ్యేలా సపోర్ట్ చేశారు. ఈ ప్రయాణంలో ఎప్పుడూ క్లారిటీతో, సపోర్ట్‌తో ముందుండిన డైరెక్టర్ ప్రదీప్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. మా మీద నమ్మకం ఉంచి ఈ ప్రాజెక్ట్‌కు అండగా నిలిచిన ప్రొడ్యూసర్ బీవీఎస్ రవి గారికి, అలాగే మొత్తం ప్రొడక్షన్ టీంకి హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే నాగబాబు గారు, శ్రీను గారు, రవి గారు మరియు మొత్తం నటీనటులు, టెక్నీషియన్స్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. అందరి సహకారం, టీమ్‌వర్క్ వల్ల షూట్‌ను సమయానికి విజయవంతంగా పూర్తి చేయగలిగాం. రెక్కీ చేస్తున్న టైంలోనే ఏ సీన్‌ని ఎలా తీయాలి.. ఎంతలో తీయాలి.. అనే దాన్ని నేను, ప్రదీప్ కలిసి డిస్కస్ చేసుకున్నాం. మేం ఆఫీస్‌లోనే ఎక్కువగా చర్చించుకున్నాం. ప్రీ ప్రొడక్షన్‌లోనే మేం ఓ క్లారిటీతో ఉన్నాం. అలా కో ఆర్డినేషన్‌తోనే సిరీస్‌ని అనుకున్న ముందుగానే ఫినిష్ చేశాం.

×దర్శకత్వ ఆలోచనలు..×

కెమెరామెన్ టు డైరెక్టర్ అనేది అంత సులభమైన పని కాదు. డైరెక్షన్ అనేది చాలా రెస్పాన్సిబుల్ జాబ్. చాలా ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. నాక్కూడా కొన్ని ఆలోచనలున్నాయి. కానీ ఇప్పట్లో మాత్రం అటు సైడ్ వెళ్లను. ప్రస్తుతం నేను ఏఐ టెక్నాలజీని నేర్చుకునే ప్రయత్నం చేస్తున్నాను.

×ప్రస్తుతం చేస్తున్న ప్రాజెక్ట్‌లు..×

'ప్రేమకు నమస్కారం' రిలీజ్‌కు రెడీగా ఉంది. షణ్ముక్, శివాజీగారు, భూమికగారు ఇందులో నటించారు. అలాగే రాజీవ్ కనకాలగారు ప్రధాన పాత్రలో 'మన డాక్టర్ బాబు' అనే మరో మూవీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంటోంది. మరికొన్ని రెండు, మూడు సినిమాలు డిస్కషన్ స్టేజ్‌లో ఉన్నాయి.

## 'పెద్ది' మూవీ నుంచి మాస్ సాంగ్ అఫ్ ది ఇయర్ 'హల్లల్లల్లో"

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ అవైటెడ్ రూరల్ యాక్షన్ డ్రామా 'పెద్ది' ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలను సృష్టించింది. ఇటీవల విడుదలైన పవర్‌ఫుల్ ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నారు. రగ్డ్ యాక్షన్, బలమైన ఎమోషన్స్, భారీ కాన్వాస్‌తో రూపొందిన గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది.

ఈ చిత్రానికి సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు చార్ట్‌బస్టర్స్‌గా నిలవగా, తాజాగా మూడో సింగిల్ 'హల్లల్లల్లో' కూడా అదే జోరును కొనసాగిస్తోంది. భోపాల్‌లో నిర్వహించిన భారీ 'పెద్ది కీ ఆవాజ్' ఈవెంట్‌లో ఈ పాటను లాంచ్ చేయగా, ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన లభించింది. అనంతరం డిజిటల్‌గా విడుదలైన ఈ పాట అంచనాలకు మించి ఆదరణ దక్కించుకుంటోంది.

భారీ బీట్స్, డ్రమ్స్, జానపద శైలిలో సాగే రిథమ్‌తో ఏఆర్ రెహమాన్ ఈ పాటను మాస్ యాంథమ్‌లా తీర్చిదిద్దారు. మొదటి క్షణం నుంచే ఆకట్టుకునే ఈ ట్యూన్ ఆఖరి వరకు అదే ఉత్సాహాన్ని కొనసాగిస్తుంది. అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం పాటకు మరింత మాస్ అప్పీల్‌ను తీసుకొచ్చింది. జానపదంతో కూడిన పదాలు పాటకు ప్రత్యేకమైన నేటివిటీని అందించాయి. రక్షితా సురేష్ తన పవర్‌ఫుల్ వాయిస్‌తో పాటను మరో స్థాయికి తీసుకెళ్లారు. ఆమె వాయిస్ లోని ఎనర్జీ, రెహమాన్ బీట్స్‌తో కలిసి వినసొంపైన సంగీతానుభూతిని అందిస్తోంది.

## నేతాజీ నగర్ లో కరెంట్ లోవెల్టేజ్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపిన భేరి రామచందర్ యాదవ్



**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్) మే 24** నేతాజీ నగర్ కాలనీలో కాలనీ అభివృద్ధిలో భాగంగా కాలనీలో ప్రజలు లో వోల్టేజ్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న సందర్భంలో కాలనీ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ విద్యుత్ శాఖ అధికారులను కలిసి సమస్యను వినతిపత్రం ద్వారా తెలిపారు. అధికారులు వెంటనే స్పందిస్తూ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. నేతాజీ నగర్ కాలనీలో కరెంట్ లో వోల్టేజ్ సమస్యల పరిష్కారానికై విద్యుత్ విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం ద్వారా విన్నవించడం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు స్పందిస్తూ నేతాజీ నగర్ కాలనీలో కొత్త ట్రాన్స్ఫారం మరియు పాత ట్రాన్స్ఫారాలకు మరమ్మత్తులు చేసి సమస్యను పరిష్కరించడం జరిగింది. నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలియజేసిన కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, సాయిబాబా ఆలయం ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్ర శర్మ, వెంకటేష్ మేస్త్రి, ఎండి ఇక్బాల్, మనోజ్ ముదిరాజ్. అనంతరం విద్యుత్ శాఖ ఏఈ వెంకట్ నారాయణరెడ్డి, కరెంట్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరాజు, లైన్మెన్ చరణ్ సింగ్ నాయక్, లైన్మెన్ రమేష్, లైన్మెన్ రవి నాయక్, నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి నూతన ట్రాన్స్ఫారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ మాజీ సర్పంచ్ తండ్రి వెంకటయ్య మృతి చెందగా వారి అంతిమయాత్రలో పాల్గొన్న బి ఆర్ఎస్ అధ్యక్షుడు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 24 2026**ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం గ్రామ మాజీ సర్పంచ్ దొడ్డ కృష్ణ గారి తండ్రి దొడ్డ వెంకటయ్య ఈరోజు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు రామన్నగూడెం గ్రామానికి చేరుకుని, వెంకటయ్య గారి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

అనంతరం దొడ్డ కృష్ణ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. అనంతరం జరిగిన దొడ్డ వెంకటయ్య గారి అంతిమయాత్రలో స్వయంగా పాల్గొని, పాడె మోసి కుటుంబ సభ్యులకు కొండంత అండగా నిలిచారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ బాబు గారితో పాటు తుమ్మ మల్లారెడ్డి, తాటి కృష్ణయ్య, తాడూరి రఘు, ఎక్కడి కోటయ్య, దీటి మోహన్, దడిగల సమ్మయ్య,యలవర్తి శ్రీనివాస్ స్థానిక, ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతునికి నివాళులర్పించారు.

## వేస్ట్ టు విల్యూ.. తెలంగాణ హరిత సంకల్పం

### (సి.హెచ్.ప్రతాప్)

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "వార్ ఆన్ వేస్ట్" కార్యక్రమం ప్రస్తుతం రాష్ట్ర పర్యావరణ విధానాల్లో అత్యంత ప్రాధాన్యమైన చర్చగా మారింది. పెరుగుతున్న పట్టణీకరణ, విస్తరిస్తున్న పారిశ్రామిక కార్యకలాపాలు, రోజురోజుకీ అధికమవుతున్న ఘన వ్యర్థాల సమస్య మధ్య ఈ కార్యక్రమం కేవలం శుభ్రత యజ్ఞంగా కాకుండా భవిష్యత్ పట్టణ అభివృద్ధికి మార్గదర్శక నమూనాగా నిలుస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరాల్లో పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రభుత్వం "వేస్ట్ టు విల్యూ" మరియు "ఎకో టౌన్" భావనలను సమగ్రంగా అమలు చేయాలనే దిశగా అడుగులు వేస్తోంది.

"వార్ ఆన్ వేస్ట్" కార్యక్రమం ప్రధాన ఉద్దేశం వ్యర్థాలను కేవలం తొలగించాల్సిన సమస్యగా కాకుండా, ఆర్థిక వనరుగా మార్చడమే. ఇందుకోసం మున్సిపల్ వ్యర్థాల సేకరణ, మూలస్థాయిలోనే వర్గీకరణ, పునర్వినియోగం, పునరుత్పత్తి, శక్తి ఉత్పత్తి వంటి దశలను సమన్వయం చేస్తూ సర్క్యులర్ ఎకానమీ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. గృహ వ్యర్థాల నుంచి వ్యవసాయ, పారిశ్రామిక అవశేషాల వరకు ప్రతి పదార్థాన్ని వినియోగంలోకి తీసుకురావడమే "వేస్ట్ టు విల్యూ" సారాంశం. కంపోస్టింగ్ కేంద్రాలు, ప్లాస్టిక్ పునర్వినియోగ యూనిట్లు, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఈ కార్యక్రమానికి కేంద్రబిందువులుగా నిలుస్తున్నాయి.

ఈ నేపథ్యంలో జపాన్ సహకారంతో ప్రతిపాదిత "ఎకో టౌన్" ప్రాజెక్టులు తెలంగాణకు అంతర్జాతీయ ప్రమాణాల పట్టణ పర్యావరణ నమూనాలను పరిచయం చేస్తున్నాయి. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలిచిన జపాన్‌లోని కిటాక్యూషు నగర నమూనాను తెలంగాణ అధ్యయనం చేస్తోంది. ఒకప్పుడు తీవ్రమైన పారిశ్రామిక కాలుష్యంతో ఇబ్బందులు ఎదుర్కొన్న కిటాక్యూషు, సమగ్ర వ్యర్థాల నిర్వహణ, పునర్వినియోగ పరిశ్రమలు, హరిత సాంకేతిక విధానాల ద్వారా ప్రపంచానికి ఆదర్శంగా మారింది. అదే విధానాన్ని హైదరాబాద్ పరిసరాల్లో అమలు చేయాలనే సంకల్పం తెలంగాణ ప్రభుత్వంలో కనిపిస్తోంది.

రంగారెడ్డి జిల్లా సిద్ధాపూర్ ప్రాంతంలో ప్రతిపాదిత ఎకో టౌన్ ఇందుకు ప్రతీకగా నిలుస్తోంది. సుమారు 86 ఎకరాల విస్తీర్ణంలో వ్యర్థాల నుంచి శక్తి ఉత్పత్తి, నీటి పునరుద్ధరణ, హరిత శక్తి వినియోగం, పర్యావరణ సాంకేతిక కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందుతున్నాయి. ప్రభుత్వం-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టులు అమలైతే పర్యావరణ పరిరక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కూడా విస్తరించే అవకాశం ఉంది.


అయితే ఈ కార్యక్రమాల విజయానికి సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే సరిపోదు. ప్రజల్లో అవగాహన, వ్యర్థాల వర్గీకరణపై బాధ్యతాయుత ప్రవర్తన, స్థానిక సంస్థల సామర్థ్యవృద్ధి కూడా అత్యంత కీలకం. జపాన్ మాదిరి క్రమశిక్షణా సంస్కృతి లేకుండా ఎకో టౌన్ భావన పూర్తి స్థాయిలో ఫలితాలు ఇవ్వడం కష్టం. అయినప్పటికీ, తెలంగాణ ఈ దిశగా వేస్తున్న అడుగులు భారత పట్టణ పర్యావరణ విధానాల్లో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతున్నాయి.

## చికెన్ సెంటర్లలో కూలర్ల ఏర్పాటు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి** మే 24 2026తెలంగాణ రాష్ట వ్యాప్తంగా భానుడి భగభగలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి వడదెబ్బకు ఇప్పటివరకు 23 మంది మృతి చెందగా మరో కొంతమంది వడదెబ్బకు గురయ్యారు అలాగే చికెన్ సెంటర్లలో వేడిమికి కోళ్లు రోజ్ రోజ్ కి వందల సంఖ్యలో మృతి చెందుతున్నాయి వాటిని కాపాడేందుకు వ్యాపారులుచికెన్ సెంటర్లలో కూలర్ల ఏర్పాటు చేసి వేడి గాలుల నుంచి బయలారి కోళ్లను ప్రాణాలతో కాపాడుతూ వ్యాపారం సాగిస్తున్నారు

## భానుడి భగభగకు పిట్టల రాలుతున్న వృద్ధులు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 24 2026** దంచి కొడుతున్న ఎండలకు భానుడి తాపాగ్నికి బలైపోతున్న ఎంతో మంది వృద్ధులు ఏటూరు నాగారం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ పంచాయతీకి చెందిన దొడ్డ వెంకటయ్య 78 రైతు మిర్చితోట వద్ద పనులు ముగించుకొని ఇంటికి వచ్చిన క్రమంలో ఒకేసారి కుప్పకూలిపోయాడు వడదెబ్బకు వాంతులు విరోచనాలు రావడంతో సంబంధించిన వైద్యులు దగ్గరికి తీసుకువెళ్లి క్రమంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు వెంకటయ్య మృతితో వారి కుటుంబ సభ్యులు రామన్నగూడెం గ్రామస్తులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు

మృతుడి కుమారుడు మాజీ సర్పంచ్ రామన్నగూడెం దొడ్డ కృష్ణ సమాచారం అందుకున్న టిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ఇంటికి చేరుకున్నారు

## పదో తరగతి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందజేత



**ఏటూరు నాగారం ఏటూరునాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి** మే 252025 - 26 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు గంగిశెట్టి మధురిమ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం బహుమతులను అందజేశారు.

ఈ నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతిలో 2025-26 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే మూడవ స్థానంలో నిలిచిన కోరం కృష్ణ అనే విద్యార్థిని అదేవిధంగా రెండవ, మూడవ స్థానంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ గంగిశెట్టి జగదీష్ అందజేశారు. రాష్ట్రంలో మూడవ ర్యాంకు జిల్లాలో మొదటి ర్యాంకు సాధించిన కోరం కృష్ణ అనే బాలికను ఘనంగా సన్మానించారు. అనంతరం ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో గణితము మరియు సైన్స్ లలో టాలెంట్ టెస్టులను నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందించడం, పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన మండల టాపర్స్ కు ప్రోత్సాగ బహుమతులు అందించడం, పదవ తరగతి విద్యార్థులకు పెద్ద మొత్తంలో పరీక్ష ప్యాడ్లు అందించడం, ఆర్ఫాన్ విద్యార్థులకు నోట్ బుక్స్ ఇవ్వడం అలాగే సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు గత 15 సంవత్సరముల నుండి సొంత డబ్బులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు సాంబశివ రావు ఎంఈఓ కొయ్యడం మల్లయ్య పీఈటి పద్మ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ గాంధీ చే శుభం బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవం..



**శేరిలింగంపల్లి ప్రజాబలం ప్రతినిధి నరేష్** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బి బ్లాక్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన శుభం బ్యాంకెట్ హాల్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ. యాజమాన్యం గాంధీ నీ శాలువా తో సత్కరించి పూల బోకెను అందించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ శుభం బ్యాంకెట్ హాల్ వినియోగదారుల మన్ననలు పొంది యాజమాన్యం కి మంచి పేరు తో పాటు లాభాలు ఆర్జించాలని ఆకాంక్షిస్తూ శు భాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేశాల్, సుప్రజ ప్రవీణ్, చాంద్ పాషా, భగవాన్, ఎం.వి రావు కొండాపూర్ కాలని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ను కలిసిన ఉద్యమ నేత చిర్ర రవీందర్ యాదవ్, బి ఆర్ ఎస్ శ్రేణులు



**శేరిలింగంపల్లి ప్రజాబలం ప్రతినిధి నరేష్**శేరిలింగంపల్లి నియోజకవర్గం మెంబర్షిప్ ఇంచార్జిగా నియమితులైన శంబిపూర్ రాజు ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యమకారుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో నిర్వహించి, ప్రతి డివిజన్‌లో బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో కలిసి పనిచేయాలని చర్చించారు. ఉద్యమ కాలం నుండి పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు సముచిత గుర్తింపు రావాలని, పార్టీ బలోపేతంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బి ఆర్ ఎస్ పార్టీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ సిద్ధాంతాలను మరింత బలంగా ప్రజలకు చేరవేయాలని అభిప్రాయపడ్డారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని కోరారు.ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, కార్యకర్తల భాగస్వామ్యం వంటి పలు అంశాలపై సానుకూలంగా చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్‌తో పాటు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు మిద్దెల మల్లారెడ్డి, గణేష్ రెడ్డి, బాబూమోహన్ మల్లేష్, యువ నాయకులు మాజిద్, సంతోష్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 24 2026** ములుగు ల్లాలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు అన్నారు.

ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాదు నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక (మహిళా సంక్షేమ కార్యక్రమాలు) అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పది రోజుల్లోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను



ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.

ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు.

స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయనంతగా ఈ సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్రంలోని రైతుల నుంచి కొనుగోలు చేయడమే కాక వారికి రూ.45 వేల కోట్లకు పైగా డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంటల అవశేషాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితం కావడమే కాక నేల సారవంతత కోల్పోతుందని దీనిపై అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత రైతులకు అవగాహన కలిగించాలన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ తో కలిసి హాజరయ్యారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద కూడా రైతులు వేచి ఉండే పరిస్థితులు ఉండకూడదన్నారు. మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో డి ఎం సివిల్ సప్లయ్ కృష్ణవేణి, డి డబ్ల్యూ ఓ ప్రేమ లత, సి పి ఓ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ ద్వారా అంగన్వాడి సెంటర్ ప్రారంభం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 24 2026 ములుగు** తెలంగాణ ప్రభుత్వ లి'99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక'లిలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారిని శ్రీమతి ప్రేమలత ఆధ్వర్యంలో ఈరోజు ములుగు జిల్లాలోని దేవగిరిపట్నం-1 అంగన్‌వాడీ కేంద్రాన్ని గౌరవ ముఖ్యమంత్రి ఆన్‌లైన్ (వర్చువల్) పద్ధతిలో ఘనంగా ప్రారంభించారు.?ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానికంగా అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు:?ముఖ్య అతిథులు: దేవగిరిపట్నం సర్పంచ్ శ్రీమతి విస్లవత్ పూలమ్మ ?స్థలదాత: అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి విలువైన స్థలాన్ని విరాళంగా ఇచ్చిన ధాత శ్రీ సానికొమ్ము రోషి రెడ్డి ? వార్డు మెంబర్ శ్రీ బాలాజీ .?అధికారులు: ములుగు ప్రాజెక్ట్ సీడీపీఓ (సిడిపిఓ) శ్రీమతి కె శిరీష , సెక్టార్ సూపర్వైజర్లు శ్రీమతి అనంతలక్ష్మి, రమాదేవి, కమరున్నీసాబేగం, మరియుసరస్వతి జూనియర్ అసిస్టెంట్ సంపత్ ?అంగన్‌వాడీ సిబ్బంది: టీచర్లు వి. విజయలక్ష్మి, జి. కవిత, ఆ. కవిత, ఆయా జే. రోజా?ఈ డిజిటల్ ప్రారంభోత్సవంలో స్థానిక గ్రామస్తులు, తల్లులు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల పౌష్టికాహారం, ముందస్తు విద్యకు ఈ కొత్త కేంద్రం ఎంతో దోహదపడుతుందని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు



# మియాపూర్‌లో ఘనంగా ఈ పి ఎల్ సీజన్ 3 ప్రారంభోత్సవం



**మియాపూర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్ )మే 25**ముఖ్య అతిథులుగా జగదీశ్వర్ గౌడ్,యలమంచి ఉదయ్ కిరణ్..

మియాపూర్‌లోని నీలిమా గ్రీన్స్ వేదికగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పి ఎల్ సీజన్ -- 3 ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా, క్రీడాస్ఫూర్తిని ప్రతిబింబించేలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ ,యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ ముఖ్య అతిథులుగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు.యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ ఈపి ఎల్ టోర్నమెంట్ ఇప్పటికే స్థానిక యువ క్రికెటర్లకు ప్రతిష్టాత్మక వేదికగా నిలిచింది.



ఈ సీజన్‌లో ప్రత్యేక ఆకర్షణగా ఐపీఎల్ తరహాలో నిర్వహించిన ప్లేయర్స్ ఆక్షన్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఆటగాళ్ల ప్రతిభ ఆధారంగా ఏ ంప్, బి విభాగాలుగా వర్గీకరించి నాలుగు జట్లలో ఎంపిక చేయడం ద్వారా ప్రొఫెషనల్ లీగ్ వాతావరణాన్ని సృష్టించారు. ఈ వినూత్న విధానం యువ ఆటగాళ్లలో అపార ఉత్సాహం, పోటీతత్వాన్ని పెంపొందించింది.

ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..

క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు పోరాటస్ఫూర్తిని పెంపొందిస్తాయి. యువ క్రికెటర్లకు ఇలాంటి అద్భుతమైన వేదికను అందిస్తున్న సి వో ఈ సి అకాడమీ నిర్వాహకులు అభినందనీయులు. సమాజ సేవతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ సేవలు యువతకు స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు.

అలాగే అకాడమీ వ్యవస్థాపకులు మనస్ ముట్టవరపు , కోచ్‌లు దివాకర్ , విష్ణు లు యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు చేస్తున్న కృషిని ముఖ్య అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రావిపాటి కోటేశ్వరరావు, రావిపాటి వెంకటేశ్వరరావు, అశోక్, అమర్‌నాథ్, రామ్‌చందర్ గౌడ్, రవి, శ్రీకాంత్, వాసు, దినేష్, గిరి, గురువులు, రాకేష్, శరత్, రాధాకృష్ణ, వంశీ, ప్రవీణ్, నాగసాయి, రత్నాచారి, సాయి నిఖిల్, రాజేష్, వినోద్, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజావాణి- ఆర్డీవో దేవుజ



**జహీరాబాద్, మే 25 ప్రజాబలం ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జహీరాబాద్ ఆర్డిఓ దేవుజ పేర్కొన్నారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో డివిజన్ అధికారులతో కలిసి ఆర్డిఓ దేవుజా ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో 18 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్డిఓ పేర్కొన్నారు. శాఖల వారీగా దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు. క్రమంలో తహసిల్దార్ దశరథ్, వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం...కేటీఆర్



**కూకట్పల్లి (ప్రజాబలం ) మే 25:**కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో జరిగింది ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు ముందుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాటి మంత్రిగా కేటీఆర్ కూకట్పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని బాల నగర్, జేఎన్టీయూ, కైతలాపూర్ ప్లై ఓవర్ నిర్మాణం, అండర్పాస్ బ్రిడ్జ్ లు, మంచినీటికి ఇబ్బంది లేకుండా వాటర్ ట్యాంకులు, ఎస్టీపి ప్లాంట్లు నూతన డ్రైనేజ్ వ్యవస్థ ఎక్కడికక్కడ ఓపెన్ జిమ్లు ,పార్కులు ,ఇలా చెప్పుకుంటూ పోతే వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క అభివృద్ధి పని కూడా ముందుకు వెళ్లలేదని ఇంకా సిగ్గు లేకుండా బాలనగర్ ప్లైఓవర్ ,కైతలాపూర్ ప్లై ఓవర్లు మేము నిర్మించామని చెప్పడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు ఆనాడు నిధులు కొరత లేకుండా నెలకి 30 కోట్లు వరకు మంజూరు చేసేవారని కానీ నేడు రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా 25 కోట్లు కూడా నిధులు మంజూరు కావడం లేదని దీంతో ఏమీ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు.అబద్దపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఎస్. ఐ .ఆర్ కు సంబంధించి ఓట్లు తొలగింపు ప్రక్రియలో అవకతవకలకు సంబంధించి ప్రజలకు అర్థమయ్యేటట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు ఓటు మీ హక్కు అంటూ ప్రజలకు ఓటు యొక్క ఆవశ్యకత వివరిస్తూ ఇంటికి ఎస్ఐఆర్ నమోదుకు సంబంధించి సంబంధిత అధికారి వచ్చినప్పుడు ఏ విధంగా వారికి వివరించాలి.అన్నది కేటీఆర్ ప్రజలకు చెప్పడం జరిగింది అలాగే గతంలో కూకట్పల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కార్యకర్తలు సైనికుల్లాగా పని చేస్తూ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ స్థానం మాధవరం కృష్ణారావుకి ఇచ్చారని భవిష్యత్తులో కూడా లక్ష మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు కూకట్పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు అందరూ ఒకే తాటిపై ఉండి ముందుకు వెళ్లడం ఆదర్శంగా తీసుకోవాలని కష్ట కాలంలో పార్టీ కండగా ఉండే వారిని పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ఏ ఒక్క కార్యకర్తను కూడా ఇకమీదట వదిలిపెట్టేది లేదని వారందరినీ ఆదుకునే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని ప్రకటించారు. ఎవరైతే కష్టపడతారో.. ప్రజల్లో ఉంటా రో వారికి కార్పొరేటర్ టికెట్టు కచ్చితంగా వస్తుందని భరోసా ఇచ్చారు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే 24 గంటలు విద్యుత్ ఏ విధంగా ఇచ్చాము 24 గంటలు మంచినీరు ఇచ్చే బాధ్యత కచ్చితంగా తీసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు అయిన నిర్మించిందా అని ప్రశ్నించారు ఒకవేళ నిర్మించినట్టు చూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేక్ ,ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, శంబిపూర్ రాజు, గజ్జల నాగేష్, రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ ,మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు, పగుడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి ,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు సెక్రెటరీలు,మహిళా నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆకాశాన సూర్యుడు లేకపోతేనేం? నీలో వెలుగు ఉందిగా!

ఆకాశాన సూర్యుడుండడు ఈ ఐదు అక్షరాల వాక్యంలో ఒక యుగపు వేదన ఉంది, ఒక జాతి అనుభవించిన నిశ్శబ్ద నిర్వేదం ఉంది. కానీ, ఆ నిరాశకే సవాలు విసురుతూ, కమ్ముకున్న కాళరాత్రిని తన గుండె వెలుగుతో తరిమికొట్టిన సామాన్యుడి అసామాన్య పోరాటమే ఈ అక్షర సేద్యం.ఆకాశం ఎప్పుడూ ఒకే రంగుల పందిరిని వేయదు. ఉదయపు ఇంద్రనీలపు ఎరుపు, మధ్యాహ్నపు ధగధగలాడే తెలుపు, సాయంత్రపు సింధూరపు బంగారం, రాత్రివేళ గమ్మత్తైన నలుపు ఇవన్నీ ఆ నభోమండలం ధరించే రంగురంగుల వేషాలు. మన మానవ జీవితం కూడా సరిగ్గా ఇలాగే రంగుల సమాహారం. కానీ, దురదృష్టవశాత్తూ మన కళ్ళు కేవలం ఆ గాఢాంధకారాన్ని మాత్రమే వెతుకుతుంటాయి. సూర్యుడు కాసేపు మబ్బుల చాటున దోబూచులాడితే, ఆకాశంలో వెలుతురు పోయింది అని నిరాశ నిండిన నిట్టూర్పులు విడుస్తాం. కానీ భానుడు అస్తమించలేదు, అదృశ్యం కాలేదు. అతను తన కర్తవ్యంలోనే ఉన్నాడు. ఒక్కసారి ఆ నల్లని మబ్బు తెరలు తొలగితే చాలు, మళ్ళీ వెలుగుల పండుగే! జీవితంలోని కడగండ్లు, అవమానాలు, కన్నీటి సుడిగుండాలు అన్నీ ఆ తాత్కాలిక మబ్బుల్లాంటివే. అవి వచ్చిపోయే అతిథులు, కానీ మన అంతరాత్మలోని సూర్యుడు శాశ్వతమైన కిరణం.తెలుగు సాహిత్యంలో ఆకాశాన సూర్యుడుండడు అనే భావన కేవలం కవిత్వపు అలంకారం కాదు. అది ఒక సామాజిక వాస్తవాన్ని, సగటు మనిషి మనస్తత్వాన్ని అద్దంలో చూపించే ఒక తాత్విక నినాదం. నిజానికి, ఈ వాక్యాన్ని సంపూర్ణంగా ఆవిష్కరించాలంటే మన సామాజిక మూలాల్లోకి వెళ్ళాలి. పూరి గుడిసెల్లో పుట్టిన పేదరికంలో, అణచివేతకు గురైన వర్గాల్లో, అవకాశాల వాకిళ్లు మూసుకుపోయిన తరాల్లో ఈ మాట ఒక నిత్య సత్యంగా మారింది. రోజువారీ రెక్కాడితే గానీ డొక్కాడని కూలీ పని దొరకనప్పుడు, ఆస్పత్రి బిల్లు కట్టే స్తోమత లేక తలవంచుకున్నప్పుడు, పిల్లల చదువు ఫీజు కట్టలేక తండ్రి కళ్ళు చెమ్మగిల్లినప్పుడు ఆకాశాన సూర్యుడుండడు అనే మాట గుండె లోతుల్లోంచి ఆర్తనాదమై వినిపిస్తుంది.చీకటిలో అరుస్తూ కూర్చోవడం కన్నా, నీవే ఒక చిన్న దీపాన్ని వెలిగించు అప్పుడు ఆకాశానికి సూర్యుడితో పనేముంది?మానవ చరిత్ర మొత్తం ఈ చీకటి వెలుతురుల ద్వంద్వ యుద్ధమే. మహాత్మా గాంధీ జైలు గోడల మధ్య బందీగా ఉన్నప్పుడు, అంబేద్కర్ అవమానాల విషాన్ని దిగమింగుతున్నప్పుడు, కస్తూర్బా మరణవేదనలో అల్లాడుతున్నప్పుడు వారందరి ఆకాశాల్లోనూ సూర్యుడు అస్తమించినట్లే అనిపించింది. కానీ వారి ప్రయాణం ఆగలేదు. నిరాశను నిర్వీర్యం చేసే సంకల్పం అనే వజ్రాయుధం వారి వద్ద ఉంది. మన తెలుగు గడ్డపై పుట్టిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, అడవుల్లో తన చివరి శ్వాస వరకు స్వేచ్ఛా సూర్యుడి కోసం పోరాడాడు. వారి ఆకాశాలు భౌతికంగా చీకటిమయమైనా, వారి సంకల్పం అనే సూర్యుడు లోకాన్ని ప్రకాశింపజేస్తూనే ఉన్నాడు.అలాగే, తెలుగు అక్షర రథసారథులు శ్రీశ్రీ, గురజాడ, కందుకూరి, జాషువా వంటి మహనీయులు తమ కలంపోటుతో సమాజపు చీకటిని చీల్చారు. నా గొంతున్నది పాట కాదు, వేయి నిప్పుల గుండె అని శ్రీశ్రీ గర్జించినప్పుడు, అది ఆకలి మంటల నుండి పుట్టిన అగ్ని. ఆ అగ్నే నిరాశను దహిస్తుంది, కొత్త వెలుగును ప్రసాదిస్తుంది.

నేటి కాలంలో మనం చుట్టూ చూస్తే ఎన్నో సూర్యుడు లేని ఆకాశాలు కనిపిస్తాయి. రైతు ఆత్మహత్యల ఆక్రందనలు, యువతలో నిరుద్యోగపు నీడలు, స్త్రీలపై జరుగుతున్న అమానుషాలు ఇవన్నీ ఆకాశాన్ని కమ్మేసిన కారుమబ్బులే. ముఖ్యంగా గతంలో మనం చూసిన కరోనా కాలం ఒక చీకటి అధ్యాయం. లక్షలాది మంది రోడ్డున పడ్డారు, వలస కూలీలు వందల మైళ్లు కాలినడకన కన్నీటి పర్యంతమయ్యారు. ఆ క్షణాల్లో ఆకాశాన సూర్యుడుండడు అన్న మాట అక్షరాలా వాస్తవమైంది.కానీ, అదే గాఢాంధకారంలో మనుషుల్లోని దైవత్వం మేల్కొంది. వేలాది మంది వైద్యులు, పోలీసులు, సేవా సంస్థల ప్రతినిధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవ చేశారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టే ప్రతి చెయ్యి ఒక సూర్యుడై వెలిగింది. ఆకాశంలో సూర్యుడు లేకపోయినా, ఈ భూమిపై వారు నడిచే సూర్యులు అయ్యారు. మనిషిలో మనిషిని చూసే గుణమే చీకటిని పారద్రోలే అసలైన వెలుతురు.తెలుగు నేలపై స్త్రీ అనుభవించిన సామాజిక చీకటి అపారం. ఆడపిల్ల పుడితే భారం అన్న మూఢనమ్మకాలు, చదువుకు ఆంక్షలు, పెళ్ళే గమ్యమన్న సంకెళ్లు ఆమె ఆకాశంలో ఎప్పుడూ కారుమేఘాలే. కానీ, ఆ స్త్రీ శక్తి మౌనంగా ఉండిపోలేదు. ఆమె కొవ్వొత్తిలా కరిగి వెలుగునిచ్చింది. సావిత్రీబాయి పూలే చూపిన బాటలో అక్షర జ్ఞానాన్ని అందిపుచ్చుకుంది. పొలం గట్ల నుండి అంతరిక్ష కేంద్రాల వరకు ఆమె జైత్రయాత్ర సాగింది. నేడు ప్రతి రంగంలోనూ స్త్రీ తన సొంత ఆకాశంలో తనే సూర్యుడై ప్రకాశిస్తోంది.ఎవరూ నీకు వెలుతురును దానం చేయరు, నీకు నీవే ఆత్మప్రకాశం కావాలి ఆ కాంతే నీ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని వెలుగుమయం చేస్తుంది.నిజానికి ఆకాశాన సూర్యుడుండడు అనే వాక్యానికి రెండు పార్శ్వాలు ఉన్నాయి. ఒకటి నైరాశ్యం, రెండు సవాలు. సూర్యుడు లేడు కాబట్టి నేను కూడా ముడుచుకుపోతాను అనుకోవడం బలహీనత. సూర్యుడు లేడు కాబట్టి నేనే సూర్యుడిని అవుతాను అనుకోవడం మానవ విజయగాథ. థామస్ ఆల్వా ఎడిసన్ వేల సార్లు విఫలమైనా విద్యుత్ బల్బును కనిపెట్టడం వెనుక ఉన్నది ఆ సవాలే. హెలెన్ కెల్లర్ తన అంధత్వాన్నే ఒక వెలుగుగా మార్చుకుని ప్రపంచానికి మార్గదర్శి అయింది.మన తెలుగు పల్లెల్లో అద్భుతమైన నమ్మకం ఉంటుంది. కష్టపడితే రానిది ఏముంది? అనే ఆత్మవిశ్వాసమే మన అసలైన భానుడు. ఇంటింటా ట్యూషన్లు చెప్పి తమ్ముళ్ళను చదివించే లక్ష్మి, మట్టిలో బంగారం పండించే రైతు రామయ్య, రెక్కల కష్టంతో ఉన్నత చదువులు చదివే నవీన వీరే నేటి సమాజపు నిజమైన కిరణాలు.మనం ఒక వాస్తవాన్ని ఒప్పుకోవాలి. కష్టకాలమే మనిషిని తీర్చిదిద్దుతుంది. నిప్పులో కాలనిదే బంగారం మెరవదు. ఆకాశంలో మబ్బులు కమ్మకపోతే వర్షం రాదు, వర్షం లేకపోతే ప్రాణం లేదు. అందుకే చీకటిని చూసి భయపడకండి, అది రాబోయే వెలుగుకు నాంది అని గుర్తించండి. మీ జీవితంలో చీకటి రాజ్యమేలుతోందా? సంకల్పం అనే అగ్నిని రాజేయండి. అది చిన్న నిప్పురవ్వైనా సరే, రేపటి ప్రభాతానికి అదే పునాది.ఒక్కొక్కరు ఒక్కొక్క చిన్న దీపం వెలిగిస్తే, ఆ దీపాల కాంతిలో ఆకాశం కూడా చిన్నబోతుంది. అప్పుడు ఆకాశంలో సూర్యుడు ఉన్నాడా లేదా అని వెతకాల్సిన పని లేదు. మనమే వెలుతురుగా మారిపోతాం. మన సంకల్పం, మన కష్టం, మన ప్రేమ, మన నమ్మకం ఇవే ఒక కొత్త సూర్యోదయానికి సన్నాహాలు.సూర్యుడు లేని ఆకాశాన నక్షత్రాలు పులకిస్తాయి నీ కన్నీళ్ళు ఆవిరవ్వకముందే కొత్త తెల్లవారుజాము వస్తుంది.నమ్మకం చిన్నదైనా సరే, అది మహా వృక్షమయ్యే విత్తనం ఆకాశానికి అవధులు లేవు, మనిషి సంకల్పమే వెలిగే సూర్యుడు! జీవితం ఒక మారుతున్న ఆకాశం. మబ్బులు రావచ్చు, వెళ్లవచ్చు. కానీ మీ లోపలి వెలుగును మాత్రం ఆర్పకండి. మీ కలల ప్రయాణాన్ని ఆపకండి, మీ పెదాలపై చిరునవ్వును చెరిపివేయకండి. ఎందుకంటే ఆకాశాన సూర్యుడు ఒక్కోసారి లేకపోవచ్చు కానీ, మీరు ఉన్నారు, మీ వెలుగు ఉంది, ఆ వెలుగే ఈ విశ్వానికి శాశ్వతమైన ఆశ!

## ప్రియుడు మోజులో పడి భర్త హత్య - జెసిబితో గుంత తవ్వి పూడ్చిన భార్య



**అందోల్ నియోజకవర్గశీ ప్రతినిధి మే 25 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** నారాయణఖేడ్ లో చోటు చేసుకున్న ఓ దారుణ ఘటన, స్థానికంగా తీవ్ర కలకలం రేపింది, పవిత్రమైన దాంపత్య బంధాన్ని మరిచి, వివాహేతర సంబంధానికి బానిసైన ఓ మహిళ, చివరకు ప్రియుడితో కలిసి, బర్తనే అడ్డు తొలగించుకోవడం విషాదానికి దారి తీసింది, ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు, తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారడం హృదయ విదారకంగా మారింది, వివరాల్లోకి వెళ్తే, నారాయణఖేడ్ మండలంలోని, గంగాపూర్, గ్రామానికి చెందిన ముత్యం రెడ్డి, కల్పన, దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు, కల్పనా, స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తుంది, ఈ క్రమంలోనే ఆమెకు చింటూ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది, అది క్రమంగా వివాహేతర సంబంధం గా మారినట్లు సమాచారం, భార్య ప్రవర్తనలో మార్పును, గమనించిన ముత్యంరెడ్డి, పలుమార్లు ఆమెను హెచ్చరించినట్లు, గ్రామస్తులు చెబుతున్నారు, కుటుంబాన్ని కాపాడుకోవాలని సూచించిన, కల్పనలో మార్పు రాలేదని తెలుస్తోంది, ప్రియుడుతో కలిసి జీవించాలని ఉద్దేశంతో, భర్తను అడ్డుగా భావించిన కల్పన, అతడిని హత్య చేయాలని పక్క ప్రణాళిక రచించినట్లు, పోలీసులు వెల్లడించారు, తొమ్మిది రోజుల క్రితం కల్పనా, తన ప్రియుడు చింటూ, తో కలిసి ముత్యంరెడ్డిని, మానూర్, మండలం ఎల్గోయి, గ్రామ శివారుకు తీసుకెళ్లింది, అతడిని అక్కడ హత్య చేసి, ఆధారాలు బయటపడకుండా ఉండేందుకు, జెసిబి సహాయంతో గుంత తవ్వి, మృతదేహాన్ని పూడ్చినట్లు, విచారణలో బయటపడింది, అనంతరం భర్త కనిపించడం లేదంటూ, కల్పనే పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం, అయితే ఆమె ప్రవర్తన పై అనుమానం వచ్చిన పోలీసులు, ఆమెను అదుపులోకి తీసుకొని విచారించగా, పోలీసుల ప్రశ్నలకు తరబడిన కల్పన, చివరకు నేరాన్ని ఒప్పుకున్నట్లు సమాచారం, దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని , వుడ్చి పెట్టిన మృతదేహాన్ని వెలికి తీశారు, అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఈ కేసులో కల్పనతో పాటు, ఆమె ప్రియుడు చింటును, కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని, విచారణ కొనసాగిస్తున్నారు, వివాహేతర సంబంధం కారణంగా ఒక కుటుంబం చిద్రమైపోగా, ఇద్దరు చిన్నారులు తండ్రిని కోల్పోయి, తల్లి జైలుకు వెళ్లడంతో, అనాధలుగా మారడం స్థానిక ప్రజలను తీవ్రంగా కలచివేస్తుంది.

## టేక్మల్ మండల రైతుల వడ్లు ఇప్పటివరకు సొసైటీ నుండి తీసుకెళ్లని పరిస్థితి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 25 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** టేక్మాడ్ మండల పరిధిలోని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట వడ్లను, ఇప్పటివరకు , సొసైటీ నుండి తీసుకెళ్లని పరిస్థితి డీఎస్ఓ, ఆదేశాల మేరకు కుసంగి, రైస్ మిల్ ఓనర్ హయుబ్ ఖాన్, వర్షాకాలం రైతులు నష్టపోకూడదని తాను మానవ దృక్పథంతో సొసైటీలో ఉన్నటువంటి వడ్లను, కుసంగి, రైస్ మిల్ కు,టేక్మాల్ రైతుల వడ్లను తీసుకుంటానని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వాటిని కొనుగోలు చేసి, వర్షాకాలం రాకముందే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని హయుబ్ ఖాన్, హామీ ఇవ్వడం జరిగింది, రైతులు ఈ విషయాన్ని తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు

## దార్గులపల్లి లొ డ్వాక్రా మహిళ బిల్డింగ్ కి భూమి పూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి దుర్గమ్మ బాల్ రాజు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మే 25(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం దార్లపల్లిగ్రామ సర్పంచ్ తలారి దుర్గమ్మ బాల్ రాజు నూతనడ్వాక్రా మహిళా సంఘ భవనం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి దుర్గమ్మ బాల్ రాజ్, ఏ పి ఎం సమ్మయ్య, గ్రామ సెక్రెటరీ, సి సి నాగయ్య, గ్రామ సంఘం లీడర్స్ చిన్న సంఘాల లీడర్స్ వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు మహిళా సంఘ సభ్యులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు

## ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష తేదీల్లో మార్పు




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 25( ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**బక్రీద్ సెలవు తేదీని మే 28వ తేదీకి తెలంగాణ ప్రభుత్వం మార్చడంతో.. మే 28న జరగాల్సిన ఎన్విరాన్?మెంట్ స్టడీస్ పరీక్షను మే 29కి ఇంటర్ బోర్డు మార్చింది. ఈ విషయాన్ని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని ఇంటర్ బోర్డ్ విజ్ఞప్తి చేసింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాల్లో ఫెయిలైన వారికి, తక్కువ మార్కులు వచ్చి ఇంప్రూవ్మెంట్ రాసుకోవాలనుకునే విద్యార్థుల కోసం బోర్డు ఈ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ నిర్వహిస్తోంది. ఈ ఏడాది అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,98,358 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. దీంట్లో జనరల్ విభాగంలో మొత్తం 3,69,294 మంది, ఒకేషనల్ విభాగంలో 28,703 మంది విద్యార్థులు పరీక్షలకు అటెండ్ కానున్నారు. వీరిలో ఫస్టియర్ విద్యార్థులు 2,67,141 మంది ఉండగా, సెకండియర్ నుంచి 1,30,856 మంది విద్యార్థులు ఉన్నారు.

## పని ప్రదేశాలలో మహిళలకు పోష్ చట్టం రక్షణ జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాపాలం ప్రతినిధి మే 25 2026 ములుగు** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలలో భాగంగా "మహిళల భద్రత -- రక్షణ" కార్యక్రమం సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పని ప్రదేశాల్లో మహిళలు గౌరవంగా, భయభ్రాంతులు లేకుండా పనిచేసే వాతావరణం కల్పించాలని అన్నారు. పోష్ చట్టం మహిళా ఉద్యోగులకు రక్షణ కవచంలా పనిచేస్తుందని పేర్కొన్నారు.

ప్రతి కార్యాలయంలో 10 మందికి పైగా ఉద్యోగులు ఉంటే అంతర్గత ఫిర్యాదుల కమిటీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.వేధింపులకు గురైన మహిళలు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని,ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా, బాధ్యులపై నిర్దేశిత గడువులోపు చర్యలు తీసుకునేలా చూస్తామని అన్నారు.

పోష్ చట్టంపై ప్రతి ఉద్యోగికి అవగాహన కల్పించాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు.మహిళా ఉద్యోగుల భద్రతకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. షీ-టీమ్స్, భరోసా కేంద్రాల సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత మాట్లాడుతూ, జిల్లాలో మే 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఘనంగా మహిళా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పోష్ చట్టంపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు."బాల్య వివాహం -- బతుకు ఆగం" అనే నినాదంతో బాల్యవివాహాల రహిత ములుగు జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.అనంతరం పోష్ చట్టం, న్యూట్రిషన్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావుతో కలిసి ఆవిష్కరించారు.

అంతకముందు చట్టబద్ధమైన దత్తతను ప్రోత్సహించడం కొరకు, చట్టబద్ధమైన దత్తతపై అవగాహన పెంచుట కొరకు దత్తత సహాయక కేంద్రంను ప్రారంభించి, మహిళా భద్రత పై సంతకాల సేకరణను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ చంద్రకళ, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, జిల్లా అధికారులు, సీడీపీఓలు, మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల ద్వారా ఐదుగురికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు

### బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది

### జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 25 2026 ములుగు**ఉద్యోగంలో ఉన్న సమయంలో మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కారుణ్య నియామకాల విధానాన్ని సమర్థవంతంగా అమలు ప్రభుత్వం సోమవారం జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కారుణ్య నియామకాల ద్వారా అర్హులైన ఐదుగురికి ములుగు జిల్లా పరిధిలోని వివిధ మండల పరిషత్ కార్యాలయాలలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులలో నియామక ఉత్తర్వులు అందజేశారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగుల కుటుంబాలకు ఉపాధి భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.
అర్హులైన ప్రతి కుటుంబానికి నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందన్నారు.
ఈ నియామకాలతో సంబంధిత కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం లభించడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు భవిష్యత్తుపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు.
ఏ. వెంకటలక్ష్మిని వెంకటాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో,పి.భానును ములుగు మండల పరిషత్ కార్యాలయంలో, డి.హరీష్‌ను ఏటూరు నాగారం మండల పరిషత్ కార్యాలయంలో,పి.వంశీకృష్ణను వాజేడు మండల పరిషత్ కార్యాలయంలో, పి.సునీతను తాడ్వాయి మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, జిల్లా అధికారులు, సీడీపీఓలు, మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.

### అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి.

### జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 25 2026 ములుగు** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేడుకలు జరిగే ప్రాంగణంలో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, కూర్చునే ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రత తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు.
పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు






పటిష్టంగా చేపట్టాలని, అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర వైద్య సిబ్బంది, అంబులెన్స్ సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.
ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.
ప్రతి శాఖ తమకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి వేడుకలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి.ఎస్.పి కిశోర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంజయ్య నగర్ డివిజన్ లో ఎత్తైన ప్రాంతాలకు బూస్టర్ మోటార్లు ఏర్పాటు చేయాలి : ఆంజనేయులు సాగర్



**శేర్లింగంపల్లి ( ప్రజాబలం పేపర్ ప్రతినిధి నరేష్ )మే 25** అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని ఉన్న అంజయ్య నగర్, సిద్ధికి నగర్, రాజీవ్ నగర్, పీజేఆర్ నగర్, గుల్షన్ నగర్, బస్తీలో ఎత్తైన ప్రాంతాలు కొన్ని ఉండడంతో అక్కడ నివసిస్తున్న ప్రజలకు మంచినీటి సరఫరా సరిగా అందడం లేదు. ముఖ్యంగా వేసవికాలంలో తీవ్ర ఎండల కారణంగా నీటి అవసరం పెరగడంతో ప్రజలు రోజువారీ పనులు, మిగతా కార్యక్రమాలు నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానిక ప్రజలు అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ జనరల్ మేనేజర్ హరి శంకర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన జనరల్ మేనేజర్ జూన్ 20 తర్వాత బూస్టర్ మోటార్ ఏర్పాటు చేసి నీటి ప్రెజర్ పెంచే చర్యలు తీసుకుంటామని, అలాగే పాత పైప్‌లైన్లను కూడా మార్చుతామని హామీ ఇచ్చారు. దీంతో ఎత్తైన ప్రదేశాల్లో ఉన్న ప్రజలకు మంచినీటి సమస్య కొంతమేరకు పరిష్కారం అవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ సాగర్, సుబ్బయ్య, మురళి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 25 2026 కలెక్టరేట్**సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.
ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 113 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇళ్లకు 25, పెన్షన్లకు 51, ఇతర శాఖలకు సంబంధించినవి 37 దరఖాస్తులు అందాయి.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, సమస్యను పరిష్కరించాలని, ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు.గతవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.
ఏదైనా కారణాలవల్ల క్రింది స్థాయి కార్యాలయాల్లో సమస్యను పరిష్కరించలేకపోతే, వాటికి సంబంధించిన పూర్తి వివరాలను ఫిర్యాదుదారునికి తెలియజేయాలని, పై స్థాయి కార్యాలయంలో ఏ అధికారికి, ఏ విధంగా తమ సమస్యను తెలియజేయాలో క్షుణ్ణంగా వివరించాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజావాణి దరఖాస్తులు అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండకూడదని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, సంపత్ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించిన శిశువుకు ఆశీర్వాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**ఏటూరు నాగారం డివిజన్ జాబలం ప్రతినిధి మే 25 2026** ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేగరికంటే ముతేష్ కూతురు శ్రీ కన్య కు ఏటూరునాగారం సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో బాబు జన్మించిన సందర్భంగా కలిసి పరామర్శించారు. తల్లి, శిశువు ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని తల్లి, శిశువు క్షేమంగా ఉండాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి ఆనందాన్ని పంచుకొని బాలుడిని ఆశీర్వదించారు
బిఈ కార్యక్రమంలో మండల నాయకులు చిటమట రఘు,రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,పడిదల హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# అడవులపరిరక్షణ-వతావరణ సమతుల్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత

### జిల్లా కేంద్రంలో 32, లక్షల 23,వేల నిధులతో అటవీ శాఖ బీట్ ఆఫీసర్స్ వసతి..

### కోటి 44 లక్షల రూపాయల సీ ఏ -పీడీ నిధులతో జిల్లా పరిరక్షణ అధికారి కార్యాలయాలను..

### ప్రారంభించిన మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండ సురేఖ,







**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 25 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :**సంగారెడ్డి జిల్లాలో సోమవారం రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండ సురేఖ, పర్యటించారు. జిల్లా కేంద్రంలో 32,లక్షల 23, వేల రూపాయల కంపా నిధులతో నిర్మించిన అటవీ శాఖ బీట్ ఆఫీసర్స్ వసతి గృహాలనుప్రారంభించారు.అనంతరం, ఒక కోటి 44, లక్షల రూపాయల సీ ఏ – పీడీ,నిధులతో నిర్మించిన జిల్లా పరిరక్షణ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ,సంగారెడ్డి జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో అడవుల పరిరక్షణ, వాతావరణసమతుల్యతకు ప్రాధాన్యతఇస్తున్నామన్నారు. అందులో భాగంగా అర్బన్ ఎకో పార్కులను అభివృద్ధిచేస్తున్నామన్నారు. నారాయణఖేడ్, జహీరాబాద్ లలో అర్బన్ ఎకో పార్కులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లా కేంద్రంలో ఆధునిక సౌకర్యాలతో అటవీశాఖ జిల్లా సంరక్షణ అధికారి కార్యాలయాన్ని నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య సంరక్షణ అధికారి సువర్ణ, (పీసీసీఫ్) ప్రియాంక వర్గీస్,( టి జి ఐ ఐ సీ )చైర్ పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపాలిటీ చైర్పర్సన్ వనిత సంతోష్, సదాశివపేట చైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ, జిల్లా అటవీ శాఖ సంరక్షణ అధికారి ప్రసాద్ రెడ్డి, సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య, ఎఫ్ఆర్ఓ దేవీలాల్ , స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com